www.aakshitha.com
People's voice
# అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
AKSHITHA TV
ప్రతిక్షణం... ప్రజాపక్షం
epaper.aakshitha.com
akshithanews akshithatelugudaily
సంపుటి : 14 సంచిక : 308 | ఆదివారం 21, జులై 2024 | చీఫ్ ఎడిటర్ : యం.దాస్ | నల్లగొండ | హైదరాబాద్ | ఖమ్మం | వరంగల్ | మహబూబ్‌నగర్ | అమరావతి | పేజీలు : 8 , + ట్యాబ్ 8 వెల : రూ.5.00




## సివిల్స్ అందుకునే వారి కోసం చేయూత



- రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకం ప్రారంభం
- సింగరేణి ఆర్థిక సాయంతో అభ్యర్థులకు భరోసా
- ఇక నుంచి ఏటా జూన్‌లో జాబ్ క్యాలెండర్
- డిసెంబర్ కల్లా అపాయింట్‌మెంట్లు
- నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం
- సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందన్నారు.



వార్త 2లో



## నేడు ఢిల్లీకి సిఎం రేవంత్

- రెండ్రోజుల పాటు ఢిల్లీలోనే మకాం
- కాంగ్రెస్ అగ్రనేతలో చర్చలు
- మరోమారు పలువురు కేంద్రమంత్రులతో భేటీ

వార్త 2లో

## పాఠశాల పనివేళల్లో మార్పులు

ఉదయం 9 నుంచి సాయంత్రం 4.15 వరకు టైమింగ్స్



హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :

తెలంగాణ విద్యాశాఖ ప్రభుత్వ ఉన్నత పాఠశాలల పని వేళలకు సంబంధించి కీలక నిర్ణయం తీసుకుంది. ఈ మేరకు విద్యాశాఖ పనివేళల మార్పు గురించి ఉత్తర్వులు జారీ చేసింది. రాష్ట్రంలోని ప్రభుత్వ ఉన్నత పాఠశాలలు ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు పని చేయనున్నట్లు ఉత్తర్వుల్లో పేర్కొన్నారు. ఇప్పటి వరకు ఉన్నత పాఠశాలలు ఉదయం 9.30 నుంచి సాయంత్రం 4.45 గంటల వరకు పని చేస్తున్న సంగతి తెలిసిందే. ప్రైమరీ, అప్పర్ ప్రైమరీ స్కూల్స్ యథావిధిగా ఉదయం 9 గంటల నుంచి సాయంత్రం 4.15 గంటల వరకు కొనసాగుతాయని విద్యాశాఖ అధికారులు స్పష్టం చేశారు. ఇక హైదరాబాద్, సికింద్రాబాద్ జంట నగరాల్లో కూడా యథావిధిగా ఉదయం 8.45 నుంచి సాయంత్రం 4 గంటల వరకు పాఠశాలల నిర్వహణ కొనసాగనున్నట్లు స్పష్టం చేశారు.

2వ పేజీలో



## ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

ప్రభాకర్‌రావు, శ్రవణ్‌రావులను హాజరు పర్చండి

నాంపల్లి కోర్టు సంచలన ఆదేశాలు



## మా ఎమ్మెల్యేలను బెదిరించి చేర్చుకుంటున్నారు

- రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడి జరుగుతోంది
- నిరుద్యోగ హామీలను తుంగలో తొక్కారు
- గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం

2వ పేజీలో

మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చని అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కెటిఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు శనివారం గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిశారు. ఆ తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు.



వార్త 4లో

## రాజకీయాల్లో ఎన్టీఆర్ ట్రెండ్ సెట్టర్

- సంకీర్ణ రాజకీయాలకు ఆయనే ఆద్యుడు
- కష్టాన్ని నమ్ముకునే వారే కమ్మవారు
- అమ్మలాగా అన్నం పెట్టి ఆదుకునే గుణం వారి సొంతం
- తెలంగాణ అభివృద్ధిలో వారు భాగస్వామ్యం కావాలి
- వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్న సిఎం రేవంత్



2వ పేజీలో

## నేడు ఉజ్జయినీ మహంకాళీ బోనాలు

- అత్యంత సుందరంగా ఆలయ అలంకరణ
- భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు
- సిసి కెమెరాల ఏర్పాటు.. పటిష్ట బందోబస్తు

## కమిషన్ల కోసమే కాళేశ్వరం రీ డిజైన్

మేడిగడ్డ కెసిఆర్ హయాంలోనే కూలింది

మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి

న్యూఢిల్లీ, అక్షిత ప్రతినిధి :



కేసీఆర్ అధికారంలో ఉండగానే మేడిగడ్డ బ్యారేజ్ కుంగిపోయిందని మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి అన్నారు. దీనిపై అప్పట్లో కేసీఆర్ ఒక్క మాట కూడా మాట్లాడలేదన్నారు. ప్రపంచమంతా ఈ వింత చూసిందని అన్నారు. విమర్శలు వచ్చినా దానిని పక్కన పెట్టారని మండిపడ్డారు. నేషనల్ డ్యామ్ సేఫ్టీ మీటింగ్ కు హాజరైన ఉత్తమ్.. రాష్ట్రంలోని సాగునీటి ప్రాజెక్టులపై చర్చించామని చెప్పారు. సోమవారం ఇంజినీర్ల స్థాయిలో చర్చలు ఉంటాయన్నారు. ఎన్డీఎస్ ఏలో కాళేశ్వరంపై చర్చించామని చెప్పారు. కాళేశ్వరం ప్రాజెక్టును నీళ్లు లేవనే కారణంతో మేడిగడ్డ దగ్గర కట్టారన్నారు ఉత్తమ్. తుమ్మడి హట్టి దగ్గర ప్రాజెక్టు కట్టి ఉంటే ఇంకోలా ఉండేదని చెప్పారు. గతంలో కాంగ్రెస్ ప్రభుత్వం ప్రాణహిత చేవెళ్లను ప్రతిపాదించిందన్న ఉత్తమ్.. కమిషన్ల కోసం గత బీఆర్ఎస్ ప్రభుత్వం ప్రాజెక్టు రీ డిజైన్ చేసి కాళేశ్వరం నిర్మించిందని ఆరోపించారు. గత ప్రభుత్వం ఆర్భాటంగా కాళేశ్వరం నిర్మించింది..అందుకోసం హై క్లాస్ లోన్స్ తీసుకొచ్చారని తెలిపారు. కాళేశ్వరం కట్టింది కమిషన్ల కోసమేనని మొదటి నుంచి చెబుతున్నామన్నారు.

## ఆరు గ్యారెంటీలను అమలు చేయడం లేదు

పోలీస్ రాజ్యంగా మారిన తెలంగాణ

ఈటెల రాజేందర్ విమర్శలు

హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :



కాంగ్రెస్ ప్రభుత్వం 6 గ్యారెంటీలను అమలు చేయడం లేదని, ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై మల్కాజ్‌గిరి ఎంపీ ఈటల రాజేందర్ తీవ్ర విమర్శలు గుప్పించారు. కేసీఆర్ హయాంలో కంటే.. రేవంత్ ప్రభుత్వంలోనే పోలీసులు రెచ్చిపోతున్నారని తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. పోలీసులు మాత్రమే ఓటర్లు కాదు.. ప్రజలే మళ్లీ ఓట్లు వేయాలని రేవంత్ గుర్తుంచుకోవాలని అన్నారు. నిరుద్యోగుల సమస్యలపై శనివారం బీజేవైఎం మహాధర్నా చేపట్టింది. ఈ మహాధర్నాలో ఈటల రాజేందర్ పాల్గొని సీఎం రేవంత్‌రెడ్డిపై తీవ్ర ఆగ్రహం వ్యక్తం చేశారు. సీఎం రేవంత్ రెడ్డి ఐదేళ్ల తర్వాత ప్రజల దగ్గరకు రావాలని గుర్తుంచుకోవాలని హితవు పలికారు. రేవంత్‌కు వందేళ్ల కోసం ప్రజలు అధికారం ఇవ్వలేదని స్పష్టం చేశారు. భేషజాలకు పోకుండా జాబ్ క్యాలెండర్ ప్రకటించాలని డిమాండ్ చేశారు.



## నిరుద్యోగ భృతిపై మోసం

జాబ్ క్యాలెండర్ ఊసే లేదు

యువమోర్చా ధర్నాలో కిషన్ రెడ్డి

2వ పేజీలో

# నేడు ఢిల్లీకి సిఎం రేవంత్

### రెండ్రోజుల పాటు ఢిల్లీలోనే మకాం

### కాంగ్రెస్ అగ్రనేతలో చర్చలు

### మరోమారు పలువురు కేంద్రమంత్రులతో భేటీ

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

తెలంగాణ సీఎం రేవంత్ రెడ్డి రెండు రోజుల ఢిల్లీ పర్యటనకు వెళ్లనున్నారు. ఆది, సోమవారాల్లో ఆయన హస్తినలో ఉండనున్నారు. ఆదివారం మధ్యాహ్నాం హైదరాబాద్ నుంచి రేవంత్ రెడ్డి ఢిల్లీ చేరుకుంటారు. కాంగ్రెస్ పార్టీ అగ్రనేతలతో పాటు.. పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. ముఖ్యంగా మంత్రివర్గ విస్తరణతో పాటు కొత్త పీసీసీ అధ్యక్షుడి ఎంపికపై హైకమాండ్‌తో చర్చించే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. ఇప్పటికే కొన్ని నామినేటెడ్ పదవుల పంపకం పూర్తవ్వడంతో.. మిగిలిన పదవులు ఎవరెవరికి కేటాయించాలి.. పదవులు దక్కని సీనియర్లను ఎలా గౌరవించాలనే విషయంపై కూడా అధిష్టానంతో రేవంత్ చర్చించనున్నారు. మరోవైపు వరంగల్‌లో ఏర్పాటుచేయబోయే భారీ సభకు రాహుల్ గాంధీని ఆహ్వానించనున్నారు. ఎన్నికల్లో ఇచ్చిన హామీ ప్రకారం రైతు రుణమాఫీ అమలు చేయడంతో రాహుల్‌తో సభ పెట్టిస్తే బాగుంటుందనే ఉద్దేశంలో రాష్ట్ర నాయకులు ఉన్నారు. ఈ విషయాన్ని హైకమాండ్‌కు రేవంత్ తెలియజేయనున్నారు. రెండు రోజుల పర్యటనలో పలువురు కేంద్రమంత్రులను రేవంత్ రెడ్డి కలవనున్నారు. విభజన హామీల అమలుతో పాటు.. కొత్త రుణాలు, ప్రాజెక్టుల మంజూరుపై వివిధ శాఖల మంత్రులతో సమావేశమవుతారు. రోడ్డు, రవాణా శాఖ మంత్రి నితిన్ గడ్కరీని కలిసే అవకాశం ఉంది. మౌలిక వసతుల కల్పనకు సంబంధించిన పలు ప్రాజెక్టులపై చర్చించనున్నారు. పెండింగ్ ప్రాజెక్ట్ పనులను వేగవంతం చేయాలని కోరనున్నారు.సీఎం రేవంత్ రెడ్డి ఏఐసీసీ ప్రెసిడెంట్ మల్లికార్జున్ ఖర్గేతో పాటు రాహుల్ గాంధీని కలవనున్నారు. పార్టీకి సంబంధించిన అంశాలపై ఆయన చర్చించనున్నారు. ప్రభుత్వం ఏర్పడి 8 నెలలు గడుస్తుండటంతో మంత్రివర్గ విస్తరణపై హైకమాండ్‌తో చర్చించి.. ఎవరిని కొత్తగా మంత్రి వర్గంలోకి తీసుకోవాలనేదానిపై రేవంత్ చర్చలు జరిపే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. రాష్ట్రంలో తాజా రాజకీయ పరిస్థితులను వివరించడంతో పాటు.. చేరికల అంశం ఈ సమావేశంలో చర్చకు వచ్చే అవకాశం ఉంది. ముఖ్యంగా పీసీసీ చీఫ్ ఎంపికపై ప్రస్తుత ఢిల్లీ పర్యటనలో క్లారిటీ వచ్చే ఛాన్స్ ఉంది. గత ఢిల్లీ పర్యటనలోనే పీసీసీ చీఫ్ ఎంపికపై ఓ నిర్ణయానికి వచ్చినప్పటికీ.. పార్టీలో ఏకాభిప్రాయం రాకపోవడంతో పీసీసీ చీఫ్ ఎంపిక వాయిదాపడింది. ఈసారి మాత్రం కొత్త పీసీసీ చీఫ్ ఎంపికపై స్పష్టత రానున్నట్లు తెలుస్తోంది.

# నేడు ఉజ్జయినీ మహంకాళి బోనాలు

### అత్యంత సుందరగా ఆలయ అలంకరణ

### భారీగా ఏర్పాట్లు చేసిన అధికారులు

### సిసి కెమెరాల ఏర్పాటు..పటిష్ట బందోబస్తు

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

ఆదివారం జరుగనున్న సికింద్రాబాద్ ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాల నేపథ్యంలో ఆలయాన్ని సుందరంగా తీర్చిదిద్దారు. గత రెండు మూడు రోజులుగా పలువురు మహిళలు బోనాలతో తరలివచ్చి అమ్మవారికి బోనాలు సమర్పిస్తున్నారు.తెలంగాణ దశాబ్ది బోనాల ఉత్సవాలను రాష్ట్ర ప్రభుత్వం అంగరంగ వైభవంగా నిర్వహిస్తుందని, అన్ని ఏర్పాట్లు పూర్తి చేసిందని హైదరాబాద్ జిల్లా ఇన్‌ఛార్జి మంత్రి పొన్నం ప్రభాకర్ ఒక ప్రకటనలో తెలిపారు. ఇప్పటికే నగరవ్యాప్తంగా అన్ని నియోజకవర్గాలలో చెక్కుల పంపిణీ పూర్తయిందని, గతంలో ఎన్నడూ లేని విధంగా 10 శాతం అదనంగా కేటాయించినట్లు చెప్పారు. ఈనెల 28న లాల్‌దర్వాజా సింహవాహిని ఆలయంలో రాష్ట్ర ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, శాలిబండ అక్కన్న మాదన్న ఆలయంలో మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు, భాగ్యలక్ష్మి ఆలయంలో మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, కార్వాన్ దర్బార్ మైసమ్మ ఆలయంలో మంత్రి దామోదర రాజనర్సింహ, మీరాలం మండి మహంకాళి ఆలయంలో మంత్రి జూపల్లి కృష్ణారావు, సబ్జిమండి నల్లపోచమ్మ ఆలయంలో మంత్రి తుమ్మల నాగేశ్వర్‌రావు, చిలకలగూడ కట్ట మైసమ్మ ఆలయంలో మంత్రి పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, సరూర్‌నగర్ ఎన్టీఆర్ నగర్‌లోని ఖిలా మైసమ్మ ఆలయంలో మంత్రి సీతక్క, నాచారం ఉప్పల్ మహంకాళి సహిత మహా కాళేశ్వర స్వామి ఆలయంలో మంత్రి ఉత్తమ్‌కుమార్‌రెడ్డి పట్టు వస్త్రాలు సమర్పిస్తారని పేర్కొన్నారు. సికింద్రాబాద్ మహాకాళి బోనాల ఉత్సవాలకు హాజరు కావాలని ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డి, ఉప ముఖ్యమంత్రి భట్టి విక్రమార్క, ప్రభుత్వ ప్రధాన కార్యదర్శి శాంతికుమారిని నిర్వాహకులు ఆహ్వానించారు. మహాకాళి జాతరకు ఏర్పాట్లు పూర్తయ్యాయని డీసీపీ సాధన రష్మీ పెరుమాళ్ శుక్రవారం తెలిపారు. సుమారు 1500 మందితో బందోబస్తు ఏర్పాటు చేస్తున్నట్లు తెలిపారు. 400 సీసీ కెమెరాలతో పాటు మహాకాళి ఠాణాలో ప్రత్యేక జాయింట్ కంట్రోల్ రూమ్ ఏర్పాటు చేశామన్నారు. ఉజ్జయినీ మహాకాళి బోనాల ఉత్సవాలకు ప్రత్యేక బస్సులు నడుపుతున్నట్టు గ్రేటర్ ఆర్టీసీ ఒక ప్రకటనలో పేర్కొంది. ఆది, సోమవారాల్లో 24 డిపోల నుంచి సికింద్రాబాద్‌కు మొత్తం 175 బస్సులను నడుపుతున్నట్టు వెల్లడించింది. భక్తుల కోసం హెల్ప్‌డెస్క్ ఏర్పాటు చేశామని, సికింద్రాబాద్ రైల్వేస్టేషన్ - 99592 26147, జేబీఎస్ - 99592 26143, ఎంజీబీఎస్ - 99592 26130 ఫోన్ నంబర్లలో సంప్రదించవచ్చని వివరించారు.సికింద్రాబాద్‌లో ఈ నెల 21న బోనాల వేడుకల్లో పాల్గొనాలని భారాస అధినేత, మాజీ సీఎం కేసీఆర్‌ను ఎమ్మెల్యే పద్మారావుగౌడ్ ఆహ్వానించారు.ఈ మేరకు ఆయన ఎర్రవల్లిలోని వ్యవసాయ క్షేత్రంలో కేసీఆర్‌ను కలిశారు.

# నిరుద్యోగ భృతిపై మోసం

### జాబ్ క్యాలెండర్ ఊసే లేదు

### యువమోర్చా ధర్నాలో కిషన్ రెడ్డి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

నిరుద్యోగ భృతి ఇస్తామని కాంగ్రెస్ మోసం చేసిందని కేంద్ర మంత్రి కిషన్‌రెడ్డి విమర్శించారు. హైదరాబాద్‌లోని ధర్నా చౌక్‌లో భాజపా యువ మోర్చా ఆధ్వర్యంలో నిర్వహించిన నిరుద్యోగ మహా ధర్నాలో ఆయన పాల్గొని మాట్లాడారు. రేవంత్‌రెడ్డి జాబ్ క్యాలెండర్ విషయమే మరిచిపోయారని ఎద్దేవా చేశారు. ఇచ్చిన హామీలన్నీ విస్మరించారన్నారు. కాంగ్రెస్ ప్రజా వ్యతిరేకతను కూడగట్టుకుం టోందని.. ఆ పార్టీకి ప్రజలందరూ స్వస్తి చెబుతారన్నారు. 'కాంగ్రెస్ నాయకులు ఎవరికి దొరికినంత వారు దోచుకుంటున్నారు. రాష్ట్రంలో విస్తారంగా అవినీతి కొనసాగుతోంది. అధికారాన్ని దుర్వినియోగం చేయడంలో మాత్రమే రాష్ట్రంలో మార్పు వచ్చింది. హామీలన్నీ వంద రోజుల్లో ఎందుకు పూర్తి చేయలేదో చెప్పాలి. గతంలో ప్రజల తీర్పును కాలరాసి కేసీఆర్ కాంగ్రెస్ ఎమ్మెల్యేలను భారాసలో చేర్చుకున్నారు. రాష్ట్రంలో కేవలం జెండా మాత్రమే మారింది. ప్రజావాణి వినిపించడంలో భాజపా కృషి చేస్తుంది. గ్రూప్ 1 మెయిన్స్‌కు 1:50 కాకుండా 1:100 నిష్పత్తిలో ఎంపిక చేయాలి. రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీ మేరకు గ్రూప్ 2లో 783 పోస్టులను 2000కు పెంచాలి. 1365 గ్రూప్ 3 పోస్టులను 3000కు పెంచాలి. హామీ ఇచ్చినట్లుగా 2 లక్షల ప్రభుత్వ ఉద్యోగాల భర్తీ పక్రియను వెంటనే చేపట్టాలి. మెగా డీఎస్సీలో భాగంగా 25 వేల ఉద్యోగాలను భర్తీ చేయాలి. నిరుద్యోగులకు వెంటనే రూ.4 వేల భృతిని విడుదల చేయాలి' అని కిషన్‌రెడ్డి డిమాండ్ చేశారు.

# ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాష్ట్రంలో సంచలనం సృష్టించిన ఫోన్ ట్యాపింగ్ కేసులో కీలక పరిణామం చోటు చేసుకుంది. ఏ1 ప్రభాకర్ రావు (ఎస్ఐబీ మాజీ చీఫ్), ఏ6 శ్రవణ్ రావును కోర్టులో హాజరుపర్చాలని నాంపల్లి కోర్టుఆదేశాలు జారీసింది. ఇప్పటికే ప్రభాకర్ రావుపైన కోర్టు నాన్‌బెయిలబుల్ వారెంట్లు జారీ చేసిన విషయం తెలిసిందే. ప్రభాకర్‌రావు వర్చువల్‌గా విచారణకు హాజరవుతారని కోర్టు దృష్టికి దర్యాప్తు బృందం తీసుకెళ్లింది. అయితే ప్రభాకర్ రావు విజ్ఞప్తిని న్యాయస్థానం తిరస్కరించింది. వ్యక్తిగతంగా విచారణకు హాజరుకావాలని ఆదేశించింది. ఇంటర్ పోల్ ద్వారా ప్రభాకర్ రావు, శ్రవణ్ రావులను పోలీసులు ఇండియాకు రప్పించే ప్రయత్నం చేస్తున్నారు. అమెరికాలో ప్రభాకర్ రావు ఉన్నట్లు సిట్ బృందం గుర్తించింది. శ్రవణరావు ఆచూకీని మాత్రం దర్యాప్తు బృందం ఇప్పటికీ కనుకోలేకపోయినట్లు తెలుస్తోంది. కాగా... ఈ కేసులో ఎస్ఐబీ మాజీ చీఫ్ ప్రభాకర్‌రావే ప్రధాన నిందితుడిగా పోలీసులు తేల్చిన విషయం తెలిసిందే. ప్రభాకర్ రావు కనుసన్నల్లోనే ఫోన్ టాపింగ్ జరిగిందని పోలీసులు నిర్ధారించారు. ఫోన్ టాపింగ్ వ్యవహారం వెలుగులోకి వచ్చిన తర్వాత ప్రభాకర్ రావు విదేశాలకు వెళ్లిపోయాడు.

# సివిల్స్ అందుకునే వారి కోసం చేయూత

### రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకం ప్రారంభం

### సింగరేణి ఆర్థిక సాయంతో అభ్యర్థులకు భరోసా

### ఇక నుంచి ఏటా జూన్‌లో

### జాబ్ క్యాలెండర్

### డిసెబర్ కల్లా అపాయింట్‌మెంట్లు

### నిరుద్యోగులకు అండగా నిలవడమే మా లక్ష్యం

### సిఎం రేవంత్ రెడ్డి వెల్లడి

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**










తెలంగాణ ప్రభుత్వం మరో కొత్త పథకానికి శ్రీకారం చుట్టింది. సివిల్స్ అభ్యర్థులకు చేయూతనిచ్చేలా ఈ పథకం ద్వారా ఆర్థిక సాయం అందించనున్నారు. ఈ మేరకు సీఎం రేవంత్ రెడ్డి 'రాజీవ్‌గాంధీ సివిల్స్ అభయహస్తం'పథకాన్ని ప్రజాభవన్‌లో శనివారం ప్రారంభించారు. ఇందులో భాగంగా సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులకు సింగరేణి సంస్థ ద్వారా రూ.లక్ష ఆర్థిక సాయం అందించనున్నారు. నియామకాల కోసమే తెలంగాణ పోరాటం జరిగిందని ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అన్నారు. త్యాగాల పునాదులపై తెలంగాణ ఏర్పడిందన్నారు. నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడ మే ప్రభుత్వ ప్రాధాన్యత అని స్పష్టం చేశారు. అందుకే అధికారంలోకి వచ్చిన మూడు ఏర్పడింది. 90 రోజుల్లో 30 వేల ఉద్యోగ ఖాళీలను భర్తీ చేశాం. ఏళ్ల తరబడి ప్రభుత్వ ఉద్యోగాలకు ప్రిపేర్ అవుతున్నారు. నిరుద్యోగుల బాధలు మాకు తెలుసు. అధికారంలోకి వచ్చిన వెంటనే ఉద్యోగ నోటిఫికేషన్స్ ఇచ్చాం. టీజీపీఎస్సీని పునర్వ్యవస్థీకరించాం. పరీక్షలు మాటిమాటికి వాయిదా పడటం మంచిదికాదు. అభ్యర్థుల సమస్యలను అర్థం చేసుకుని గ్రూప్-2ను వాయిదా వేశాం. నిరుద్యోగుల సమస్యల పరిష్కారమే తొలి ప్రాధాన్యం అని సిఎం అన్నారు. ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తాం. ప్రణాళిక ప్రకారం ప్రభుత్వ ఉద్యోగ ఖాళీలన్నీ భర్తీ చేస్తున్నాం. జూన్ 2న నోటిఫికేషన్, డిసెంబర్ 9 లోపు ఉద్యోగాలిచ్చేలా జాబ్ క్యాలెండర్ నెలల్లో 30వేల ఉద్యోగ నియామక పత్రాలు అందించామన్నారు. గత పదేళ్లలో నిరుద్యోగులకు తీరని నష్టం జరిగిందని అన్నారు. యూపీఎస్సీ తరహాలో టీజీపీఎస్సీని మార్పులు చేశామని తెలిపారు. గ్రూప్స్ ప్రిలిమినరీ పరీక్ష నిర్వహించామన్నారు. అంతకుముందు సివిల్స్ ప్రిలిమ్స్ పాసైన రాష్ట్ర అభ్యర్థులతో సీఎం ముఖాముఖి నిర్వహించారు. కార్యక్రమంలో మంత్రులు భట్టి విక్రమార్క, సీతక్క, పొంగులేటి శ్రీనివాస్‌రెడ్డి, జూపల్లి కృష్ణారావు, కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డి, సీఎస్ శాంతికుమారి, సింగరేణి సీఎండీ బలరామ్ పాల్గొన్నారు. ఉద్యోగ నియామకాల కోసమే రాష్ట్రాన్ని సాధించుకున్నామని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. విద్యార్థుల త్యాగాలతో రాష్ట్రం రూపొందిస్తాం. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వం తరఫున సాయం చేస్తున్నాం. మెయిన్స్‌కు ఎంపికైన అభ్యర్థులు కచ్చితంగా జాబ్ సాధించాలి. సివిల్స్ సాధించి మన రాష్ట్రానికే రావాలి. ఐఏఎస్, ఐపీఎస్‌లు మన వారైతే రాష్ట్రానికి మంచి జరుగుతుంది.నోటిఫికేషన్ ఇచ్చి సమయానికి పరీక్షలు నిర్వహించిన దాఖలాలు గత పదేళ్లలో లేవు. అందుకు కారణమేదైనా యువత ఉజ్వల భవిష్యత్ ఆగమైంది. దురదృష్టవశాత్తూ కొన్నేళ్లుగా తెలంగాణలో యువత ఉద్యోగాలకు సన్నద్ధమయ్యేదానికంటే.. పరీక్షల్లో జరిగే నిర్వహణ లోపాలపై కొట్లాడేందుకే వారి సమయం వృథా అయ్యింది. యూపీఎస్సీ ఎప్పుడు పరీక్షలు నిర్వహించినా.. వాటిపై ఆరోపణలు లేవు. అందుకే మేం గతంలో యూపీఎస్సీ ఛైర్మన్‌ను కలిశాం. యూపీఎస్సీ తరహాలో కొన్ని మార్పులు చేసి వెంట వెంటనే నోటిఫికేషన్లు ఇస్తున్నాం అని రేవంత్‌రెడ్డి తెలిపారు. డీఎస్సీ పరీక్షలు కొనసాగుతున్నా యన్నారు. నిరుద్యోగుల ఇబ్బందులను గుర్తించి గ్రూప్-2 పరీక్ష వాయిదా వేశామని చెప్పారు. ప్రభుత్వ మొదటి ప్రాధాన్యత నిరుద్యోగుల సమస్యలు పరిష్కరించడమే అని తెలిపారు. పకడ్బందీ ప్రణాళికతో పరీక్షలు సమర్థవంతంగా నిర్వహించాలని ప్రభుత్వం నిర్ణయించిందన్నారు. అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నామని తెలిపారు. ఇక నుంచి ప్రతీ ఏటా మార్చ్‌లోగా అన్ని శాఖలలో ఖాళీల వివరాలు తెప్పించుకుంటామన్నారు. జూన్ 2 లోగా నోటిఫికేషన్ వేసి డిసెంబర్ 9లోగా నియామక పక్రియ పూర్తి చేసేలా చర్యలు తీసుకుంటామన్నారు. మంచి కార్యక్రమాన్ని చేపట్టిన సింగరేణి సంస్థకు ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి అభినందనలు తెలియజేశారు. సివిల్స్ అభ్యర్థులను ప్రోత్సహించడానికి ప్రభుత్వ తరఫున సాయం చేస్తున్నామని సీఎం రేవంత్ తెలిపారు. ఈ అసెంబ్లీ సమావేశాల్లోనే జాబ్ క్యాలెండర్ ప్రవేశపెట్టనున్నాం. మరోవైపు, తెలంగాణ స్కిల్స్ యూనివర్శిటీ ఏర్పాటుపై ఈ బడ్జెట్ అసెంబ్లీ సమావేశాల్లోనే బిల్లు ప్రవేశపెట్టేందుకు సిద్ధంగా ఉండాలని సీఎం రేవంత్ అధికారులను ఆదేశించారు. ప్రస్తుతం పరిశ్రమల అవసరాలకు అనుగుణంగా విద్యార్థినీ విద్యార్థులకు నైపుణ్య శిక్షణ అందించి ఉద్యోగావకాశాలు కల్పించే లక్ష్యంతో ఈ వర్శిటీని ఏర్పాటు చేస్తున్నట్లు చెప్పారు. రాష్ట్ర పరిశ్రమల విభాగం ఢిల్లీ, హర్యానాలో ఉన్న స్కిల్ యూనివర్శిటీలను పరిశీలించి.. స్కిల్ వర్శిటీ నమూనా ముసాయిదా తయారుచేసినట్లు పేర్కొన్నారు. ఫార్మా, కన్‌స్ట్రక్షన్స్, బ్యాంకింగ్,÷నాన్స్ సర్వీసెస్, ఈ కామర్స్ అండ్ లాజిస్టిక్స్, రిటైల్, యానిమేషన్ విజువల్ ఎఫెక్ట్స్ గేమింగ్ అండ్ కామిక్స్.. తొలుత ఆరు రంగాల్లో ఉపాధి అవకాశాలున్న కోర్సులు ప్రవేశపెడతారని అన్నారు. తొలి ఏడాది 2 వేల మందితో ప్రారంభించి క్రమంగా ఏడాదికి 20 వేల మందికి ఈ కోర్సుల్లో అడ్మిషన్లు కల్పిస్తారని వివరించారు.

# మా ఎమ్మెల్యేలను బెదిరించి చేర్చుకుంటున్నారు

### రాష్ట్రంలో రాజ్యాంగంపై దాడి జరుగుతోంది

### నిరుద్యోగ హామీలను తుంగలో తొక్కారు

### గవర్నర్‌కు ఫిర్యాదు చేసిన కెటిఆర్ బృందం

**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకుంటున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపామని భారాస వర్కింగ్ ప్రెసిడెంట్ కేటీఆర్ అన్నారు. పార్టీ ఫిరాయింపులు, నిరుద్యోగులకు కాంగ్రెస్ ఇచ్చిన హామీలను నెరవేర్చని అంశంపై గవర్నర్‌కు ఫిర్యాదు చేశారు. కెటిఆర్ ఆధ్వర్యంలో ఆ పార్టీ నేతలు శనివారం గవర్నర్ రాధాకృష్ణన్‌ను కలిశారు. ఆ తర్వాత కేటీఆర్ మీడియాతో మాట్లాడుతూ.. తెలంగాణ రాష్ట్రంలో రాజ్యాంగంపై జరుగుతున్న దాడి, ఇతర అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లామని అన్నారు. నిరుద్యోగ యువత, విద్యార్థులకు ఇచ్చిన హామీలను కాంగ్రెస్ ప్రభుత్వం ఎలా తుంగలో తొక్కుతోందో ఆయనకు వివరించాం. హామీలు అమలు చేయాలన్న విద్యార్థుల అరెస్టులు, అక్రమ కేసులతో భయానక వాతావారణం సృష్టిస్తున్నారని వివరించామని అన్నారు. గవర్నర్ చాలా సీరియస్‌గా ఈ అంశాలపై స్పందించారు. హోంశాఖ కార్యదర్శిని పిలిచి వివరాలు అడుగు తానని చెప్పారు. మా పార్టీ ఎమ్మెల్యేలు, ఎమ్మెల్సీలను భయపెట్టి కాంగ్రెస్‌లో చేర్చుకున్న సంగతి గురించి గవర్నర్‌కు తెలిపాం. దీనిపై న్యాయపోరాటం చేస్తున్నామని.. స్పీకర్‌కు కూడా ఫిర్యాదు చేశామని ఆయనకు వివరించాం. ప్రొటోకాల్ ఉల్లంఘనలను కూడా గవర్నర్‌కు వివరించాం అని కేటీఆర్ తెలిపారు. రాష్ట్రంలోని నిరుద్యోగ యువతకు భారాస అండగా అండగా ఉంటుందని.. వారికి కాంగ్రెస్ ఇచ్చిన అన్ని హామీలు నెరవేర్చే వరకూ పోరాటం చేస్తుందని స్పష్టం చేశారు. కేటీఆర్



ఆధ్వర్యంలో ఆ పార్టీ ప్రజాప్రతినిధులు వినతి పత్రం సమర్పించారు. రెండు ముఖ్యమైన అంశాలను గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. అసెంబ్లీ ఎన్నికల సమయంలో నిరుద్యోగ యువతకు, విద్యార్థులకు కాంగ్రెస్ పార్టీ నేతలు రాహుల్ గాంధీ, రేవంత్ రెడ్డి ఇచ్చిన హామీలను గవర్నర్‌కు తెలియజేశాం. కాంగ్రెస్ ప్రభుత్వం ఎన్నికల హామీలను తుంగలో తొక్కుతూ.. అప్రజాస్వామికంగా విద్యార్థులపై దాడులు చేసి కేసు పెడుతున్నట్లు చెప్పాం. విద్యార్థులపై లాఠీలు ఝులిపిస్తూ.. భయానక వాతావరణం సృష్టించారు. తెలంగాణ ఉద్యమ సమయంలో నెలకొన్న ఉద్రిక్త పరిస్థితులను యూనివర్సిటీల్లో చూస్తున్నామని కేటీఆర్ తెలిపారు. మొదటి సంవత్సరంలోనే రెండు లక్షల ఉద్యోగాలు ఇస్తామన్నారు. జాబ్ క్యాలెండర్ అని చెప్పి ప్రకటనలు ఇచ్చారని గవర్నర్ దృష్టికి తీసుకెళ్లాం. కేసీఆర్ హయాంలో జారీ అయిన గ్రూప్-1, 2, 3 నోటిఫికేషన్లు రద్దు చేసి పోస్టుల సంఖ్య పెంచుతామని కాంగ్రెస్ ఇచ్చిన హామీని గుర్తు చేశామన్నారు. ఇప్పటి వరకు జాబ్ క్యాలెండర్ విడుదల చేయలేదు. ఒక్క నోటిఫికేషన్ కూడా ఇవ్వలేదని గవర్నర్‌కు చెప్పామని కేటీఆర్ తెలిపారు. మెగా డీఎస్సీ అని చెప్పారు కానీ వేయలేదు. నిరుద్యోగ భృతి 4 వేలు ఇవ్వలేదు. అన్నింటికి మించి సిటీ సెంట్రల్ లైబ్రరీలో చదువుకుంటున్న విద్యార్థులను బయటకు ఈడ్చుకొచ్చి హింసించారు. ఉస్మానియా యూనివర్సిటీలో హాస్టల్ ఉన్న విద్యార్థులపై దాడులు చేసి అప్రజస్వామికంగా వ్యవహరించారని వివరించి చెప్పామని కేటీఆర్ పేర్కొన్నారు. ఈ రాష్ట్రంలో పార్టీ ఫిరాయింపుల నిరోధక చట్టాన్ని తుంగలో తొక్కుతున్నారు. బీఆర్ఎస్ పార్టీకి చెందిన 10 మంది ఎమ్మెల్యేలు, 8 మంది ఎమ్మెల్సీలను కాంగ్రెస్ పార్టీలో చేర్చుకున్నారు. ఖైరతాబాద్ ఎమ్మెల్యే అసెంబ్లీ ఎన్నికల్లో బీఆర్ఎస్ టికెట్ మీద గెలిచి.. కాంగ్రెస్ టికెట్‌పై పార్లమెంట్‌కు పోటీ చేశారు. మ్మెల్యేలు, ఎమ్మెల్సీల ప్రోటోకాల్ విషయంలో జరుగుతన్న అగౌరవాన్ని కూడా వివరించాం. ఈ విషయంలో ప్రభుత్వానికి లేఖ రాస్తానని గవర్నర్ చెప్పారు.



# అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలి...!

## జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్...!!

**జనగామ, అక్షిత ప్రతినిధి:**

అధికారులందరూ నిబద్ధతతో పనిచేయాలని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు.జనగామ జిల్లాలోని సమీకృత కలెక్టర్ కార్యాలయంలోని ప్రధాన సమావేశ మందిరంలో జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ ఆరు మండలాల ఎంపిడిఓలు, ఎంపీఓలు, పంచాయతీ కార్యదర్శులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులతో తెలంగాణ పంచాయతీరాజ్ యాక్ట్, 2018పై శిక్షణ కార్యక్రమాన్ని నిర్వహించారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. ప్రతి అధికారి రాష్ట్ర ప్రభుత్వ సంక్షేమ పథకాలను పూర్తిస్థాయిలో ప్రజల్లోకి తీసుకెళ్ళాలని ఈ సమావేశ ముఖ్య ఉద్దేశమని పేర్కొన్నారు. అధికారులందరూ ప్రజలతో మమేకం కావాలని తెలిపారు.





### ప్రతి బుధవారం అంగన్వాడీల సందర్శన

ప్రతి బుధవారం పంచాయతీ కార్యదర్శులు జిల్లాలోని అంగన్వాడీ కేంద్రాలను సందర్శించి, చిన్నారుల వయసు తగ్గ ఎత్తు, బరువు కొలతలను, కేంద్రాలకు వచ్చే పప్పు, గుడ్లు (150 గ్రా.) తదితర ఆహార సరకుల నాణ్యతా ప్రమాణాలు, గుడ్ల పరిమాణం, వంట చేసే పాత్రలను, వంటలను రుచి చూడాలని, అంగన్వాడీల పరిశుభ్రతను, అటెండెన్స్ రిజిస్టర్ లను పరిశీలించాలని సూచించారు.

### ప్రతి గురువారం పాఠశాలల తనిఖీ

ప్రతి గురువారం మండల ప్రత్యేక అధికారులతో పంచాయతీ కార్యదర్శులు జిల్లా వ్యాప్తంగా ఉన్న ప్రభుత్వ పాఠశాలలను సందర్శించి, మధ్యాహ్న భోజన పథకంపై ఆరా తీయాలని, విద్యార్థులకు అందించే ఆహారం మెనూ ప్రకారం అందిస్తున్న విధానాన్ని, వంట గదిలో పరిశుభ్రత చర్యలు పాటించే విధానాన్ని, సరకుల నాణ్యత, స్టాక్ రిజిస్టర్లు, మరుగుదొడ్లు, మూత్రశాలలు, విద్యార్థుల అటెండెన్స్, తదితర వాటిని తనిఖీ చేయాలని, విద్యార్థులు చేతుల శుభ్రత పాటించాలని, పాఠశాలల ఉపాధ్యాయులు విద్యార్థులతో కలిసి భోజనం చేయాలని, వారితో మమేకమై ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు. విద్యార్థులు ప్రతిరోజూ బడికి రావాలని, ఎవరైనా విద్యార్థి పాఠశాలకు హాజరు కాకపోతే వారి తల్లిదండ్రులతో మాట్లాడి, బడికి వచ్చేలా తగిన చర్యలు తీసుకోవాలని ఆదేశించారు.

### ప్రతి మంగళవారం డ్రై డే నిర్వహించాలి

గ్రామ పంచాయతీలలో ప్రతి మంగళవారం డ్రై డే నిర్వహించాలని పంచాయతీ కార్యదర్శులను ఆదేశించారు. ఇందులో భాగంగా డ్రై డే కార్యక్రమాలు చేపట్టాలని, పారిశుద్ధ్య నిర్వహణలో భాగంగా రోడ్లు, డ్రైనేజీ లను పరిశుభ్రంగా ఉంచుకోవాలని, గ్రామాల్లో శానిటేషన్ అమలు విధానాన్ని రూపొందించుకోవాలని, వానాకాలం దృష్ట్యా సీజనల్ వ్యాధులు ప్రబలే అవకాశం ఉన్నందున ఎక్సటెన్సివ్ డ్రై డే కార్యక్రమాల ద్వారా నీటి నిల్వలు లేకుండా తగు జాగ్రత్త చర్యలు తీసుకోవాలని, గ్రామాల వారీగా నివేదికలను సమర్పించాలని, పంచాయితీల్లోని ప్రతి ఇంటికీ ర్యాలీగా వెళ్లి, నీటి నిల్వలు లేకుండా దోమల నివారణకు అవగాహన కల్పించాలని సూచించారు.

### ప్రతి శుక్రవారం మొక్కల సంరక్షణకు వాటరింగ్ డే

ప్రతి శుక్రవారం గ్రామ పంచాయతీలలో మొక్కల సంరక్షణకు వాటరింగ్ డే కార్యక్రమం నిర్వహించాలని, మాన్సూన్ యాక్షన్ ప్లాన్ రూపొందించాలని, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు గ్రామాలను సందర్శించి, పర్యవేక్షించాలని ఆదేశించారు.

### రాష్ట్ర ప్రభుత్వ పథకాలను విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలి

మహిళా శక్తి పథకం కింద స్వయం సహాయక సంఘాల ద్వారా అర్హులైన మహిళలను గుర్తించి, పాడి, కోళ్ళ, మీ-సేవ, సోలార్ యూనిట్ల ఏర్పాటుకు తగిన చర్యలు తీసుకోవాలని, రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా చేపట్టిన పథకాల అమలును విస్తృతంగా ప్రజల్లోకి తీసుకెళ్ళాలని, వారు అమలు తీరును ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని సూచించారు.

### వీధి కుక్క కాట్లపై అవగాహన కల్పించాలి

వీధి కుక్క కాట్లపై గ్రామ పంచాయతీలలో విస్తృత ప్రచార కార్యక్రమాలు చేపట్టి, అవగాహన కల్పించాలని, గ్రామ పంచాయతీల ప్రధాన కూడళ్లలో, పాఠశాలల వద్ద కుక్క కాట్ల నివారణకు అవగాహన పోస్టర్లను ఏర్పాటు చేయాలని, చెత్తా చెదారం లేకుండా తగిన జాగ్రత్తలు పాటించే విధంగా తగు చర్యలు చేపట్టాలని ఆదేశించారు.ఈ శిక్షణ సమావేశంలో జెడ్పీ సీఈవో అనిల్ కుమార్, మండల ప్రత్యేక అధికారులు, గ్రామ పంచాయతీ ప్రత్యేక అధికారులు, ఎంపిడిఓలు, ఎంపీఓలు, తదితరులు పాల్గొన్నారు.

# పోలీస్ అధికారులు అప్రమత్తంగా వుండాలి

## -వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా

**వరంగల్, అక్షిత బ్యూరో:**



వరంగల్ పోలీస్ కమిషనరేట్ పరిధిలో గత రెండు రోజుల కురుస్తున్న భారీ వర్షాల కారణంగా పోలీస్ అధికారులు అప్రమత్తంగా వుండాలని వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా అధికారులను ఆదేశించారు. వర్షాల కారణం వాగులు, చెరువుల్లో పెద్ద స్థాయిలో వరద నీరు వస్తుందడంతో ముందస్తు జాగ్రత్తగా పోలీస్ కమిషనర్ పోలీస్ అధికారులను అప్రమత్తం చేశారు. ప్రధానంగా ప్రతి పోలీస్ స్టేషన్ పరిధిలో ని వరద నీరు ప్రవహించే వాగులు, చెరువులపై పోలీసులు దృష్టి పెట్టాలని అధికారులు వాగుల్లో నీటి ప్రవాహంపై పోలీస్ అధికారులు క్షేత్ర స్థాయిలో సందర్శించి వరద నీటి ప్రవాహాన్ని ఎప్పటికప్పుడు పర్యవేక్షించాలని. ముఖ్యంగా ట్రై సిటీ తో పాటు, గ్రామాల్లో గతంలో ముంపుకు గురైన ప్రాంతాలను సందర్శించి.. ఒక వేళ ఈ వర్షాలకు నివాస ప్రాంతాలు ముంపుకు గురైయ్యే అవకాశాలు వుంటే అధికారులు తీసుకోవాల్సిన ముందస్తు జాగ్రత్తలతో పాటు సంబంధిత ఇతర ప్రభుత్వ విభాగాలకు చెందిన అధికారులు, సిబ్బందిని సిద్ధంగా ఉంచాలని పోలీస్ కమిషనర్ అధికారులను అదేశించారు.

# చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ఆకస్మికంగా తనిఖీ చేసిన సిపి



**వరంగల్, అక్షిత బ్యూరో:**

నర్సంపేట డివిజన్ పరిధిలోని చెన్నారావుపేట పోలీస్ స్టేషన్ ను వరంగల్ పోలీస్ కమిషనర్ అంబర్ కిషోర్ ఝా శనివారం ఆకస్మిక తనిఖీ చేశారు. పోలీస్ స్టేషన్ కు చేరుకున్న పోలీస్ కమిషనర్ ముందుగా స్టేషన్ పరిసరాలతో పాటు స్టేషన్ భవనం పై వున్న సెంట్రి పోస్ట్ ను పరిశీలించారు. పోలీస్ స్టేషన్ వున్న ఖాళీ స్థలాల్లో మొక్కల పెంపకం చేపట్టాలని పోలీస్ కమిషనర్ అనంతరం పోలీస్ స్టేషన్ విధులు నిర్వహిస్తున్న సిబ్బంది వివరాలను పోలీస్ కమిషనర్ అడిగితెలుసుకోవడంతో పాటు, పెండింగ్ కేసులు, దర్యాప్తు వున్న కేసుల వివరాలను పోలీస్ కమిషనర్ స్టేషన్ ఎస్.ఐ అరుణ్ అడిగి తీసుకున్నారు. అలాగే ఈ సందర్భంగా సిపి పలు కేసులకు సంబంధించిన కేసు డైరీ లను పరిశీలించారు. ఈ తనిఖీల్లో నర్సంపేట ఏసీపీ కిరణ్ కుమార్, సర్కిల్ ఇన్స స్పెక్టర్ చంద్రమోహన్ పాల్గొన్నారు.

# కొడంగల్‌లో ఆకస్మికంగా తనిఖీలు చేసిన జిల్లా కలెక్టర్

**కొడంగల్,అక్షిత ప్రతినిధి :**

కోడంగల్ మున్సిపాలిటీలోని గృహజ్యోతి ద్వారా అర్హులైన లబ్ధిదారులకు పథకం వర్తించేలా చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ప్రతీక్ జైన్ అధికారులకు సూచించారు. కొడంగల్ మున్సిపాలిటీ లో చేపడుతున్న వివిధ అభివృద్ధి





కార్యక్రమాలను జిల్లా కలెక్టర్ ఆకస్మికంగా సందర్శించి అనిఖీలు చేపట్టారు. ఈ సందర్భంగా హనుమాన్ దేవాలయ సమీపంలోని వడ్డెరగల్లి లోని ఒక కుటుంబానికి సంబంధించిన వ్యక్తులను గృహ జ్యోతిలో భాగంగా విద్యుత్తు జీరో బిల్లు, గ్యాస్ సిలిండర్ సబ్సిడీపై అడిగి తెలుసుకున్నారు. దీనికి లబ్ధిదారులు విద్యుత్తు జీరో బిల్లు వస్తుందని తెలిపారు. గ్యాస్ సబ్సిడీకి సంబంధించి బ్యాంక్ ఖాతాల్లో చూసుకోవాలని వారికి సూచించారు. ఈ సందర్భంగా పట్టణ కేంద్రంలో నిర్మించిన రోడ్లు, మురుగు కాలువలను పరిశీలించారు. అదేవిధంగా నూతనంగా నిర్మిస్తున్న మున్సిపాలిటీ భవనాన్ని సందర్శించి పనులను వేగవంతం చేసి వాడుకలోకి వచ్చే విధంగా అన్ని సదుపాయాలు కల్పించాలని అధికారులను కలెక్టర్ ఆదేశించారు. ప్రస్తుతం చేపడుతున్న పనులవివరాలను సంబంధిత ఇంజనీర్ల ద్వారా క్షుణ్ణంగా అడిగి కలెక్టర్ తెలుసుకున్నారు కలెక్టర్ పర్యటన లో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, తహసిల్దార్ విజయ్ కుమార్, మున్సిపల్ కమిషనర్ బలరాం నాయక్ తదితరులు ఉన్నారు.



# మృతుని కుటుంబానికి ఆర్థిక సాయం

## మంత్రి వెంకటరెడ్డి చేయూతతో జడ్పిటిసి సైదులు



**మాడుగుల పల్లి అక్షిత ప్రతినిధి:**

మాడుగుల పల్లి గ్రామానికి చెందిన మాడుగుల చంద్రమౌళి శుక్రవారం రోజు మరణించిన విషయం తెలిసిన విషయమే స్థానిక మాజీ తాజా జడ్పిటిసి పుల్లెంల సైదులు రాష్ట్ర మంత్రివర్యులు కోమటిరెడ్డి వెంకటరెడ్డి కి ఫోన్ ద్వారా సమాచారం అందించడంతో తక్షణమే ఆర్థిక సాయం 50 వేల రూపాయలు పంపించడం జరిగింది వారి కుటుంబానికి పరామర్శించి 50 వేల రూపాయలు స్థానిక కాంగ్రెస్ పార్టీ నాయకులతో కలిసి జడ్పిటిసి సైదులు అందించడం జరిగింది పిల్లల చదువుకు అండగా ఉంటామని అన్నారు ఈ కార్యక్రమంలో గ్రామ శాఖ అధ్యక్షుడు ఎరుకల వెంకన్న, అరూరి నరేష్, కంకణాల నాగిరెడ్డి, కట్ట వెంకటరెడ్డి, వెంకటయ్య, దర్శనం కుమార్, శ్రీను, ఎల్లయ్య, కోటేష్ తదితరులు పాల్గొన్నారు.

# బంగారు ఆభరణాలు రూ.3.50లక్షల నగదు చోరి

**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడ పట్టణంలోని రెడ్డి కాలనీలో తాళం వేసిన ఇంటిని శనివారం రాత్రి గుర్తుతెలియని దొంగలు దోచేశారు. పోలీసులు బాధితులు తెలిపిన వివరాలు ప్రకారం పట్టణంలోని రెడ్డి కాలనీలో నివాసం ఉండే వ్యాపారి సింగిరికొండ సత్యనారాయణ సుమారు రెండు నెలల క్రితం కుటుంబ సభ్యులతో కలిసి యూఎస్ఏ లో ఉంటున్న తన కూతురి ఇంటికి వెళ్లాడు. ఇంటిబయట శుభ్రం చేసేందుకు ఓ మహిళను4 ఏర్పాటు చేసుకున్నారు . రోజువారీగా శుభ్రం చేసేందుకు శనివారం ఇంటికి వచ్చిన మహిళకు ఇంటి తలుపులు ముందు, వెనక తెరిచి ఉండటంతో



సమాచారాన్ని ఇంటి యజమానితో సహా,బంధువు వందనపు నరేందర్ కు అందజేసింది. అక్కడికి చేరుకున్న నరేందర్ యూఎస్ఏ లో ఉన్న ఇంటి యజమాని సత్యనారాయణకు వాట్సప్ కాల్ ద్వారా సమాచారం అందించడంతో ఆయన తెలిపిన వివరాల ప్రకారం బీరువాలో దాచిన 6.03 తులాల బంగారు ఆభరణాలు, 3.50 లక్షల రూపాయల నగదు అపహరణకు గురైనట్లు తెలిపారు. వందనపు నరేందర్ ఫిర్యాదు చేయడంతో కేసు నమోదు చేసి దర్యాప్తు చేస్తున్నట్లు ఒన్ టౌన్ సిఐ సుధాకర్ తెలిపారు. వేలి ముద్రలు, ఆధారాలు సేకరించేందుకు నల్లగొండ నుండి క్లూస్ టీం వచ్చినట్లు సిఐ తెలిపారు.



# సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు చర్యలు తీసుకోవాలి



**అడవిదేవులపల్లి,అక్షిత ప్రతినిధి:-**

వన మహోత్సవం కార్యక్రమము సందర్భంగా అడవిదేవులపల్లి మండలం ఎంపీడీవో పి.కరుణాకర్ రావు ఆద్వర్యంలో బంగారికుంట తండ పరిధిలోని స్మశాన వాటిక యందు కమ్యూనిటీ ప్లాంటేషన్ చెయ్యడం జరిగింది.అలాగే అడవిదేవులపల్లిలోని పి హెచ్ సి సెంటర్ ను ఎంపీడీవో కరుణాకర్ రావు సందర్శించి సీజనల్ వ్యాధులు ప్రబలకుండా ముందస్తు తీసుకోవాల్సిన చర్యల విషయమై సిబ్బందితో మాట్లాడం జరిగింది.తదుపరి గ్రామ పంచాయతీ కొత్తనంది కొండ పరిధిలోని ఎంపీపీఎస్ సందర్శించి మిడ్డే మిల్స్ పరిశీలించి విద్యార్థులతో మాట్లాడారు.మరియు గ్రామాములో పారిశుద్ధ్య పనులు పర్యవేక్షించి పంచాయితీ కార్యదర్శులకు తగు సూచనలు జారీచేశారు.ఈ కార్యక్రమంలో ఎంపీఓ ఎండి మోహసిన్,ఏపీఓ సూర్య నాయక్,పిఎస్ లు,ఈజీఎస్ సిబ్బంది పాల్గొనడం జరిగింది.

# రైతు ఆత్మగౌరవం కోసం రుణమాఫీ

## - బీఆర్ఎస్ హామీలిచ్చి పనులు మరిచింది..

## - పేదల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం - కాంగ్రెస్ పార్టీ మండల మహిళా అధ్యక్షురాలు గాదె శోభరాణి

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



రైతులు ఆత్మగౌరవంతో తలెత్తుకొని బతకాలనే ఉద్దేశంతో కాంగ్రెస్ ప్రభుత్వం రెండు లక్షలు రుణమాఫీ అమలు చేస్తుందని కాంగ్రెస్ పార్టీ రామన్నపేట మండల మహిళా అధ్యక్షురాలు గాదె శోభరాణి అన్నారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ. 2014లో అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ధనిక రాష్ట్రంలో రుణమాఫీని ఏడాదికి 25వేల చొప్పున నాలుగు విడతలుగా లక్ష రూపాయలు మాత్రమే అమలు చేసిందన్నారు. 2018లో మరోసారి అధికారంలోకి వచ్చిన బీఆర్ఎస్ ప్రభుత్వం ఐదేండ్లు అధికారంలో ఉన్నా రుణమాఫీ అమలు చేయలేదన్నారు. ధనిక రాష్ట్రాన్ని బీఆర్ఎస్ చేతిలో పెట్టినప్పటికీ రుణమాఫీని అమలు చేయడంలో విఫలమైందని ఆరోపించారు. ఆగస్టు 15లోగా మిగతా లక్ష రూపాయలు రుణమాఫీ డబ్బులను రైతుల ఖాతాల్లో ప్రభుత్వం జమచేస్తుందని తెలిపారు. 7 లక్షల కోట్లు అప్పులు ఉన్న ఈ రాష్ట్రంలో ఒకేసారి రెండు లక్షలు రుణమాఫీ చేయడం ఆర్థిక భారం అయినప్పటికీ ఇచ్చిన మాటను నిలబెట్టు కోవడం కాంగ్రెస్ పార్టీ నిబద్ధతకు నిదర్శనం అన్న విషయాన్ని ప్రజలు గుర్తించాలన్నారు. రంగల్లో ఇచ్చిన మాట నిలబెట్టుకున్నాం కాంగ్రెస్ పార్టీ అగ్రనేత రాహుల్ గాంధీ, ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ఇచ్చిన మాట ప్రకారం ఒకేసారి రెండు లక్షల రూపాయల రుణమాఫీ అమలు చేయడం రాష్ట్ర చరిత్రలో సువర్ణ అక్షరాలతో లిఖించదగినదని ఆమె అన్నారు. సీఎం రేవంత్ రెడ్డి నాయకత్వంలో పేద ప్రజల సంక్షేమానికి సంబంధించిన ఏ ఒక్క కార్యక్రమాన్ని ఆపకుండా అన్ని కార్యక్రమాలను నిర్వర్తిస్తున్నారని పేర్కొన్నారు. రాష్ట్రంలోని లక్ష రూపాయల్లోపు పంట రుణాలు తీసుకున్న రైతులందరికీ మాఫీ అవుతుందని ఆమె చెప్పారు.

# పంట రుణమాఫీ రికార్డుల పరిశీలన

## - మునుగోడు వ్యవసాయ సంచాలకులు డి ఎల్లయ్య

**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండల కేంద్రంలోని పంట రుణ మాఫి పథకం లో బాగంగా మునుగోడు సహాయ వ్యవసాయ సంచాలకులు ఏ. డి. ఏ. డి.ఎల్లయ్య నాంపల్లి మండల కేంద్రం లో గల ఎస్ బిఐ అదేవిధంగా ఏపీజీవీబీ బ్యాంక్ లను సందర్శించి రైతు ల రుణమాఫి ప్రక్రియను బ్యాంకు వారిని అడిగి తెలుసుకున్నారు. రైతులకు ఎలాంటి ఇబ్బందులు కలగకుండా చూడాలని ఆయన అన్నారు. ఇందులో బాగంగా లక్ష లోపు రుణం మాఫీ అయిన రైతుల వివరాలు తీసుకోవడం జరిగింది. అనంతరం మండల కేంద్రం లో గల ఎరువుల దుకాణాలను సందర్శించి డీలర్లకు తగు సూచనలు చేయటం జరిగింది. ఈ కార్యక్రమం లో వ్యవసాయ విస్తరణ అధికారి సాయికుమార్, రైతులు తదితరులు పాల్గొన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

**సంపాదకీయం...**

# నాణ్యత లేని చదువు



భారతదేశంలో విద్య నాణ్యతా ప్రమాణాలు దారుణంగా దిగజారుతున్నాయని ఐక్యరాజ్య సమితి బాలల సంక్షేమ విభాగం- యునిసెఫ్ తన తాజా నివేదికలో ఆందోళన వ్యక్తం చేసింది. ప్రాథమిక పాఠశాలల్లోని విద్యార్థులు సాధారణ కూడికలు చేయలేకపోతున్నారని, సొంత భాషలో వాడుకలో ఉన్న పదాలను సైతం రాయలేకపోతున్నారని పేర్కొంది. ప్రాథమిక పాఠశాలల్లో చేరే విద్యార్థులు నేటికి 95 మంది ఉంటే- అక్కడ విద్యను పూర్తి చేయకుండానే 49 శాతం మంది ఇంటిముఖం పడుతున్నారని ఆందోళన వ్యక్తం చేసింది. 6 %-% 14 సంవత్సరాల వయస్సున్న బాల బాలికలందరికీ ఉచిత నిర్బంధ విద్య గురించి 2009 నాటి విద్యాహక్కు చట్టం ఉద్ఘోషిస్తున్నా- అందరికీ విద్య అనేది ఇంకా అందని ద్రాక్షగానే ఉంది.విద్యకు, పిల్లలకు మధ్య అంతర రేఖ అంతకంతకూ పెరగటం వెనుక అనేక సామాజిక, ఆర్థిక, భౌగోళిక కారణాలు ఉన్నాయి.

ఒక్కొక్క కారణాన్ని విశ్లేషించి, అడ్డంకులను తొలగిం చటానికి, అవసరమైన చర్యలు తీసుకోవటానికి ప్రభుత్వాలు ప్రణాళి కాబద్ధంగా పనిచేయాలి. తగిన పథకాలతో, ప్రయత్నాలతో అందరికీ నాణ్యమైన విద్యను అందించేందుకు కృషి చేయాలి. స్వాతంత్ర్యానం తర కాలంలో కొంతలో కొంత అలాంటి ప్రయత్నం జరిగి, ప్రభుత్వ రంగంలో విద్యాసంస్థలు ఏర్పాటయ్యాయి. భోజన వసతి సదుపా యాలతో కూడిన విద్యాబోధన ఎందరో సామాన్య బాలబాలికలు విజ్ఞానవంతులు కావటానికి దోహదపడింది. జనాభా పెరుగుతున్నకొద్దీ అలాంటి వసతులను మరింతగా పెంచటానికి బదులు ఉన్న వాటిని మూత వేసే వినాశక విధానాలు ఇప్పుడు అమలవుతున్నాయి. 90వ దశకం ఆరంభంలోనే మన పాలకులు తీసుకొచ్చిన ఉదార ఆర్థిక విధానాలు ప్రభుత్వ విద్యకు గండి కొట్టి, ప్రయివేటు విద్యకు పాదులు తీశాయి. తగిన సదుపాయాలు కల్పించకుండా, ఏళ్ల తరబడి ఉపాధ్యాయులను నియమించకుండా ప్రభుత్వ విద్యాసంస్థలను పాలకులు నిర్వీర్యం చేశారు. మార్కులకు, ర్యాంకులకు, మంచి భవిష్యత్తుకూ ప్రయివేటు విద్యాసంస్థలే సమర్థవంతమైనవని ఊదరగొట్టారు. తొలుత ధనిక కుటుంబాలు, తదుపరి మధ్య తరగతి కుటుంబాలూ తమ పిల్లలను ప్రయివేటుకు తరలించటంబీ చూస్తుండగానే రెండు, మూడు ప్రయివేటు విద్యాసంస్థలు కార్పొరేటు విద్యా సామ్రాజ్యాలుగా విస్తరించటం జరిగిపోయింది! చదువంటే సైన్సు, చరిత్ర, సామాజిక శాస్త్రాలు కాదనిబీ విదేశాలకు తరలించుకుపోయే ఇంజినీరింగులు, టూరిజాలే గొప్పవని విస్తారమైన ప్రచారంతో మామూలు చదువులు మసిబారిపోయాయి! మాతృభాషలో విద్యాబోధన అభ్యాసనా వికాసానికి దోహదపడుతుందని అనేక అధ్యయనాలు, నివేదికలూ అరచి గీపెట్టినా ప్రాథమిక దశలోకే ఆంగ్లమాధ్యమం ప్రవేశించేసింది! పర్యవసానంగా ప్రాథమిక, మాధ్యమిక స్థాయిలో విద్యా ప్రమాణాలు దిగజారిపోయాయి. అవగతానికి అవకాశం ఇవ్వని భాషా మాధ్యమం, ఇంగ్లీషు వస్తే చాలునన్న సామాజిక వాతావరణం %ొ% లెక్కలు చేయడం, తప్పుల్లేకుండా రాయడం వంటి అభ్యాసాలకు గండి కొడుతోంది. ఏజెన్సీ ప్రాంతాల్లోని కేంద్ర, రాష్ట్ర విద్యాసంస్థల్లో స్థానిక ఉపాధ్యాయులను కాక బయటివారిని నియమించటం కూడా నష్టం చేస్తోంది. సొంత భాష, స్థానీయత లోపించటం వల్ల పాఠాలు అర్థం కాని పిల్లలు మధ్యలోనే చదువు మానేస్తున్నట్టు అధ్యయనాలు చెబుతున్నాయి.బిజెపి అధికారంలోకి వచ్చాక విద్య కాషాయీకరణ పెరిగింది. శాస్త్రీయ దృక్పథాన్ని పెంచే పాఠాలను తొలగించి, సంకుచిత భావాలను ప్రేరేపించే అధ్యాయాలను జోడిస్తూ పోతోంది. బాలల్లో సహజంగా ఉరకలెత్తే తార్కిక శక్తికి ఊతమివ్వడం కాకుండా నిరర్థక భావోద్వేగాలతో బుర్రలను నింపే ప్రయత్నాలు సాగిస్తోంది. విశాల భావాలతో విలసిల్లాల్సిన విశ్వ విద్యాలయాలను కాషాయ రాజకీయాలకు కేంద్రాలుగా మారుతున్నాయి. ఈ పరిణామాలు ఇలాగే కొనసాగితే- యునిసెఫ్ ఆందోళన వ్యక్తం చేసినట్టు ప్రాథమిక, మాధ్యమిక స్థాయిల్లోనే కాదుబీ ఉన్నత విద్యా వ్యవస్థల్లోనూ నాణ్యతా ప్రమాణాలు ఘోరంగా దిగజారిపోయే ప్రమాదం ఉంది. మేధావులు, విద్యార్థి యువజన సంఘాలు, బాధ్యతాయుతులైన పౌరులూ నాణ్యమైన విద్య కోసం గొంతెత్తాలి. కేంద్ర, రాష్ట్ర ప్రభుత్వాలు ఎక్కడికక్కడ ఉపాధ్యాయ నియామకాలను జరిపి, సదుపాయాలను పెంచి, ప్రభుత్వ విద్యాసంస్థలను బలోపేతం చేయాలి.

## మిర్యాలగూడకు సమీకృత ఆశ్రమ పాఠశాల మంజూరు..ఆర్డీఓ శ్రీనివాస్ రావు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

మిర్యాలగూడలో సమీకృత ఆశ్రమ పాఠశాల మంజూరు అయినట్టు స్థానిక ఆర్డీఓ జి. శ్రీనివాస్ రావు తెలిపారు. శనివారం కార్యాలయంలో విలేఖరులతో మాట్లాడుతూ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్ఠాత్మకంగా ప్రతి జిల్లాకు సమీకృత ఆశ్రమ పాఠశాల మంజూరు చేయాలని నిర్ణయించగా నల్లగొండ జిల్లాకు మంజూరైన పాఠశాలను మిర్యాలగూడలో ఏర్పాటు చేసేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ ఆదేశించారని ఆయన తెలిపారు. ఇందుకు గాను సుమారు 20 ఎకరాల భూమిని సేకరించాలని కోరారని ఆయన తెలిపారు. మిర్యాలగూడ మండలం చింతపల్లి గ్రామ శివారులో సర్వే నంబర్ 284లో సుమారు 20 ఎకరాలు ఉన్నట్టు సర్వే నిర్వహించి నివేదిక ఇవ్వాలని తహసీల్దార్ ను కోరినట్టు ఆయన చెప్పారు. ప్రభుత్వం ఎస్సి, ఎస్టి, బిసి, మైనారిటీ విద్యార్థిని విద్యార్థులకు ఈ పాఠశాలలో ప్రవేశం ఉంటుందని ఆయన అన్నారు.

**చెరువులన్నింటికి హద్దులు పెట్టాలి... ఆక్రమణలు తొలగించాలి**

మిర్యాలగూడ రెవిన్యూ డివిజన్ పరిధిలోని చెరువులు, కుంటలు ఆక్రమణకు గురి కాకుండా హద్దులు పెట్టాలని ఆర్డీఓ శ్రీనివాస్ రావు కోరారు. శనివారం కార్యాలయంలో జరిగిన నీటిపారుదల శాఖ అధికారుల సమావేశంలో ఆయన మాట్లాడుతూ అన్ని చెరువులను సర్వే నిర్వహించామని, హద్దులు నిర్ణయించామని ఇక రాళ్లు గాని కంచే ఏర్పాటు చేసుకోవాల్సి బాధ్యత నీటిపారుదల శాఖ అధికారులదని ఆయన అన్నారు. ఆక్రమణలను తొలగించాలని ఆయన కోరారు. సమావేశంలో తహసీల్దార్ ఎన్.హరిబాబు, నీటిపారుదలశాఖ డిఇఇలు, ఏఈలు పాల్గొన్నారు.

## కక్కిరేణిలో అమ్మ మాట అంగన్వాడి బాట

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**

కక్కిరేణి గ్రామంలో ఈ నెల 15 నుండి 20 వరకు నిర్వహిస్తున్నా అమ్మా మాట అంగన్వాడి బాట అనే కార్యక్రమంలో బాగంగా అంగన్వాడీ కేంద్రంలో మూడు నుంచి ఐదు సంవత్సరాల వయసు గల పిల్లల్లో మేధో వికాస అభివృద్ధి నైతిక అభివృద్ధి సామాజిక అభివృద్ధి వికసించే వీలుగా పిల్లల భవిష్యత్తు తీర్చిదిద్దే విధంగా బోధనా పద్ధతి రూపొందించామని అన్నారు.ప్రైవేటు పాఠశాలకు దీటుగా అంగన్వాడీ కేంద్రంలో విద్య నేర్పించబడుతుందని తల్లులకు ఇంటింటికి వెళ్లి గృహ సందర్శన ద్వారా వారి తల్లిదండ్రులకు అవగాహన కల్పించి ర్యాలీ నిర్వహించడం జరిగిందని అన్నారు.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు ఉపేందర్ జీ , అమ్మ ఆదర్శ పాఠశాల చైర్మన్ చిల్ల ప్రేమలత మురళి కృష్ణ , అంగన్వాడీ టీచర్స్ ఉమాదేవి , సుధా , యశోద మల్లిక , ఉపాధ్యాయులు గణేష్ , గోపాల్ రెడ్డి , సామాజిక కార్యకర్త వేముల సైదులు , బడే సత్తయ్య , కృష్ణ , అనసూర్య , దనమ్మ , సుభద్ర తదితరులు పాల్గొన్నారు.

# రాజకీయాల్లో ఎన్టీఆర్ ట్రెండ్ సెట్టర్

**సంకీర్ణ రాజకీయాలకు ఆయనే ఆద్యుడు**

**కష్టాన్ని నమ్ముకునే వారే కమ్మవారు**

**అమ్మలాగా అన్నం పెట్టి ఆదుకునే గుణం వారి సొంతం**


**తెలంగాణ అభివృద్ధిలో వారు భాగస్వామ్యం కావాలి**

**వారికి అన్ని విధాలుగా అండగా ఉంటామన్న సిఎం రేవంత్**



**హైదరాబాద్, అక్షిత ప్రతినిధి :**

రాజకీయాల్లో ఎన్టీఆర్ ఒక బ్రాండ్ క్రియేట్ చేశారని సీఎం రేవంత్ రెడ్డి అన్నారు. ఎన్టీఆర్ వల్లనే దేశంలో సంకీర్ణ రాజకీయ శకం మొదలయ్యిందన్నారు. ఎందరో ఆయన నీడలో రాజకీయ జీవితాన్ని పొందారని అన్నారు. హైదరాబాద్ కమ్మ గ్లోబల్ సమ్మిట్ నిర్వహించిన కార్యక్రమానికి ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ సందర్భంగా రేవంత్ మాట్లాడుతూ దేశానికి సంకీర్ణ రాజకీయాలు ఎన్టీఆర్ నేర్పించారన్నారు. ఎంతో మందిని రాజకీయాలకు పరిచం చేసిన వ్యక్తని అన్నారు. పది మందిని ఆదుకునే గుణం కమ్మవారిదని చెప్పారు. వారు తమ సమజమైన ఆదుకునే గుణంతో మరింతగా ఎదగాలని ఆకాక్షించారు. తెలంగాణ అభివృద్ధిలో హైదరాబాద్ పురోభివృద్ధిలో భాగస్వాములు కావాలన్నారు. కష్టపడేతత్వం కమ్మవారిదని, అలా ఎన్నో రంగాల్లో వారు రాణిస్తున్నారని అన్నారు. కమ్మల కష్టానికి గుర్తింపు అవకాశాలు ఉంటాయని చెప్పారు. మట్టి నుంచి బంగారం తీయగల శక్తి కమ్మవారికి ఉందన్నారు. ఎన్టీఆర్ రాజకీయాలకు ఒక బ్రాండ్ అని లీడర్ షిప్ కు ఒక కబ్రాండ్ అని అని అన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న కమ్మ కుటుంబ సభ్యులను ఒక్క దగ్గర చేర్చడం అభినందనీయమని సీఎం రేవంత్‌రెడ్డి తెలిపారు. 2023కి ముందే ఈ ఇతర పరిస్థితుల వల్ల సాధ్యం కాలేదని పేర్కొన్నారు. 90 రోజుల్లోనే అన్ని ఏర్పాట్లు చేసుకుని కార్యక్రమం ఘనంగా నిర్వహించారని వివరించారు. కమ్మ అంటే అమ్మలాంటి వారు. అమ్మ బిడ్డ కడుపు చూస్తుంది.. కమ్మవారు వ్యవసాయం చేసి పదిమందికి అన్నం పెడుతున్నారు. వారు కష్టపడి పంటలు పండించాలి.. పది మందికి ఉపయోగపడాలి అనుకుంటారు. నేను ఎక్కడ ఉన్నా... వారు నన్ను ఎంతో ఆదరిస్తారు. అనర్గళంగా మాట్లాడటం ఎన్టీఆర్ నుంచే నేర్చుకున్నా. ఎన్టీఆర్ లైబ్రరీలో చదివిన చదువు మమ్మల్ని ఉన్నత స్థానాలకు తెచ్చిందని రేవంత్‌రెడ్డి అన్నారు. హైదరాబాద్‌లో కమ్మ భవనం నిర్మాణానికి కేటాయించిన భూమిని అప్పగిస్తామని, నిర్మాణానికి సహకరిస్తామని చెప్పారు. వివిధ వ్యాపార, వాణిజ్య రంగాల్లో ఉన్నవారు హైదరాబాద్ అభివృద్ధిలో భాగస్వామ్యం కావాలన్నారు.ఇకపోతే జాతీయ రాజకీయాల్లో తెలుగువారి ప్రభావం పూర్తిగా తగ్గిందని అన్నారు. జైపాల్ రెడ్డి, వెంకయ్యనాయుడు లాంటి వారు లేకపోవడంతో లోటు కొట్టొచ్చినట్లు కనిపిస్తోందన్నారు. ఈ విషయంలో తెలుగు వారంతా నాయకత్వం కోసం కృషి చేయాలన్నారు. ఈ కార్యక్రమంలో మంత్రులు పొంగులేటి శ్రీనివాసరెడ్డి, కోమటిరెడ్డి, సీతక్క, నటుడు మురళీ మోహన్ , కాంగ్రెస్ నేత జటట్ఇ కుసుమ కుమార్ తదితరులు పాల్గొన్నారు.



## విద్యార్థుల భవితవ్యానికి ఉపాధ్యాయులే మార్గదర్శకులు



**మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :**

విద్యార్థుల భవితవ్యానికి ఉపాధ్యాయులే మార్గదర్శకులు కావాలి తల్లిదండ్రులు కోరారు. బకల్వాడ జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాలలో విద్యార్థుల తల్లిదండ్రులు, ఉపాధ్యాయులు సమావేశంలో పలువురు తల్లిదండ్రులు తమ విద్యార్థుల



భవితవ్యానికి ఉపాధ్యాయులే మార్గదర్శకులుగా నిలవాలని విజ్ఞప్తి చేశారు. శనివారం పాఠశాలలో జరిగిన భాగస్వాములుగా తల్లిదండ్రులు అన్న అంశం మీద పేరెంట్స్, టీచర్ మీటింగ్ పాటశాల ప్రధానోపాధ్యాయు లు ఏ .కరుణాకర్ రెడ్డి అధ్యక్షతన జరిగింది. ఇంటి వద్ద విద్యార్థిని విద్యార్థులు చదువుకోవడానికి స్టడీ కార్నర్స్ ఏర్పాటు చేయాలని, టీవీ, సెల్ ఫోన్ తో కాలక్షేపం చేయకుండా తల్లిదండ్రులు గమనించాలని రోజు రెండు కేజీలు చదివేటట్టుగా చూడాలని ప్రధానోపాధ్యాయులు తల్లిదండ్రులకు విజ్ఞప్తి చేశారు. పాఠశాల భౌతిక వనరుల పెంపుదలకు తల్లిదండ్రులు భాగస్వాములుగా పాటుపడాలని కోరారు. పిల్లల తల్లిదండ్రులు పాఠశాల వనరులు వసతులు విద్యారంగ విషయాలపై చర్చించారు. విద్యార్థులు ఇంటి వద్ద సెల్ఫోన్ కు, టీవీకి, ఇన్‌స్టాగ్రామ్, ఫేస్బుక్లలో అకౌంట్లు ఓపెన్ చేస్తూ చదువుకు దూరం అవుతున్నారని తల్లిదండ్రులుగా ఆ పిల్లను గుర్తించి తగిన జాగ్రత్తలు తీసుకోవాలని పలువురు తల్లులు ఆవేదన వ్యక్తం చేశారు. చినిగిన ప్యాంట్లు, చింపిరి జుట్లు విద్యార్థుల వేషధారణలో మార్పు రావాలని అందుకు తల్లిదండ్రులు వారి ప్రవర్తన పట్ల శ్రద్ధ తీసుకోవాలని పలువురు టీచర్లు తల్లిదండ్రుల దృష్టికి తీసుకొచ్చారు. పాఠశాల సహోపాధ్యాయులు లీగల్ లిటరసీ క్లబ్ ఇన్చార్జ్ ప్రభాకర్ కస్తూరి కనీస వసతుల పట్ల స్థానిక ఎమ్మెల్యే దృష్టికి తీసుకరావడం జరిగిందని, సాధ్యమైనంత త్వరగా టాయిలెట్స్, మంచినీటి వసతి ఏర్పాటు చేస్తామని హామీ ఇచ్చారని తెలిపారు. సమావేశంలో జియావుద్దీన్, ,సైదులు, ఉదయ, రా%శీ%బాయమ్మ, గిరిజ, సంధ్య, వార్డెన్ మురలి, సీఆర్ పి.నాగేందర్ మాట్లాడుతూ విద్యార్దులు వివిధ ప్రక్రియల్లో సాదించిన ఫలితాల్ని పాఠశాల పని తీరు గురించి తల్లిదండ్రులకు వివరించారు.

www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

ఆట



# శ్రీలంక పర్యటనకు సిద్ధమైన టీమిండియా

**అక్షిత ప్రతినిధి :**

శ్రీలంక పర్యటనకు టీమిండియా సిద్ధమైంది. జూలై 27న మొదలయ్యే మూడు టీ20ల సిరీస్‌తో ఈ టూర్ ప్రారంభం కానుంది. ఈ పర్యటనతో టీమిండియాలో కొత్త శకం ప్రారంభం కానుంది. నయా హెడ్ కోచ్ గౌతమ్ గంభీర్.. ఈ టూర్‌తోనే తన బాధ్యతలను చేపట్టనున్నాడు. సీనియర్ ఆటగాళ్లు విరాట్ కోహ్లీ, రోహిత్ శర్మ, రవీంద్ర జడేజా టీ20లకు రిటైర్మెంట్ ప్రకటించడంతో కొత్త ఆటగాళ్లకు అవకాశం దక్కనుంది. ఇప్పటికే ఈ పర్యటనకు సంబంధించిన భారత జట్లను బీసీసీఐ ప్రకటించింది. టీ20 సారథ్య బాధ్యతల నుంచి హార్దిక్ పాండ్యాను తప్పించి సూర్యకుమార్ యాదవ్‌కు అప్పగించింది. వైస్ కెప్టెన్‌గా శుభ్‌మన్ గిల్‌ను ఎంపిక చేసింది. జట్ల ఎంపికలో గౌతమ్ గంభీర్ మార్క్ నిర్ణయాలు కనిపించాయి. టీ20 ప్రపంచకప్ విజయానంతరం విశ్రాంతి తీసుకున్న ఆటగాళ్లంతా రీఎంట్రీ ఇవ్వడంతో జింబాబ్వే పర్యటనలో ఆడిన కుర్రాళ్లు ఉద్వాసనకు గురయ్యారు. హార్దిక్ పాండ్యా, రిషభ్ పంత్, అక్షర్ పటేల్, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్‌లు జట్టులోకి రావడంతో అభిషేక్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్, ధ్రువ్ జురెల్, ముఖేష్ కుమార్, తుషార్ దేశ్‌పాండే, ఆవేశ్ ఖాన్‌లపై వేటు పడింది. శ్రీలంకతో మూడు టీ20ల సిరీస్‌లో భాగంగా తొలి మ్యాచ్ జూలై 27న పెల్లెకెలె ఇంటర్నేషనల్ స్టేడియం వేదికగా జరగనుంది. ఈ మ్యాచ్‌కు యశస్వి జైస్వాల్, శుభ్‌మన్ గిల్ ఓపెనింగ్ చేయనుండగా.. రిషభ్ పంత్ ఫస్ట్ డౌన్‌లో ఆడనున్నాడు. నాలుగో స్థానంలో సూర్య.. ఐదో స్థానంలో శివమ్ దూబే బరిలోకి దిగనున్నాడు. అతనికి రియాన్ పరాగ్, శివమ్ దూబేతో పోటీ నెలకొంది. స్పిన్నర్లను సమర్థవంతంగా ఆడే శివమ్ దూబేకే అధిక ప్రాధాన్యత దక్కనుంది. రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా ఫినిషర్లుగా ఆడనుండగా.. అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్ స్పిన్నర్లుగా బరిలోకి దిగనున్నారు. మహమ్మద్ సిరాజ్, అర్ష్‌దీప్ సింగ్ పేస్ బాధ్యతలు పంచుకోనున్నారు.



శ్రీలంకతో తొలి టీ20.. భారత తుది జట్టు(అంచనా): శుభ్‌మన్ గిల్, యశస్వి జైస్వాల్, సూర్యకుమార్ యాదవ్(కెప్టెన్), రిషభ్ పంత్, శివమ్ దూబే, రింకూ సింగ్, హార్దిక్ పాండ్యా, అక్షర్ పటేల్, రవి బిష్ణోయ్, అర్ష్‌దీప్ సింగ్, మహమ్మద్ సిరాజ్

## పాకిస్తాన్‌పై భారత్ మహిళల గెలుపు

**అక్షిత ప్రతినిధి :**

మహిళల ఆసియా కప్ టీ20 టోర్నీలో భాగంగా.. గ్రూప్-%ూ% తొలి మ్యాచ్?లో చిరకాల ప్రత్యర్థి పాకిస్తాన్ పై భారత్ సూపర్ విక్టరీ సాధించింది. 14.1 ఓవర్లలో 3 వికెట్లు కోల్పోయి లక్ష్యాన్ని ఛేదించింది. మొదట బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ 108 పరుగులు చేసింది. దీంతో.. 109 రన్స్ టార్గెట్?తో భారత్ రంగంలోకి దిగిన ఈజీగా విక్టరీ సాధించింది. భారత్ బ్యాటింగ్ లో స్మృతి మంధాన అత్యధికంగా (45) పరుగులు చేసింది. ఆ తర్వాత.. షఫాలీ వర్మ (40) కీలక ఇన్నింగ్స్ ఆడారు. ఆ తర్వాత.. హేమలత (14), హర్మన్?ప్రీత్ కౌర్ (5లి), జెమిమా రోడ్రిగ్స్ (3లి) పరుగులు చేశారు. పాకిస్తాన్ బౌలింగ్?లో సయ్యదా అరూబ్ షా రెండు వికెట్లు పడగొట్టాడు. ఆ తర్వాత.. నష్రా సంధు ఒక వికెట్ తీసింది. అంతకు ముందు బ్యాటింగ్ చేసిన పాకిస్తాన్ సిద్రా అమీన్ అత్యధికంగా (25) పరుగులు చేసింది. తుబా హసన్ (22), ఫతిమా సనా (22), మునీబా అలీ (11), నిదా దార్ (8), అలియా రియాజ్ (6), గుల్ ఫిరోజా (5) పరుగులు చేసింది. భారత్ బౌలర్లు అద్భుతంగా బౌలింగ్ చేయడంతో పాకిస్తాన్ 108 పరుగులకే ఆలౌటైంది. దీప్తి శర్మ 3 కీలక వికెట్లు పడగొట్టాడు. శ్రేయాంక పాటిల్, రేణుకా సింగ్, పూజా వస్త్రాకర్ తలో రెండు వికెట్లు తీశారు.



## అభిషేక్‌కు ఎందుకు పక్కన పెట్టారు?

**అక్షిత ప్రతినిధి :**

శ్రీలంకతో జరగనున్న మూడు టీ20ల సిరీస్‌కు ఎంపికైన భారత జట్టుపై చర్చలు తీవ్రంగా సాగుతున్నాయి. అజిత్ అగార్కర్ నేతృత్వంలోని సెలక్షన్ కమిటీ, కోచ్ గౌతమ్ గంభీర్ కొందరి ప్లేయర్లకు అన్యాయం చేశారని విమర్శలు



వెల్లువెత్తుతున్నాయి. పరుగుల వరద పారిస్తూ ఆకట్టుకుంటున్న అభిషేక్ శర్మ, రుతురాజ్ గైక్వాడ్‌ను తప్పించడంపై మాజీ క్రికెటర్లు సైతం ఆశ్చర్యం వ్యక్తం చేస్తున్నారు. జులై 27 నుంచి మొదలుకానున్న లంక సిరీస్‌కు లెఫ్ట్-రైట్ బ్యాటర్ల కాంబినేషన్‌తో ఓపెనర్లను బరిలోకి దించాలని సెలక్టర్లు-కోచ్ భావించి యశస్వీ జైస్వాల్, శుభ్‌మన్ గిల్‌ను ఎంపిక చేశారు. అంతేగాక గిల్‌ను వైస్ కెప్టెన్‌గా ప్రమోట్ చేశారు. అయితే గణాంకాల పరంగా జైస్వాల్-గిల్ కంటే జైస్వాల్-అభిషేక్ జోడీనే హిట్ కాంబినేషన్‌గా పేరుంది.మాధ్యూ హెడెన్-గిల్ క్రిస్ట్ హిట్ జోడీలా ఈ ఇద్దరూ ఎడమచేతి వాటం విధ్వంసకర్ల బ్యాటర్లు. వారిద్దరిని టీమిండియా ఓపెనర్లుగా పంపిస్తే భారీ స్కోర్లు సాధించడం ఖాయం. కానీ గిల్‌ను జట్టులోకి తీసుకురావాలనే ఉద్దేశంతో అభిషేక్‌కు మొండిచేయి చూపించారని తెలుస్తోంది. గణాంకాల్లోనూ గిల్ కంటే అభిషేక్ మెరుగ్గా ఉన్నాడు. గతేడాది నుంచి గిల్ టీ20 గణాంకాలు అంతంత మాత్రంగానే ఉన్నాయి. 2023 నుంచి అహ్మదాబాద్ వేదికపై మినహా మిగిలిన వేదికల్లో గిల్ తేలిపోతున్నాడు.

# బ్యాంకింగ్‌లోకి కార్పొరేట్లను అనుమతించం

### దేశానికి మరిన్ని అవసరం లేదు

### ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్

**ముంబయి : అక్షిత ప్రతినిధి :**

కార్పొరేట్లు, వ్యాపారస్తులను బ్యాంకింగ్ రంగంలోకి అనుమతించే యోచన లేదని ఆర్‌బిఐ గవర్నర్ శక్తికాంత దాస్ అన్నారు. శుక్రవారం ముంబయిలో ఫైనాన్సీయల్ ఎక్స్‌ప్రెస్ నిర్వహించిన ఓ సమావేశంలో శక్తికాంత మాట్లాడుతూ.. ప్రస్తుతం బ్యాంకులను ప్రోత్సహించేందుకు వ్యాపార సంస్థలను అనుమతించే ప్రణాళిక రిజర్వ్ బ్యాంక్ వద్ద లేదన్నారు. ఈ రంగంలోకి కార్పొరేట్ సంస్థలను అనుమతించడం వల్ల వడ్డీ రిస్క్‌లు, సంబంధిత పార్టీ లావాదేవీల్లో లోపాలు నెలకొనే అవకాశం ఉందన్నారు.పదేళ్ల క్రితం పలు సంస్థలు బ్యాంకింగ్ లైసెన్స్‌ల కోసం దరఖాస్తులు చేసుకోగా.. ఆర్‌బిఐ అనుమతులను నిరాకరించింది. ప్రస్తుత సమయంలో కార్పొరేట్లకు బ్యాంకింగ్ లైసెన్స్‌లు ఇచ్చే ఆలోచన లేదని ఓ ప్రశ్నకు ఆయన సమాధానం ఇచ్చారు. "బ్యాంకులు ఇతర వ్యాపారాల కంటే భిన్నమైనవి. ఇప్పటి వరకు ఉన్న ప్రపంచ అనుభవాల ప్రకారం.. వ్యాపార సంస్థలను అనుమతించినట్లయితే వాటి ఆసక్తులు, సంబంధిత పార్టీ లావాదేవీలకు సంబంధించిన సమస్యల సంభావ్య వైరుధ్యాలను ఎదుర్కోవాల్సి వస్తుంది." అని దాస్ అన్నారు.భారత్‌లో బ్యాంక్‌ల జాతీయికరణకు ముందు.. 1960 చివరి దశకంలో బ్యాంకింగ్ రంగంలోని వ్యాపార సంస్థల అనేక అనుభవాలు ఉన్నాయన్నారు. సంబంధిత సంస్థ లావాదేవీలను పర్యవేక్షించడం లేదా నియంత్రించడం, నిరోధించడం చాలా కష్టమన్నారు. ప్రపంచ వ్యాప్తంగా ఉన్న అనుభవం కూడా ఇదేనన్నారు. ఇందులో ఎక్కువగా నష్టాలు ఉంటాయన్నారు. ఆర్థిక వ్యవస్థ వఅద్ధి చెందడానికి వనరులు అవసరం.. అయితే ఆ ఆకాంక్షలను సాధించడానికి మరిన్ని బ్యాంకులు అవసరం లేదన్నారు. భారత్‌కు కావలసింది బ్యాంకుల సంఖ్యలో విస్తరణ కాదన్నారు. దేశానికి మంచి బ్యాంకులు, ఆరోగ్యకరమైన బ్యాంకులు, సుపరిపాలన ఉన్న బ్యాంకులు అవసరమన్నారు. విత్త సంస్థలు ప్రస్తుత సాంకేతికత ద్వారా దేశ వ్యాప్తంగా పొదుపులను సమీకరించగలవని, రుణాల అవసరాలను తీర్చగలవని భావిస్తున్నామన్నారు.



www.aakshitha.com People's voice అక్షిత జాతీయ దినపత్రిక AKSHITHA NATIONAL DAILY

బిజినెస్..

## రూపాయికి చిల్లులు 7 పైసలు పడిపోయిన విలువ

**ముంబై, అక్షిత ప్రతినిధి :**


రూపాయికి మరిన్ని చిల్లులు పడ్డాయి. ఫారెక్స్ మార్కెట్లో డాలర్‌తో పోలిస్తే రూపాయి మారకం విలువ చారిత్రక కనిష్ఠ స్థాయికి జారుకున్నది. మరో 7 పైసలు తరిగిపోయి 83.70కి జారుకున్నది. అంతర్జాతీయ మార్కెట్లో డాలర్‌కు అనూహ్యంగా డిమాండ్ నెలకొనడంతోపాటు ఈక్విటీ మార్కెట్లు ఢీలా పడటం కరెన్సీ పతనానికి ప్రధాన కారణమని ఫారెక్స్ డీలర్ వెల్లడించారు. గ్లోబల్ మార్కెట్లో ఇంధన ధరలు భగ్గుమనడంతో రూపాయిపై ఒత్తిడి పెరిగిందని, ఆర్బీఐ జోక్యం చేసుకున్నప్పటికీ పతనం మాత్రం ఆగలేదు. 83.64 వద్ద ప్రారంభమైన డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు ఇంట్రాడేలో 83.60 గరిష్ఠ స్థాయికి చేరుకోగా, 83.70 కనిష్ఠ స్థాయికి జారుకున్నది. చివరకు 7 పైసలు తగ్గి చారిత్రక కనిష్ఠ స్థాయికి పడిపోయినట్లు అయింది. విదేశీ సంస్థాగత పెట్టుబడిదారులు భారీగా నిధులు కుమ్మరిస్తుండటం, రూపాయి పతనానికి అడ్డుకట్ట వేయడానికి ఆర్బీఐ చర్యలు తీసుకుంటేనే తిరిగి కోలుకునే అవకాశాలున్నాయని చెప్పారు. డాలర్-రూపీ ఎక్స్ఛేంజ్ రేటు 83.40-83.90 స్థాయిలో ఉండనున్నట్లు తెలిపారు.



# టీ హబ్‌తో తమిళనాడు టెక్నాలజీ హబ్ జట్టు

**హైదరాబాద్ అక్షిత ప్రతినిధి :**

టీ హబ్‌తో తమిళనాడు టెక్నాలజీ హబ్ సంస్థ ఒప్పందాన్ని కుదుర్చుకుంది. ఈ ఒప్పందంతో దేశ వ్యాప్తంగా ఆవిష్కరణలను పెంపొందించడానికి, స్టార్టప్ కార్యకలాపాల పురోగతి సాధించడానికి ఇరు సంస్థలు కలిసి పనిచేయనున్నాయని టీ హబ్ ప్రతినిధి తెలిపారు. యువత ఆలోచనలను వ్యాపార నమూనాగా రూపొందించేందుకు అవసరమైన సాంకేతిక, ఆర్థిక, మార్గనిర్దేశం ఇచ్చేలా రెండు సంస్థలు కలిసి పనిచేయనున్నాయని తెలిపారు.



# ఘనంగా మానకొండూరు ఎమ్మెల్యే కవ్వంపల్లి సత్యనారాయణ ఆత్మీయ సమ్మేళనం

## ఘనంగా అంకిత హాస్పిటల్ అధినేత్రి అనురాధ జన్మదిన వేడుకలు

ఇబ్రహీంపట్నం అక్షిత ప్రతినిధి:



రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం నియోజికవర్గ కేంద్రం వైష్ణవి ఫంక్షన్ హాల్ లో శనివారం రోజున మానకొండూరు శాసనసభ్యులు డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణ ఆత్మీయ సమ్మేళనం నిర్వహించడం జరిగింది. ఎమ్మెల్యేగా గెలుపొంది మొదటి సారిగా ఇబ్రహీంపట్నం కేంద్రానికి వచ్చినందున డాక్టర్ కవ్వంపల్లి సత్యనారాయణని ఇబ్రహీంపట్నం ప్రజలు, నాయకులు, అభిమానులు ఘనంగా సన్మానించడం జరిగింది. అదేవిధంగా ఇబ్రహీంపట్నం అంకిత హాస్పటల్ అధినేత డాక్టర్ కవ్వంపల్లి అనురాధ కి జన్మదిన శుభాకాంక్షలు తెలిపారు. ఈ సందర్భంగా కవ్వంపల్లి సత్యనారాయణ మాట్లాడుతూ నేను కరీంనగర్ వాసినైనా ఇబ్రహీంపట్నంతో గత 30 సంవత్సరాలుగా అనుబంధం ఉందని 30 సంవత్సరాల క్రితం ఇబ్రహీంపట్నంలో అంకిత్ హాస్పిటల్ ఏర్పాటుచేసి ఇక్కడ ప్రజలకు గైనకాలజిస్ట్ గా నా భార్య డాక్టర్ అనురాధ సేవలందించారని, ప్రభుత్వ వైద్యునిగా పనిచేస్తూ అంకిత్ హాస్పిటల్ లో రోగులను జనరల్ సర్జన్ గా సేవలందించడం వల్ల ఇక్కడ ప్రజలతో మంచి సత్సంబంధాలు ఏర్పడ్డాయని ఇక్కడ ఆస్పత్రి పెట్టినప్పటి నుండి మా కెరీర్ ప్రారంభించి ఇక్కడ ప్రజలు చూపించే ప్రేమ, అభిమానాలు ఎల్లప్పుడూ గుర్తు పెట్టుకుంటామని ఇక్కడ ప్రజలకు మరిన్ని వైద్య సేవలు అందించే విధంగా అంకిత్ హాస్పిటల్ కృషి చేస్తుంది అన్నారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ రాష్ట్ర ప్రధాన కార్యదర్శి చిలుక మధుసూదన్ రెడ్డి, మాజీ ఎంపీపీ కృపేష్, మాజీ మార్కెట్ కమిటీ చైర్మన్ గురునాథ్ రెడ్డి, మాజీ జెడ్పిటిసి భూపతి గళ్ళ మైపాల్, మున్సిపల్ చైర్మన్ కప్పరి స్రవంతి చందు, మర్రి నిరంజన్ రెడ్డి, కాంగ్రెస్ నాయకులు కొంగర విష్ణువర్ధన్ రెడ్డి, తాళ్ల మహేష్ గౌడ్, నాయిని సత్యనారాయణ, కె.వి.రమేష్ రాజ్, ఇందిరాల రమేష్, మడుపు వేణుగోపాలరావు, ఈగల రాములు, కొండ్రు రఘుపతి, కోడూరి రమేష్, కొండ్రు ప్రవీణ్, శాగంటి అయోధ్య, క్రిస్టియన్ నాయకులు రాజు, కౌన్సిలర్లు, వివిధ పార్టీల నాయకులు, కవ్వంపల్లి అభిమానులు పాల్గొన్నారు.

# నాలా ఆక్రమణ









## కూలే ప్రమాదముందని చిన్న ఇంటిని కూల్చిన మున్సిపల్ అధికారులు

## ఆందోళనకు దిగిన సుందర్ నగర్ వాసులు

మిర్యాలగూడ, అక్షిత ప్రతినిధి :

మిర్యాలగూడ పట్టణంలో రోడ్ల, నాలాల ఆక్రమణలు, అక్రమ నిర్మాణాలు తొలగించే కార్యక్రమంలో భాగంగా సుందర్ నగర్ లో నిరుపేద కార్మికుడు దండగాల రంగయ్య చిన్న ఇల్లు నిర్దయగా కూల్చారని నిరసిస్తూ సుందర్ నగర్ వాసులు శనివారం స్థానిక మున్సిపల్ కార్యాలయం ముందు ధర్నా చేశారు, కమిషనర్ డౌన్ డౌన్ అంటూ నినాదాలు చేశారు. మున్సిపల్ కమిషనర్ చాంబర్లో కి చైర్మన్ తిరునగరు భార్గవ్, మాజీ కౌన్సిలర్ పెద్ది శ్రీనివాస్ గౌడ్, కౌన్సిలర్ దేవకమ్మ అయోధ్యతో సుందర్ నగర్ వాసులు కమిషనర్ ఎండీ. యూసుఫ్ ను న్యాయం చేయాలని కోరారు. సమయం ఇవ్వకుండా, ఇంట్లో సామాను ఉన్న కూల్చారని పేద కుటుంబాన్ని రోడ్డున పడేశారని ఆరోపించారు. రాత్రంతా వర్షంలోనే కుటుంబం ఉందని ఆరోపించారు. నిత్యావసర వస్తువులు బియ్యం, వంట సామగ్రి తేయకముందే కూల్చడం జరిగిందని ఆరోపించారు. నాలా ఆక్రమించారనే ఆరోపణలు, నిర్మాణం బలహీనంగా ఉందన్న ఫిర్యాదుపై కూల్చారని, అప్పుడు తాను లేనని కమిషనర్ చెప్పడంతో ఫిర్యాదు చేసింది ఎవరని తెలపాలని పట్టు బట్టారు. కౌన్సిల్ అనుమతి లేకుండా ఎలా కూల్చారని కమిషనర్ ను చైర్మన్ గట్టిగా తీవ్ర స్వరంతో నిలదీశారు. సుమారు అరగంట ఛాంబర్ లో కమిషనర్ ను ఘెరావ్ చేశారు. తర్వాత చైర్మన్ భార్గవ్ తో కలిసి కమిషనర్ కూల్చిన ఇంటిని పరిశీలించారు. సుమారు 50వేల రూపాయల నష్టం జరిగిందని సుందర్ నగర్ వాసులు కోరగా భార్గవ్ రూ.10 వేలు అందించారు, ప్రభుత్వం నుండి ఇల్లు మంజూరు చేయిస్తామని హామీ ఇవ్వడంతో సుందర్ నగర్ వాసులు ఆందోళన విరమించారు. ఎలాంటి అవాంచనీయ సంఘటనలు జరగకుండా మున్సిపల్ కార్యాలయం, సుందర్ నగర్ లో పోలీస్ బందోబస్తు నిర్వహించారు.

# రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం

## రైతు బాంధవుడు రేవంత్ రెడ్డి
## - హామీల అమలు కాంగ్రెస్ తోనే సాధ్యం
## - మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



రైతుల సంక్షేమమే కాంగ్రెస్ ప్రభుత్వ లక్ష్యం అని కాంగ్రెస్ మండల అధ్యక్షుడు సిరిగిరెడ్డి మల్లారెడ్డి అన్నారు. శనివారం నాడు ఆయన విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ ఎన్నికల ముందు వరంగల్ డిక్లరేషన్ ప్రకారం రాహుల్ గాంధీ సమక్షంలో ఇచ్చిన మాట తప్పకుండా నెరవేర్చి రైతు ప్రభుత్వమని నిరూపించుకున్నారు అని అన్నారు. గ్రామాల్లో రైతులు పండగ చేసుకుంటున్నారని మూడు విడతలుగా లక్ష రూపాయల నుండి రెండు లక్షల రూపాయల వరకు ఆగస్టు చివరి వరకు అందరికీ అందజేస్తుందని అన్నారు. గత ప్రభుత్వం రుణమాఫీ చేసినట్లు రైతులకు మెసేజ్ లు పంపించి బ్యాంకుల వద్దకు వెళితే రుణమాఫీ జరగలేదన్నారు. 31 వేల కోట్లతో 2 లక్షల రైతు రుణమాఫీ చేసి వ్యవసాయ రంగాన్ని బలోపేతం చేస్తున్నారని అన్నారు. ఈ సందర్భంగా ప్రభుత్వంలో భాగస్వాములైన మంత్రి కోమటిరెడ్డి వెంకటరెడ్డికి ఎమ్మెల్యే వేముల వీరేశంకు ధన్యవాదాలు తెలిపారు.

# కుమ్మాయిగూడెంలో అమ్మ మాట అంగన్వాడి బాట

నకిరేకల్ అక్షిత ప్రతినిధి



రామన్నపేట మండల పరిధిలో ఈనెల 15వ తేదీ నుండి 20 తేదీ లోపు అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా, శనివారం కుమ్మాయిగూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమాన్ని అంగన్వాడి టీచర్లు సత్యవతి, ప్రతిభ ఆధ్వర్యంలో ర్యాలీగా నిర్వహించి ప్రారంభించారు. ఈ సందర్భంగా అంగన్వాడి టీచర్లు మాట్లాడుతూ రెండున్నర సంవత్సరాల పైబడి ఐదు సంవత్సరాల లోపు ఉన్న పిల్లలను అంగన్వాడి కేంద్రంలో చేర్పించి అంగన్వాడి కేంద్రాన్ని బలోపేతం చేయాలని కోరారు.అంగన్వాడి కేంద్రంలో పిల్లలు ఆటపాటలతో ఆరోగ్యంగా ఉంటారని, అలాగే గర్భిణీ స్త్రీలకు, బాలింతలకు అందించే పోషక ఆహారాలతోబిడ్డ ఎదుగుదలకు తోడ్పడుతుందని అన్నారు. ఈ కార్యక్రమంలో అంగన్వాడీ టీచర్లు, ఆయాలు, పిల్లల తల్లులు, గ్రామస్తులు తదితరులు పాల్గొన్నారు.

# విద్యార్థులకు నోట్ బుక్స్ గ్లాసుల పంపిణీ

చేర్యాల,జులై 20 అక్షిత ప్రతినిధి

: చేర్యాల మండలం కొత్త దొమ్మాట గ్రామ యుపిఎస్ పాఠశాల విద్యార్థులకు శనివారం పాఠశాల ప్రధానోపాధ్యాయుల అధ్యక్షతన సమావేశం ఏర్పాటు చేయగా ఈ సమావేశానికి అమ్మ ఆదర్శ పాఠశాల అధ్యక్షురాలు చింతల మమత మరియు ముఖ్య అతిథి వంగర వేణుగోపాల్ సార్ హాజరైనారు.



ఈ పాఠశాలలో వేణుగోపాల్ సార్ గత 12 ఏళ్లుగా పనిచేసి ఈ మధ్యనే బదిలీపై వేరే చోటకు వెళ్లడం జరిగింది. ఈ పాఠశాలలో 12 ఏళ్లుగా పనిచేసిన వేణుగోపాల్ సార్ తన వంతు సహాయంగా గుర్తింపు ఉండాలనే, తన వంతు సహాయంగా పాఠశాలలోని 60 మంది విద్యార్థులకు నోటు పుస్తకాలను మరియు రాగి జావా తాగడానికి స్టీల్ గ్లాసులను పంపిణీ చేశారు. ఈ సందర్భంగా పాఠశాల హెచ్ఎం మరియు ఉపాధ్యాయులు, విద్యార్థుల తల్లిదండ్రులు అందరూ కలిసి వేణుగోపాల్ ఉపాధ్యాయుడికి కృతజ్ఞతలు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు మరియు ఉపాధ్యాయులు, విద్యార్థులు, తల్లిదండ్రులు, తదితరులు పాల్గొన్నారు.

# అంగన్వాడి కేంద్రంలో సామూహిక అక్షరాభ్యాసం



వేములపల్లి అక్షితన్యూస్:

తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం ప్రతిష్టాత్మకంగా నిర్వహిస్తున్న అమ్మమాట-అంగన్వాడీ బాట కార్యక్రమంలో భాగంగా శనివారం వేములపల్లి మండలం బుగ్గబావిగూడెం గ్రామంలోని అంగన్వాడి కేంద్రంలో చిన్నారులకు సామూహిక అక్షరాభ్యాసం చేయించారు. ఈ కార్యక్రమంలో ఐసిడిఎస్ దామరచర్ల ప్రాజెక్టు సీడీపీవో చంద్రకళ పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఏర్పాటుచేసిన అవగాహన సమావేశంలో ఆమె మాట్లాడుతూ గర్భిణీ బాలింతలు తీసుకోవాల్సిన పౌష్టికఆహారం , పాటించ వలిసిన జాగ్రత్తలను వివరించారు. ఈ కార్యక్రమంలో సూపర్ వైజర్ సునీత ఎఏన్ ఎం శైలజ , అంగన్వాడి టీచర్లు రోజా, పద్మ ,తల్లులు భవాని, చంద్రకళ, సౌజన్య, అనిత, లక్ష్మి, శివాని తదితరులు పాల్గొన్నారు.

# చేర్యాల మార్కెట్ కమిటీ చైర్పర్సన్‌గా నల్ల నాగుల శ్వేత...

జనగామ, అక్షిత ప్రతినిధి:

జనగామ నియోజకవర్గంలోని చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్‌పర్సన్ గా బచ్చన్నపేట మండలంలోని కట్కూర్‌గ్రామానికి చెందిన నల్లనాగుల శ్వేతవెంకటాచారినియమితులయ్యారు. రాష్ట్రవ్యవసాయ శాఖ ఏసీపీ, సెక్రటరీ ఎం.రఘునందన్‌రావు ఉత్తర్వులు జారీ చేశారు. అలాగే వైస్ చైర్మన్‌గా కామిడి జీవన్ రెడ్డి, మెంబర్లుగా ఇర్రి రాంరెడ్డి,ఆసర్ల అంజయ్య, అర్జుల పోషిరెడ్డి, వంగ కృష్ణారెడ్డి, భేతి శ్రీనివాస్, ధరావత్ లక్ష్మి, సింగారపుకుమార్, చల్ల అండాలు, బండారి కనుకయ్య, బైరగోని భానుప్రకాష్, పాల లక్ష్మినారాయణ, తడకలింగమూర్తి నియమితులయ్యారు. ఈ సందర్భంగా చైర్మన్ శ్వేత మాట్లాడుతూ తనకు పదవి రావడానికి కృషి చేసిన తెలంగాణ ఉద్యమకారులు, మాజీ నర్మట జెడ్పిటిసి, మాజీ ఎమ్మెల్యే, జనగామ నియోజకవర్గ ఇన్చార్జి కొమ్మూరి ప్రతాప్ రెడ్డి గారికి... ప్రత్యేక కృతజ్ఞతలు తెలిపారు. నల్ల నాగుల వెంకటాచారి మాట్లాడుతూ...మాపై నమ్మకం ఉంచి చేర్యాల వ్యవసాయ మార్కెట్ కమిటీ చైర్మన్గా నియమించిన కొమ్మూరి ప్రతాప్ రెడ్డికి, జిల్లా మంత్రివర్యులు కొండా సురేఖ గారికి, దానసరి అనసూయ( సీతక్క) గార్లకు హృదయపూర్వక నమస్కారాలు తెలియజేస్తూ...కాంగ్రెస్ పార్టీ ఇచ్చిన ప్రతీ కార్యక్రమాన్ని విజయవంతం చేస్తానని, రైతుల విషయంలో ఎలాంటి ఇబ్బందులు కలవకుండా పూర్తి సహాయ సహకారాలు అందిస్తానని..రైతులు పండించిన పంటలు ప్రతి రైతు వ్యవసాయ మార్కెట్ లో... అమ్ముకోవాలని, తెచ్చిన ధాన్యానికి ప్రభుత్వం ఇచ్చిన మద్దతు ధరను రైతులకు అందేలాగా చూస్తానన్నారు.




# గోవిందా నామస్మరణలతో మార్మోగిన లింబాద్రిగుట్ట

## దైవదర్శనం కోసం భారీ వర్షంలో బారులు తీరిన భక్తులు
## సుదర్శన నరసింహ హోమము నిర్వహించిన ఆలయ ధర్మకర్త నంబి పార్థ సారథి





బాల్కొండ, అక్షితప్రతినిధి :



దక్షిణ భారతదేశంలోనే ప్రముఖ పుణ్యక్షేత్రం అయిన లక్ష్మీ నరసింహస్వామి స్వయంభువుగా వెలసిన లింబాద్రిగుట్టపై శనివారం నాడు భక్తులతో కిటకిటలాడింది.గోవిందా నామస్మరణలతో లింబాద్రిగుట్ట మార్మోగింది.ఈ ఆలయం నిజామాబాద్ జిల్లా భీంగల్ మండల కేంద్రం నుండి నాలుగు కిలోమీటర్ల దూరంలో ఉంది. ఇక్కడ ప్రతి సంవత్సరం కార్తీక మాసంలో స్వామివారి కళ్యాణం, బ్రహ్మోత్సవాలు ఘనంగా నిర్వహిస్తారు.ఈ ఉత్సవాలకు వేరే రాష్టాలా నుండి భక్తులు దర్శనానికి వస్తారు.శనివారం నాడు లింబాద్రిగుట్ట పై రద్దీ పెరిగింది. భక్తులు భారీ వర్షం ను సైతం లెక్కచేయకుండా దైవదర్శనం కోసం క్యూ లైన్లో ఉదయం నుండి బారులు తీరారు.భక్తుల సౌకర్యం కోసం ఆలయ అర్చకులు అన్ని ఏర్పాట్లు చేశారు.గర్భగుడిలో ఉన్న లక్ష్మీ నరసింహస్వామి కి ప్రత్యేక అలంకరణ చేశారు.భక్తులు దర్శనం చేసుకొని అనంతరం అన్నదాన కమిటీ ఆధ్వర్యంలో ఏర్పాటు చేసిన అన్నదానం కార్యక్రమంలో పాల్గొన్నారు. శనివారం నాడు లింబాద్రిగుట్ట పై కళ్యాణ మండపంలో నింబాద్రి లక్ష్మీ నరసింహస్వామి వారి ప్రీతి కొరకు మన్యుసూక్త సహిత సుదర్శన నృసింహ హోమము ను ఆలయ ధర్మకర్త నంబి పార్థసారథి నిర్వహించారు. ఈ హోమము నిర్వహించడం వలన శతృపిడ పరిహారం,గ్రహ సంబంధమైన ఇబ్బందులు పోతాయని, అలాగే సంకల్పిత కార్యసిద్ధి కొరకు భక్తులు ఈ హోమ కార్యక్రమంలో ప్రతి ఒక్కరూ పాల్గొని స్వామివారి మోక్షం పొందాలని ఆయన తెలిపారు.





www.aakshitha.com
People's voice
అక్షిత
జాతీయ దినపత్రిక
AKSHITHA NATIONAL DAILY
www.aakshitha.com
సినిమా
CINEMA



# ప్రభాస్‌తో అను రాఘవపూడి జత

టాలీవుడ్‌లో ప్రస్తుతం బిజీగా ఉన్న హీరో అంటే పాన్ ఇండియా స్టార్ ప్రభాస్ అని చెప్పక తప్పదు. ఏడాదికి రెండు సినిమాలను విడుదల చేస్తున్నాడు ఈ స్టార్ హీరో. ప్రస్తుతం ప్రభాస్ చేతిలో సలార్ 2తో పాటు కల్కి పార్ట్, రాజా సాబ్, స్పిరిట్ చిత్రాలు ఉన్నాయి. ఈ సినిమాలు షూటింగ్ కంప్లీట్ చేయడానికి కనీసం ఇంకో సంవత్సరం అయిన పడుతుంది. అయితే ఈ సినిమాలతో పాటు ప్రభాస్ మరో టాలీవుడ్ దర్శకుడికి ఒకే చెప్పిన విషయం తెలిసిందే, పడి పడి లేచే మనసు, సీతారామం, అందాల రాక్షసి చిత్రాల ఫేమ్ హను రాఘవపూడితో 'ఫౌజీ' అనే మూవీ ఒకే చేశాడు ప్రభాస్. ఈ సినిమా ప్రస్తుతం పోస్ట్ ప్రోడక్షన్ పనుల్లో బిజీగా ఉండగా.. ఈ సినిమా అక్టోబర్ చివరి వారంలో లేదా, నవంబర్‌లో షూటింగ్ మొదలు పెట్టనున్నట్లు తెలుస్తుంది. యానిమల్ దర్శకుడు సందీప్ రెడ్డి వంగా ప్రభాస్ కాంబోలో వస్తున్న చిత్రం 'స్పిరిట్'. ఈ సినిమాను మొదట 2024 చివరిలో షూటింగ్ ప్రారభించనున్నట్లు చిత్ర దర్శకుడు ప్రకటించాడు. అయితే 'స్పిరిట్' ప్రీ ప్రొడక్షన్ పనులకు మరింత సమయం పడుతుందని తెలుస్తుంది. దీంతో ఈ ప్రాజెక్ట్ ఆలస్యం అవుతుండడంతో ఆ స్థానంలో ఫౌజీ' సెట్స్‌పైకి వెళ్లనున్నట్లు తెలుస్తోంది.ప్రతిష్టాత్మక మైత్రీమూవీమేకర్స్ నిర్మించనున్న ఈ సినిమాకు 'ఫౌజీ' అనే టైటిల్ అనుకుంటునట్టు తెలుస్తున్నది. ఫౌజీ అంటే సైనికుడు అని అర్థం. ఈ సినిమాలో ప్రభాస్ సైనికుడిగా కనిపించనున్నారట. అందుకే ఈ టైటిల్ బావుంటుందని బృందం భావిస్తున్నది. స్వాతంత్యాన్రికి పూర్వం జరిగే కథతో దర్శకుడు అను రాఘవపూడి ఈ సినిమాను తెరకెక్కించనున్నారట. బ్రిటీష్‌వారి సైనికుడిగా ఇందులో ప్రభాస్ కనిపించనున్నారట. ఇందులో కథానాయికగా మృణాళ్‌ఠాకూర్ ఖరారైనట్టు వార్తలు వస్తున్నాయి. విశాల్ చంద్రశేఖర్ ఈ సినిమాకు బాణీలు సమకూరుస్తున్నారు.



# నాని, శ్రీకాంత్ ఓదెల కాంబో

## హీరోయిన్ జాన్వీ కపూర్ అంటూ వార్తలు

'దసరా' సినిమా కాంబోలో మరో సినిమా రాబోతున్న సంగతి తెలిసిందే. నాని, శ్రీకాంత్ ఓదెల కలిసి మరో సినిమా చేయబోతున్నారు.

ఇందులో కథానాయికగా జాన్వీ కపూర్‌ని ఎంచుకొన్నట్టు వార్తలొస్తున్నాయి. చిత్రబృందం అధికారికంగా ఈ విషయంపై ఇంకా స్పందించకపోయినా జాన్వీ ఎంట్రీ దాదాపు ఖాయమేనని తెలుస్తోంది. జాన్వీకి మంచి క్రేజ్ ఉంది. తెలుగులో రెండు భారీ చిత్రాల్లో అవకాశం అందుకుంది. అయితే ఇప్పటికీ ఏదీ ప్రేక్షకుల ముందుకు రాలేదు.ప్రస్తుతం 'దేవర' షూటింగ్ తుది దశలో ఉంది. రామ్ చరణ్-బుచ్చిబాబు కాంబోలో రూపుదిద్దుకొంటున్న సినిమాలోనూ ఆమె కథానాయిక. 'పుష్ప 2'లో ఐటెమ్ సాంగ్ కోసం జాన్వీ పేరు తెరపైకి వచ్చింది. అయితే ఇప్పుడు నాని అభిమానులు మరో చర్చ లేవనెత్తారు. నాని పక్కన జాన్వీ ఏమిటన్నది నేచురల్‌స్టార్ ఫ్యాన్స్ ప్రశ్న. 'నాని అన్నా.. నీకు జాన్వీ సెట్ కాదు..' అంటూ కొంతమంది ఫ్యాన్స్ సోషల్ మీడియా వేదికగా సలమాలు ఇస్తున్నారు. జాన్వీ అక్కలా ఉంటుందని కొంతమంది సెటైర్లు విసురుతున్నారు. 'దసరాలో కీర్తి సురేష్‌తో నీ జోడీ బాగుంది కదా, తననే తీసుకోండి' అంటున్నారు. 'హాయ్ నాన్న'లో మృణాల్ విషయంలో తప్పు చేశాడన్నది నాని అభిమానుల వాదన. ఆ సినిమాలో మృణాల్‌తో నాని కెమిస్టీ మిస్ మ్యాచ్ అయ్యిందని, నాని పక్కన మృణాల్ వయసు ముదిరిన పిల్లలా కనిపించిందన్న కామెంట్లు వినిపించాయి. జాన్వీ విషయంలోనూ అదే జరుగుతుందన్నది అభిమానులు బెంగపడుతున్నారు.



# డార్లింగ్ కోసం ప్రియదర్శి పాట్లు

ఓవైపు హాస్య నటుడిగా సినీప్రియుల్ని నవ్విస్తూనే.. 'మల్లేశం', 'బలగం' వంటి విజయవంతమైన సినిమాలతో హీరోగానూ సత్తా చాటారు ప్రియదర్శి. ఇప్పుడాయన.. నభా నటేశ్‌కు జోడీగా నటించిన చిత్రమే డార్లింగ్. అశ్విన్ రామ్ తెరకెక్కించిన ఈ సినిమా విడుదలకు ముందే పాటలు, టీజర్, ట్రైలర్లతో అందరి దృష్టినీ ఆకర్షించింది. రాఘవ (ప్రియదర్శి) ఓ ట్రావెల్ ఏజెన్సీలో ఏజెంట్. అందమైన అమ్మాయిని పెళ్లి చేసుకుని.. ఆమెతో కలిసి పారిస్‌కు హనీమూన్‌కు వెళ్లాలన్నది తన చిరకాల కోరిక. ఈ క్రమంలో తండ్రి (మురళీధర్ గౌడ్) చూసిన సైకాలజిస్ట్ నందిని (అనన్య నాగళ్ల)తో కలిసి ఏడడుగులు వేయడానికి సిద్ధపడతాడు. కానీ, ఆమె ఆఖరి నిమిషంలో ప్రేమించిన వాడితో వెళ్లిపోవడంతో.. ఆ పెళ్లి పీటలపైనే ఆగిపోతుంది. దీంతో జీవితంపై విరక్తి చెందిన రాఘవ ఆత్మహత్య చేసుకోవడానికి సిద్ధపడతాడు. సరిగ్గా అప్పుడే ఆనంది (నభా నటేష్) అతని జీవితంలోకి ప్రవేశిస్తుంది.





# రాజ్‌తరుణ్ కొత్త సినిమా పురుషోత్తముడు

ఒక వైపు లావణ్య వివాదం నడుస్తుంటే.. మరోవైపు తన సినిమాలను టాలీవుడ్ యువ నటుడు రాజ్ తరుణ్‌చకచకా పూర్తి చేస్తున్నాడు. ఇప్పటికే భలే ఉన్నాడే సినిమాతో బిజీగా ఉన్న ఈ కుర్ర హీరో మరో సినిమాను విడుదలకు రెడీ చేశాడు. రాజ్‌తరుణ్ కథానాయకుడిగా నటిస్తున్న తాజా చిత్రం 'పురుషోత్తముడు'. ఈ సినిమాకు రామ్ భీమన దర్శకత్వం వహిస్తుండగా.. శ్రీదేవి ప్రొడక్షన్స్ బ్యానర్ పై రమేష్ తేజావత్, ప్రకాష్ తేజావత్ నిర్మిస్తున్నారు. ఈ సినిమా జూలై 26న ప్రేక్షకుల ముందుకు రానుంది. ఈ సందర్భంగా మూవీ నుంచి ట్రైలర్‌ను విడుదల చేశారు మేకర్స్. ఒక గ్రామం కోసం.. అందులో ఉన్న ప్రజల కోసం డబ్బున్న ఒక కుర్రాడు.. తన అంతస్తును, హోదాను పక్కనపెట్టి ఏం చేశాడు అనేది ఈ సినిమా స్టోరీ అని తెలుస్తుంది. చూస్తుంటే మహేశ్ బాబు శ్రీమంతుడు వైబ్‌లు వస్తున్న కొత్తగా ఉంది. ఇక విలేజ్ బ్యాక్‌డ్రాప్‌లో వస్తున్న ఈ సినిమా టీజర్ ప్రస్తుతం ప్రేక్షకులను ఆకట్టుకుంటుంది. ఈ చిత్రంలో హాసిని సుధీర్ కథానాయికగా నటిస్తుండగా.. మురళీశర్మ, కౌసల్య, ప్రకాష్‌రాజ్, రమ్యకృష్ణ తదితరులు నటిస్తున్న ఈ చిత్రానికి కెమెరా: పీజీ విందా, సంగీతం: గోపీ సుందర్, రచన-దర్శకత్వం: రామ్ భీమన.

# నితిన్ రాబిన్ హుడ్‌లో రాజేంద్రప్రసాద్

టాలీవుడ్ యాక్టర్ నితిన్ నటిస్తోన్న సినిమాల్లో ఒకటి రాబిన్‌హుడ్. వెంకీ కుడుముల దర్శకత్వం వహిస్తున్న ఈ చిత్రంలో శ్రీలీల ఫీ మేల్ లీడ్ రోల్‌లో నటిస్తోంది. లేడీ బాస్ శ్రీలీల స్టైలిష్ అవతార్‌లో హ్యాండ్ బ్యాగ్ వేసుకుని విమానంలో నుంచి దిగుతున్న స్టిల్ నెట్టింట వైరల్ అవుతోంది. ఈ మూవీలో నటకిరిటీ రాజేంద్రప్రసాద్ కీలక పాత్రలో నటిస్తున్న విషయం తెలిసిందే. తాజాగా నటకిరీటికి పుట్టినరోజు శుభాకాంక్షలు తెలియజేస్తూ.. ఆయన లుక్ షేర్ చేశారు. ఇందులో ఏజెంట్ జాన్ స్నోగా కనిపించబోతున్నట్టు తెలియజేస్తూ రిలీజ్ చేసిన స్టైలిష్ లుక్ నెట్టింట వైరల్ అవుతోంది. ఇప్పటికే డబ్బు చాలా చెడ్డది.. రూపాయి రూపాయి నువ్వేం చేస్తావే అంటే అన్నదమ్ములు, అక్కాచె÷-లలెళ్ల మధ్య చిచ్చు పెడతానంటది. అన్నట్టే చేసింది.. దేశమంత కుటుంబం నాది. ఆస్తులున్నోళ్లంతా నా అన్నదమ్ముళ్లు. ఆభరణాలు వేసుకున్నోళ్లంతా నా అక్కాచె÷-లలెళ్లు. అవసరం కొద్దీ వాళ్ల జేబుల్లో చేతులు పెడితే ఫ్యామిలీ మెంబర్ అని కూడా చూడకుండా నా మీద కేసులు పెడుతున్నారు.. అంటూ గ్లింప్స్ వీడియోలో నితిన్ చెప్పే డైలాగ్స్ సినిమాపై క్యూరియాసిటీ పెంచుతున్నాయి. ఈ మూవీలో నితిన్ దొంగగా సరికొత్త అవతారంలో కనిపించబోతుండగా వెన్నెల కిశోర్ కీ రోల్‌లో నటిస్తున్నారు. ఈ మూవీని మైత్రీ మూవీ మేకర్స్ బ్యానర్‌పై నవీన్ యేర్నేని, రవి శంకర్ నిర్మి?స్తున్నారు. జీవీ ప్రకాశ్ కుమార్ మ్యూజిక్, బ్యాక్‌గ్రౌండ్ స్కోర్ అందిస్తున్నాడు.



# స్వర్ణగిరీశునికి సువర్ణ కుంభ తీర్థం



యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :

వెంకటేశునికి వసంతోత్సవ సేవ అభిషేకాలు
మాడవీధులలో పలు రకాల పూలదండలతో తోమాల సేవ
వేయి నామాలు పఠిస్తూ స్వర్ణగిరిశునికి సహస్రనామార్చన

యాదాద్రి తిరుమల స్వర్ణగిరి క్షేత్రంలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి శనివారం రోజు ఉదయం తెల్లవారుజామున 5 గంటలకు ఆలయ అర్చకులు సుప్రభాత సేవ నిర్వహించారు. అనంతరం లక్ష్మీ అమ్మవారు కొలువై ఉన్న గో ప్పష్ట దర్శనాన్ని భక్తులకు కల్పించారు. ఉదయం 6 గంటలకు స్వామివారికి అర్చకుల వేదమంత్రాలతో సువర్ణ కుంభ తీర్థ కార్యక్రమాన్ని నిర్వహించారు. అనంతరం స్వామి వారికి మాడవీధుల ప్రదక్షణతో మేల తాళాలతో , మంగళ వాయిద్యాల నడుమ పలు రకాల పూలదండలతో తోమాల సేవను నిర్వహించారు. 7 గంటలకు స్వామివారికి వేయి నామాలను పఠిస్తూ సహస్రనామార్చన గావించారు. స్వామివారికి ప్రతి శనివారం జరిగే ఆర్జిత సేవలో భాగంగా స్వామివారికి వసంతోత్సవ సేవను (ఉత్సావ మూర్తులకు) అభిషేకాలు చేశారు. నిత్య కళ్యాణం పచ్చ తోరణంలో భాగంగా శనివారం రోజు ఆలయ ప్రధాన అర్చకులు దిట్టకవి శ్రవణాచార్యులు దివ్యకరములచే స్వర్ణగిరీశునికి నిత్య కళ్యాణ మండపంలో వేద పండితుల మంత్రోత్సవాల నడుమ అంగరంగ వైభవముగా స్వామి వారి కళ్యాణాన్ని నిర్వహించారు. స్వర్ణగిరి క్షేత్రంలో నిత్య అన్నదాన ప్రసాద వితరణ కార్యక్రమంలో సుమారు 3 వేల మందికి పైగా భక్తులు స్వామి వారి అన్నప్రసాదాన్ని స్వీకరించారు. సాయంత్రం శ్రీ వెంకటేశ్వర స్వామి వారికి మాడవీధులలో తిరువీధి ఉత్సవ సేవను నిర్వహించారు. అనంతరం స్వామివారికి సాయంత్రం 5 గంటల 30 నిమిషాల నుండి 6 గంటల 30 నిమిషాల వరకు స్వామివారికి సహస్ర దీపాలంకరణ సేవను ఆలయ అర్చకులు భక్తులచే నిర్వహించినట్లు ఆలయ ధర్మకర్త మానేపల్లి రామారావు , చైర్మన్లు మానేపల్లి గోపికృష్ణ మురళీకృష్ణలు తెలియజేశారు.

# బాధిత కుటుంబానికి నిత్యవసర సరుకులు అందించిన చిర్ర వేణు



రాయపర్తి అక్షిత ప్రతినిధి

ఇటీవల అనారోగ్యంతో మరణించిన మైలారం గ్రామానికి చెందిన ఓరుగంటి సారయ్య కుటుంబాన్ని చిర్ర వేణు పరామర్శించి 25 కేజీల బియ్యం, నూనె నిత్యవసర సరుకులు అందించారు. ఈ కార్యక్రమంలో కాంగ్రెస్ పార్టీ గ్రామ అధ్యక్షులు ఐరెడ్డి ఎల్లారెడ్డి ముఖ్య నాయకులు దూరిశెట్టి రాజు, సంధి మహేందర్ రెడ్డి, బొమ్మినేని గౌతమ్ రెడ్డి, చిర్ర వినయ్, గుంజల శ్రీకాంత్ తదితరులు పాల్గొన్నారు.

# టీజేఎస్ ప్రొఫెసర్ కోదండరాం ను కలిసిన తెలంగాణ ఉద్యమకారులు..

మేడ్చల్, అక్షిత బ్యూరో : జులై 20

శనివారం.తెలంగాణ ఉద్యమ ప్రారంభం నుండి అలు పెరుగని పోరాటం అసమయంలో ఆస్తులను కోల్పోయి.జైలు జీవితం గడుపుతూ కుటుంబాలు రోడ్డున పడ్డాయి.రెక్కాడితేనే ఇల్లు గడిచే ఆ పరిస్థితిలో ఉద్యమానికి సమయం పూర్తిగా కేటాయించేది పోరాటం చేసిన ఉద్యమకారులను తెలంగాణ రాష్ట్ర ప్రభుత్వం గుర్తించాలని సోమవారం మేడ్చల్ మల్కాజ్గిరి కలెక్టర్ కార్యాలయంలో కలెక్టర్ కు జూలై 8 7 20 24 రోజున.వినతి పత్రం అందజేశారు..శనివారం జులై 20 టి జె ఎస్ పార్టీ ఆఫీస్ మో ఇంజ మార్కెట్ దగ్గర ఆయన కార్యాలయంలో ప్రొఫెసర్ కోదండరామ్.ను.మర్యాదపూర్వకంగా. కలిసి ఉద్యమకారులు.కు ఎన్నికల్లో ఇచ్చిన కాంగ్రెస్ పార్టీ నేడు హామీలు అమలయేల రాష్ట్ర ప్రభుత్వానికి దృష్టి కితీసుకెళ్లాలని ఉద్యమకారులు కోరారు. అనంతరం ఆయన చేతికి వినతి పత్రం అందజేశారు. అనంతరం ఆయన సమస్యలన్నీ విని సానుకూలంగా స్పందించి త్వరలోనే నేను రాష్ట్ర ప్రభుత్వం దృష్టికి తీసుకెళ్లి పరిష్కారమే విధంగా. తెలియజేస్తానని.అన్నారు.కుత్బుల్లాపూర్ ఉద్యమకారులు తెలిపారు. ఈ కార్యక్రమంలో తెలంగాణ ఉద్యమకారుల వేదిక ముద్దిరెడ్డి అశోక్ రెడ్డి ఎస్ నర్సింహులు బి కృష్ణారెడ్డి నాగిరెడ్డి గౌస్ పాషా సలీం జి మధుసూదన్ రామ్ రెడ్డి వి రవీందర్ గుప్తా యాదగిరి జి శ్రీనివాస్ రామస్వామి అధిక సంఖ్యలో.ఉద్యమకారులు.పాల్గొన్నారు..




# అమలు కాని హామీలపై, స్థానిక సమస్యలపై ప్రజల తరపున పోరాటం చేద్దాం...

## బీజేపీ రాష్ట్ర కార్యవర్గ సభ్యులు, శేరిలింగంపల్లి అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్

శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...



శనివారం రోజు చందానగర్ డివిజన్ క్రిస్టల్ గార్డెన్స్ లో నిర్వహించిన రంగారెడ్డి(అర్బన్) జిల్లా కార్యవర్గ సమావేశం మరియు శేరిలింగంపల్లి నియోజకవర్గ కృతజ్ఞత సభలో చేవెళ్ల పార్లమెంట్ సభ్యులు కొండా విశ్వేశ్వర్ రెడ్డి,జిల్లా అధ్యక్షులు సామా రంగారెడ్డి మరియు కంటెస్టెంట్ ఎమ్మెల్యే అసెంబ్లీ ఇంఛార్జి రవికుమార్ యాదవ్, అసెంబ్లీ కన్వీనర్ రాఘవేంద్రరావు, కో కన్వీనర్ మణి భూషణ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు రవీందర్రావు, శ్రీనివాస్ రెడ్డి,భాస్కర్ రెడ్డి ,నరేష్ ,నరేందర్ రెడ్డి , ప్రేమ్ మహేందర్ రెడ్డి , రవీందర్ గౌడ్ , పవన్ సీనియర్ నాయకులు అశోక్ , నాగులు గౌడ్ ,వసంత్ యాదవ్ రామరాజు , అరుణ్ నవతారెడ్డి , వినయ, పద్మ డివిజన్ అధ్యక్షుల ఆధ్వర్యంలో ఈ కార్యక్రమం ఏర్పాటు చేయడం జరిగింది .ఈ సమావేశంలో ముందుగా భారతీయ జనతా పార్టీ జెండాను ఆవిష్కరించి ముఖ్య నాయకుల చేత జ్యోతి ప్రజ్వలన గావించిన అనంతరం రంగారెడ్డి జిల్లా అధ్యక్షుల వారి సమక్షంలో పలు తీర్మానాలను, ఆమోదించి భారతీయ జనతా పార్టీకి చెందిన సీనియర్ నాయకులతో తీర్మానాలను బలపరిపింపజేసి తరువాత పార్టీ తీసుకోవాల్సిన భవిష్యత్ కార్యాచరణ గురించి కార్యకర్తలను ఉపన్యాసించారు. శేరిలింగంపల్లి నియోజకవర్గ కృతజ్ఞత సభలో కొండా విశ్వేశ్వర్ రెడ్డి మాట్లాడుతూ, భారతదేశ ఖ్యాతిని పెంపొందించడానికి మోడీ నిరంతరం కృషి చేస్తున్నారని వారి శ్రమ,పట్టుదల వలనే ఎన్నో సాధ్యం కానీ గొప్ప గొప్ప పనులు సుసాధ్యం అయ్యాయని కొనియాడుతూ నన్ను భారీ మెజార్టీతో గెలిపించిన శేరిలింగంపల్లి ప్రజలకు, నాయకులకు, కార్యకర్తలకు సభాముఖంగా కృతజ్ఞతలు తెలియజేస్తున్నానని తెలిపారు.సభను ఉద్దేశించి రవికుమార్ యాదవ్ మాట్లాడుతూ ఈరోజు మనము ఈ కార్యవర్గ సమావేశంలో ప్రవేశపెట్టిన తీర్మానాలలో ముఖ్యమైనవి 1, రాజకీయ తీర్మానం 2,జిహెచ్ఎంసి సమస్యలపై తీర్మాన%శీ% 3,ఇందిరమ్మ ఇండ్లపై తీర్మానం 4,రేషన్ కార్డులు,5,మహిళా తీర్మానం ,సంతాప సభలు 6,మండల కార్యవర్గ సమావేశాలు ఎలా జరుపుకోవాలో పలు విషయాలపై చర్చించుకుని ఎప్పటికప్పుడు సమస్యలపై ప్రజా పోరాటం చేస్తామని తెలుపుతూ రానున్న జిహెచ్ఎంసి ఎన్నికలలో భారతీయ జనతా పార్టీ గెలవాలంటే నాయకుల మధ్య, కార్యకర్తల మధ్య సమన్వయ లోపం లేకుండా ఈర్ష బేదాలకు పోకుండా అందరూ కలిసికట్టుగా పని చేసినట్లయితే నూటికి నూరు శాతం విజయం సాధిస్తామని తెలుపుతూ శేరిలింగంపల్లి నియోజకవర్గం లో కొండా విశ్వేశ్వర్ రెడ్డి అత్యధిక మెజార్టీ రావడానికి కృషిచేసిన ప్రతి ఒక్కరికి హృదయపూర్వక ధన్యవాదాలు తెలియజేశారు. ఈ కార్యక్రమంలో రంగారెడ్డి జిల్లా కార్యవర్గ సభ్యులు శేరిలింగంపల్లి నియోజకవర్గ ముఖ్య నాయకులు, మహిళా మోర్చా యువ మోర్చా డివిజన్లో వారి అధ్యక్షులు, బూత్ అధ్యక్షులు మొదలగు వారు పాల్గొన్నారు.

# సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలి





యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :

సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, గర్భిణీ స్త్రీల సేవల పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని జిల్లా కలెక్టర్ హనుమంత్ కే.జండగే వైద్యాధికారులకు సూచించారు. శనివారం నాడు బీబీనగర్ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. సిబ్బంది హాజరు రిజిస్టర్ పరిశీలించారు. కార్యాలయ విధులకు గైరు హాజరైన సీనియర్ అసిస్టెంట్ పట్ల చర్యలు తీసుకోవాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. వైద్య సిబ్బంది కచ్చితంగా సమయపాలన పాటించాలని ఆదేశించారు. ఆసుపత్రిలోని డ్రగ్ స్టోర్ ను, మందుల వివరాలను, రిజిస్టర్లను తనిఖీ చేశారు. సీజనల్ వ్యాధుల పట్ల అప్రమత్తంగా ఉండాలని, అందుకు అవసరమైన అన్ని మందులతో సిద్ధంగా ఉండాలని సూచించారు. జ్వరాలు వచ్చిన వారి పట్ల ప్రత్యేకమైన చర్యలు తీసుకోవాలని, ఆశ, ఏఎన్ఎం సిబ్బంది తరచూ సందర్శించి వారి వైద్యం అందించాలని, గర్భిణీ స్త్రీల సేవలను పెంచుకోవాలని, వారి హెల్త్ డాటా పట్ల ప్రత్యేక శ్రద్ధ తీసుకోవాలని, మాతా శిశు ఆరోగ్యం ముఖ్యమని సూచించారు. ఆసుపత్రి పరిసరాలను పరిశుభ్రంగా ఉంచాలని, నీరు నిల్వ ఉండకుండా చూడాలని, ప్రతి శు క్రవారం డ్రై డే పాటించాలని, దోమలు వ్యాప్తి చెందకుండా తగిన చర్యలు చేపట్టాలని సూచించారు. ప్రాథమిక ఆరోగ్య కేంద్రం నూతన భవనం 70 శాతం పూర్తి అయినందున మిగతా పనులను వెంటనే పూర్తి చేయించి ప్రజలకు అందుబాటులోకి తేవాలని జిల్లా వైద్యాధికారికి సూచించారు. వెంట జిల్లా వైద్య ఆరోగ్య అధికారి డాక్టర్ పాపారావు, ప్రాథమిక ఆరోగ్య కేంద్రం డాక్టర్ మౌనిక ఉన్నారు.

# డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దాలి

## జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్

మునుగోడు ,అక్షిత ప్రతినిధి:

డ్రగ్స్ రహిత జిల్లాగా తీర్చిదిద్దడం కోసం పోలీస్ శాఖ అహర్నిశలు కృషి చేస్తుందని జిల్లా ఎస్పీ శరత్ చంద్ర పవర్ అన్నారు శనివారం స్థానిక మునుగోడు పోలీస్ స్టేషన్ లో డ్రగ్స్ అలవాటు పడిన 35 మంది యువకులను పోలీస్ శాఖ వారిచే కౌన్సెలింగ్ కౌన్సిలింగ్ ఇప్పించామని పత్రిక విలేకరుల సమావేశంలో తెలియజేశారు హైదరాబాద్ దూల్ పేట ప్రాంతాల నుండి గంజాయి డ్రగ్స్ ఇతర ప్రాంతాల వారు యువకులను ఆకట్టుకుని వారి భవిష్యత్తు నాశనం చేస్తున్నారని అన్నారు తల్లిదండ్రులు పిల్లలను ఎప్పటికప్పుడు కంటికి రెప్పలా కాపాడుకోవాల్సిన బాధ్యత వారిపై ఉందని సూచించారు కొంతమంది యువకులను శాంపిల్స్ చెక్ చేయగా పాజిటివ్ రావడంతో వారిపై కేసులు నమోదు చేసినట్టుగా తెలిపారుఇట్టి గంజాయిని కేసును ఛేదించిన నల్లగొండ డియస్పి కె.శివరాం రెడ్డి పర్యవేక్షణలో చండూర్ సి.ఐ ఎ. వెంకటయ్య ఆధ్వర్యంలో,మునుగోడు యస్.ఐ సిహెచ్ వెంకటేశ్వర్లు, వారి సిబ్బంది రమేశ్, నర్సింహా, వెంకన్న, నాగేశ్వర రావు, ఆంజనేయులు, జానీ, మోహన్ తదితరులు పాల్గొన్నారు.






# నూతన మార్కెట్ కమిటీ డైరెక్టర్‌కు సన్మానం



చేర్యాల,జులై 20 అక్షిత ప్రతినిధి:

జనగామ డిసిసి అధ్యక్షులు కొమ్మూరి ప్రతాపరెడ్డి ఆశీస్సులతో శనివారం చేర్యాల మార్కెట్ కమిటీ డైరెక్టర్గా నియమితులైన బండారి కనకయ్యను రాంపూర్ గ్రామ కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఘనంగా సన్మానించడం జరిగినది. ఈ కార్యక్రమంలో మాజీ సర్పంచ్ రంగు శివశంకర్ గౌడ్, గ్రామ శాఖ అధ్యక్షులు రంగు తిరుపతి గౌడ్, శవెళ్ల చిన్న రాజయ్య, బండారు చంద్రయ్య, రంగు సుభాష్, రంగు రాజు, బంగారం ఆంజనేయులు, దొడ్డి సిద్దయ్య, చిట్టి రవీందర్, బండ కనకయ్య, బండ బాలకృష్ణ, బండారి రాజయ్య, మరియు కార్యకర్తలు తదితరులు పాల్గొన్నారు.

# ఘనంగా బూడిద బిక్షమయ గౌడ్ పుట్టినరోజు వేడుకలు.

యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :

ఆలేరు మాజీ శాసనసభ్యులు బూడిద బిక్షమయ్య గౌడ్ పుట్టినరోజు సంధర్భంగా వారిని అలేరులోని ప్రకాష్ గర్డెన్స్లో వారు నిర్వహించిన పుట్టినరోజు వేడుకల్లో భువనగిరి బి.అర్.ఎస్ మండల పార్టీ అధ్యక్షుడు జనగాం పాండు, వలిగొండ మాజీ %ఓజూ్ఎ% మొగుళ్ళ శ్రీనివాస్, వలిగొండ మాజీ ఎంపీటీసీ పల్సం రమేష్, బి.అర్.ఎస్ జిల్లా నాయకులు డాఎ. ర్యాకల




శ్రీనివాస్, మాధ శంకర్ గౌడ్, లింగరాజ్పల్లి మాజీ సర్పంచ్ బొడ్డుపల్లి కృష్ణ తదితర నాయకులు కార్యక్రమంలో పాల్గొని వారికి శాలువాలతో సన్మానాలు చేసి వారికి పుట్టినరోజు శుభాకాంక్షలు ఘనంగా తెలియజేశారు.



Edited, Printed, Published & Owned by Mathangi Guruvaiah, and Printed at Spoorthi Publications, H.No.7-1059/1, Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana, and Published at H.No.7-1059/1,Bangarugadda, Miryalaguda, Nalgonda District - Telangana. Editor : Mathangi Guruvaiah, Email : akshithadaily@gmail.com, Cell: 9000556444 RNI NO.APTEL/2011/37073

## అక్రమ నిర్మాణాల తొలగింపు....



వార్త 8లో




www.aakshitha.com

People's voice

# అక్షిత

జాతీయ దినపత్రిక

AKSHITHA NATIONAL DAILY

## తెలంగాణ దిక్సూచి

ఆదివారం, 21 జులై 2024 | పేజీలు : 8


# ధరణి సహాయ కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్

ఖమ్మం /అక్షిత బ్యూరో :

ఖమ్మం జిల్లాలోని రైతులకు ఇబ్బంది లేకుండా ధరణి సంబంధిత సమస్యల పరిష్కారం కోసం ధరణి సహాయ కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు.కలెక్టరేట్ లో ఏర్పాటు చేసిన ధరణి సహాయ కేంద్రమును శనివారం కలెక్టర్ ఆకస్మికంగా తనిఖీ చేశారు. ఫిర్యాదు దరఖాస్తు నమోదు పుస్తకాలను పరిశీలించారు.ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ ప్రతి వారం ప్రజావాణిలో భూ వివాదాలకు సంబంధించి ధరణి సంబంధిత సమస్యల పైనే ఎక్కువ మంది బాధితులు వస్తుండడంతో వాటిని పరిష్కారించేందుకు ప్రత్యేక దృష్టి పెట్టామని అన్నారు.కలెక్టరేట్ లో ప్రత్యేక హెల్ప్ డెస్క్ ఏర్పాటు చేసి ధరణిలో తమ సమస్యలకు సంబంధించి రైతులు దరఖాస్తు చేసుకునే సమయంలో ఎలాంటి పొరపాట్లకు తావులేకుండా సహాయ కేంద్రంలో...మిగతా 2లో





## నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డింఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు

వార్త 8లో




## అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

వార్త 8లో

# మహానగరంలో వెల్నెస్ హాస్పిటల్ ప్రారంభం

ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:

ఆర్మూర్, హైదరాబాద్ నగరంలో కొంపల్లి దగ్గర నూతనంగా' వెల్నెస్ హాస్పిటల్ 'ప్రారంభంలో పాల్గొన్న ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇన్చార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి,వారి సతీమణి అనన్య రెడ్డి, క్యాథల్యాబ్ సెంటర్ ను ప్రారంభించడంజరిగింది.హాస్పిటల్ యాజమాన్యం మేనేజింగ్ డైరెక్టర్స్ అయినటువంటి సుమన్ గౌడ్,ఎండి అసద్ ఖాన్ ,కి,వివేకానంద రెడ్డి,కి మెడికల్ డైరెక్టర్ కోరుట్ల నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ నాయకులు జెఎన్ వెంకట్,కి అలాగే వైస్ ప్రెసిడెంట్ జి ఎస్ రెడ్డి,కి శుభాభినందనలు తెలిపిన ఆర్మూర్ నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ ప్రొద్దుటూరు వినయ్ కుమార్ రెడ్డి,



# దేశ వ్యతిరేక శక్తులు మన దేశ యువతను పాడు చేస్తున్నాయి

## - డ్రగ్స్ మాదక ద్రవ్యాలకు యువత దూరంగా ఉండాలి
## క్షత్రియ విద్యాసంస్థల చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్




ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:

ఆర్మూర్, హ్యూమన్ ఇమ్యునో డెఫిషియన్సీ వైరస్ (హెచ్ఐవి) – ఇది రోగనిరోధక వ్యవస్థపై దాడి చేసే వైరస్. శరీరానికి అంటువ్యాధులు, రోగాలతో పోరాడే సామర్థ్యాన్ని బలహీనపరుస్తుంది. రక్షణ లేకుండా సెక్స్‌లో పాల్గొనడం, హెచ్ఐవీ ఉన్నవారికి వాడిన సూదులు, సిరంజిలను ఇతరులకు వాడడం, హెచ్ఐవీ సోకిన వారి రక్తాన్ని మరొకరిని ఎక్కించడం ద్వారా హెచ్ఐవీ సోకుతుంది.అలాగే హెచ్ఐవీ ఉన్న తల్లుల నుంచి పిల్లలకు సోకుతుంది. బిడ్డ కడుపులో ఉన్నప్పుడు, కాన్పు సమయంలో లేదా తల్లిపాల ద్వారా బిడ్డకు సోకవచ్చు. సుఖవ్యాధులు (సెక్సువల్లీ ట్రాన్స్‌మిటెడ్ ...మిగతా 2లో



## అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

వార్త 8లో

# ధరణి సహాయ కేంద్రంను సద్వినియోగం చేసుకోవాలి

(మొదటి పేజీ తరువాయి)

సమాచారం అందిస్తామని తెలిపారు. రైతు సమస్య ను తెలుసుకొని దానికి ఏఏ పద్ధతిలో అప్లై చేయాలి ఏయే ఆధారాలను అందించాలనే విషయాన్ని సిబ్బంది వివరిస్తారు. అలాగే అప్లికేషన్ రిజెక్ట్ కాకుండా రైతులు ప్రతి చిన్న పనికి పదే పదే అధికారుల చుట్టూ తిరగకుండా ఈ విధానాన్ని అమలుచేస్తున్నామని చెప్పారు. మీ సేవా కేంద్రాల ద్వారా రైతులు సరైన నమూనా లో దరఖాస్తు చేసుకోకపోవడం దరఖాస్తుకు సంబంధించి సరైన ఆధారాలను చూపించక పోవడం వలన అధికారులు పరిశీలన సమయంలో వాటిని తిర్కరిస్తున్నారని దీంతో రైతులు మళ్లీ దరఖాస్తు చేసుకోవాల్సి వస్తోందని, అందుకోసం దరఖాస్తు చేసే సమయంలోనే రైతులను సహాయం అందించేందుకు హెల్ప్ డెస్క్ లు ఉపయోగ పడుతాయని వివరించారు. ధరణి సహాయ కేంద్రంలో రైతులకు అందుబాటులో ఉండేలా కంప్యూటర్ ఆపరేటర్ ను నియమించామని అప్లై చేసుకునే విధానంతో పాటు దరఖాస్తు చేసుకున్న తర్వాత అప్లికేషన్ల స్థితిగతులను ను కూడా తెలుసుకోవచ్చుని అన్నారు ఒకవేళ




అప్లికేషన్ రిజెక్ట్ అయితే ఎందుకు రిజెక్ట్ అయిందనే కారణం కూడా సిబ్బంది చెప్పుతారని కలెక్టర్ తెలిపారు.

# అధిక వర్షాలతో నష్టపోతున్న పత్తి సాగు రైతులు







**చింతలపాలెం అక్షిత ప్రతినిధి**

ఉమ్మడి మండలాలు అయినటువంటి చింతలపాలెం మేళ్లచెరువు మండల కేంద్రాలలో ఎక్కువగా పత్తి మిర్చి సాగు చేయడం జరుగుతున్నది.వరి పంట ఏసే రైతులు వర్షాలు వల్ల 'డ్యాములు నిండుతాయని ఆనందాన్ని వ్యక్తం చేస్తుంటే పాపం ఇక్కడ రైతుల పరిస్థితి భిన్నంగా ఉంది.గత రెండు రోజులుగా కురుస్తున్న వర్షాలకు పత్తి మరియు మిరప నారు పొలంలలో నీరు ఆగటం వలన మొక్కలు చనిపోయే అవకాశం ఉందని. వరుసగా వర్షాలు ఇలాగే కురిస్తే రైతుల పూర్తిగా నష్టపోవాల్సి వస్తుందని పొలంలో ఆగిన నీటిని బయటకు గండి కొట్టి తీయాల్సి వస్తుందని ,ఇప్పటికే విత్తనాలు కలుపు ఖర్చులు పెట్టుబడి పెట్టాల్సి వచ్చిందని,వర్షాల వల్ల దెబ్బతిన్న పంటలను గుర్తించి నష్టపోయిన రైతులను ప్రభుత్వం ఆదుకోవాలని రైతుల ఆవేదన చెందుతున్నారు.

# దేశ వ్యతిరేక శక్తులు మన దేశ యువతను పాడు చేస్తున్నాయి

(మొదటి పేజీ తరువాయి)

డిసీజ్– ఎస్.టి.డి) ఉన్నవారికి హెచ్ఐవీ సోకే రిస్క్ ఎక్కువఅక్వైర్డ్ ఇమ్యూనో డెఫిషియన్సీ సింధ్రోం (ఎయిడ్స్) – ఇది హెచ్ఐవీ ఇంఫెక్షన్ చివరి దశ.ఈ దశలో రోగ నిరోధకశక్తి పూర్తిగా క్షీణిస్తుంది. శరీరానికి ప్రాణాంతక వ్యాధులతో పోరాడే సామర్థ్యం ఉండదు. హెచ్ఐవీ సోకిన దగ్గర నుంచి ఎయిడ్స్ వ్యాధిగా మారడానికి కొన్ని సంవత్సరాలు పట్టవచ్చని డబ్ల్యూ హెచ్ఓ చెబుతోంది.ఇట్టి కార్యక్రమం లో చైర్మన్ అల్జాపూర్ శ్రీనివాస్ మాట్లాడుతూ ప్రపంచ యూత్ జనాభా కంటే భారతదేశంలో యువతి,యువకుల జనాభా ఎక్కువ. జాతి,దేశ వ్యతిరేక శక్తులు మన దేశ యువత ను డ్రగ్స్,మాదక ద్రవ్యాలు మార్ఫిన్, పెంట జోసిన్ వంటి ఇంజెక్షన్లు వాడిన సిరేంజీలతో ఇవ్వటం ద్వారా హెచ్ఐవి సోకే అవకాశాలు ఉన్నాయి. ఈ విధంగా మన యువతను నిర్వీర్యం చేసే కుట్ర జరుగుతుంది.తద్వారా అంతర్జాతీ యంగా భారత్ ప్రఖ్యాతిని కించపరిచే కుట్ర చేస్తున్నారని ధ్వజమెత్తారు.సెక్రటరీ అల్జాపూర్ దేవందర్, ప్రిన్సిపాల్ ఆర్ కె పాండే, ఐ క్యు ఏసి కోఆర్డినేటర్ వేద ప్రకాష్, లక్ష్మణ్,సుభాష్ ,కిరణ్, కైలాష్ ,స్వప్న, సుజీత్, టీపీఓ సునీల్ గట్టడి, శృతిన్ ,జె.వెంకటేష్ తదితరులు పాల్గొన్నారు.

# కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన

**చింతలపాలెం /మేళ్లచెరువు అక్షిత ప్రతినిధి**

మేళ్లచెరువు మండల కేంద్రంలో జిల్లా పరిషత్ పాఠశాలలో కృషి ఫౌండేషన్ ఆధ్వర్యంలో కృషి ఫౌండేషన్ చైర్మన్ పోశం నర్సిరెడ్డి, డైరెక్టర్ పోశం వీరారెడ్డి అదేసానుసారం మాదకద్రవ్యాల నియంత్రణపై అవగాహన సదస్సు జరిగింది. ఈ కార్యక్రమంలో కమిటీ సభ్యులు దామెర్ల అంజి మాట్లాడుతూ మాదకద్రవ్యాలు తీసుకోవడం వలన గుండె సంబంధిత వ్యాధులు, ఊపిరితిత్తుల వ్యాధులు, గొంతు సంబంధిత వ్యాధులు, అనేక రకాల వ్యాధులు వస్తాయని దాని వలన యువత వాటికి దూరంగా ఉండాలని విద్యార్థులకు అవగాహన కల్పించడం జరిగింది. పోశం నర్సిరెడ్డి ని ఆదర్శంగా తీసుకొని అతని లాగా ఉన్నత స్థాయికి చేరుకొని మన గ్రామానికి పాఠశాలకు అనేక సేవా కార్యక్రమాలు చేయాలని తెలిపారు. మంద రవి మాట్లాడుతూ ఎంతటి బలవంతమైన చిరుత పులి కూడా మాదకద్రవ్యానికి లోనైతే తన బలాన్ని కోల్పోతుందని అదేవిధంగా యువత కూడా మాదకద్రవ్యాలకు అలవాటు పడితే మన దేశ అభివృద్ధి కుంటుపడుతుందని దేనిలోనూ అభివృద్ధిని సాధించలేరని కావున విద్యార్థులందరూ మాదకద్రవ్యాలకు దూరంగా ఉండి మంచి విద్యను అభ్యసించి ఉన్నత లక్ష్యాలను చేరుకోవాలని తెలిపారు. కృషి ఫౌండేషన్ మునుముందు ఇలాంటి సేవా కార్యక్రమాలకు ముందుంటుందని తెలిపారు. అనంతరం విద్యార్థులకు డిబేటింగ్ నిర్వహించి వారికి బహుమతులు ఇవ్వడం జరిగింది.ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయులు వెంకటరెడ్డి, నారపరెడ్డి, ఉపాధ్యాయినీ, ఉపాధ్యాయులు విద్యార్థినీ,విద్యార్థులు పాల్గొన్నారు.



# సి.ఎం చేతుల మీదుగా ఐ. టి జోన్ గోపన్‌పల్లిలో ఫ్లై ఓవర్ ప్రారంభం...

**శేరిలింగంపల్లి అక్షిత ప్రతినిధి...**



గచ్చిబౌలి డివిజన్ పరిదిలోని గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద రూ. 28 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయం తో నిర్మించిన నూతన ఫ్లై ఓవర్ ను ముఖ్యమంత్రి ఎనుముల రేవంత్ రెడ్డి , మంత్రులు కోమటిరెడ్డి వెంకట్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, ప్రభుత్వ సలహాదారు వేమునరేందర్ రెడ్డి, చేవెళ్ల ఎంపీ కొండా విశ్వేశ్వర్ రెడ్డి, ఎమ్మెల్సీ పట్నం మహేందర్ రెడ్డి , ఎమ్మెల్సీ ఎ.వి.ఎన్ రెడ్డి , జిల్లా కలెక్టర్ శశాంక్ , తెలంగాణ రాష్ట్ర రహదారుల అభివృద్ధి సంస్థ చైర్మన్ మల్ రెడ్డి రామిరెడ్డి , తెలంగాణ ఎం.బి.సి చైర్మన్ జేరిపేటి జైపాల్,డిప్యూటీ మేయర్ శ్రీమతి మోతె శ్రీలత శోభన్ రెడ్డి, కార్పొరేటర్లు గంగాధర్ రెడ్డి , రాగం నాగేందర్ యాదవ్ , ఉప్పలపాటి శ్రీకాంత్ , హమీద్ పటేల్ , దొడ్ల వెంకటేష్ గౌడ్ , శేరిలింగంపల్లి ఇంచార్జీ జగదీశ్వర్ గౌడ్ , ఆర్అండ్.బి స్పెషల్ సెక్రటరీ శ్రీమతి హరిచందన , జోనల్ కమిషనర్ ఉపేందర్ రెడ్డి , డీసీ శ్రీ రజినీకాంత్ రెడ్డి ల తో కలిసి పాల్గొని ప్రారంభించిన ఎమ్మెల్యే ఆరెకపూడి గాంధీ

ఈ సందర్భంగా ఎమ్మెల్యే గాంధీ మాట్లాడుతూగచ్చిబౌలి డివిజన్ పరిదిలోని గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద రూ. 28 కోట్ల 50 లక్షల రూపాయల అంచనావ్యయం తో నిర్మించిన ఫ్లై ఓవర్ ను ముఖ్యమంత్రి వర్యులు రేవంత్ రెడ్డి చేతుల మీదుగా ప్రారంభించుకోవడం చాలా సంతోషకరమైన విషయం అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఫ్లై ఓవర్ ప్రారబోత్సవానికి విచ్చేసిన ముఖ్యమంత్రి వర్యులు శ్రీ రేవంత్ రెడ్డి గారికి మరియు ఇతర మంత్రులకు,ప్రజాప్రతినిధులకు ఘన స్వాగతం పలికిన వారికి ధన్యవాదములు తెలిపారు ఫ్లై ఓవర్ నిర్మాణంలో భాగస్వామ్యం ఆయిన ప్రతి ఒక్కరికి ,అధికారులకు శేరిలింగంపల్లి అసెంబ్లీ నియోజకవర్గ ప్రజల తరుపున ప్రత్యేక కృతజ్ఞతలు తెలియజేశారు ఎమ్మెల్యే అరెకపూడి గాంధీహెచ్.సి.యు బస్ స్టాండ్ నుండి ఔటర్ రింగ్ రోడ్డు వరకు వయా వట్టినాగుల పల్లి మీదుగా నిర్మిస్తున్న రేడియల్ రోడ్డు నిర్మాణంలో భాగంగా ప్రజల సౌకర్యార్థం, ట్రాఫిక్ రహిత సమాజం కోసం గోపన్ పల్లి తండా వద్ద ఫ్లై ఓవర్ ను నూతనంగా నిర్మించడం జరిగినది.గోపన్ పల్లి తండా చౌరస్తా వద్ద వై ఆకారం లో ఫ్లై ఓవర్ ను నిర్మించడం జరిగినది.గౌలిదొడ్డి నుండి ఒకవైపు( వన్ వే) ట్రాఫిక్ తరహాలో నిర్మించడం జరిగినది. గౌలి దొడ్డి నుండి నల్లగండ్ల వైపు430 మీటర్లు పొడవు గౌలిదొడ్డి నుండి తెల్లాపూర్ వైపు550 మీటర్ల పొడవు , 11.5 మీటర్ల వెడల్పు తో ఫ్లై ఓవర్ నిర్మాణం చేపట్టడం జరిగినది అని ఎమ్మెల్యే గాంధీ అన్నారు గోపన్ పల్లి, నల్లగండ్ల ,లింగంపల్లి, తెల్లాపూర్, ఉస్మాన్ సాగర్ పరిసర ప్రాంతాలు, గేటెడ్ కమ్యూనిటీలకు, కాలనీలకు, చుట్టుపక్కల గ్రామాలకు ఎంతగానో ఉపయోగపడుతుంది అని ఎమ్మెల్యే గాంధీ తెలియచేసారు.ఇక నుండి ట్రాఫిక్ కష్టాలు తీరునని, ఎన్నో ఏండ్ల సమస్యకు నేటితో తీరునని , ట్రాఫిక్ రహిత సమాజం కోసం అద్భుతమైన ఫ్లై ఓవర్ ను నిర్మించుకోవడం జరిగినది అని , వాహనాల రద్దీ ఎక్కువగా ఉండటం వలన ట్రాఫిక్ ఇబ్బంది కలుగునని, ప్రజలకు ట్రాఫిక్ రహిత ,ఫ్రీ సిగ్నల్ కోసం ఫ్లై ఓవర్ చేపట్టడం జరిగినది. ఐ. టి హబ్ హైటెక్ సిటీ , ఫైనాన్షియల్ డిస్ట్రిక్ట్ వంటి ఐ.టి ప్రాంతాలు, రద్దీ ఉండే ప్రాంతాలలో చుట్టూ ప్రక్కల ప్రాంతాల ప్రజల సౌకర్యార్థం ప్రత్యేక దృష్టి పెట్టి అన్ని హంగులతో ,నాణ్యత ప్రమాణాలు పాటిస్తూ ఫ్లై ఓవర్ల నిర్మాణం చేపట్టడం జరిగినది అని, అన్ని హంగులతో,కూడలి వద్ద పచ్చదనంతో మరియు ఎల్.ఇ.డి లైట్స్ తో ఏర్పాటు చేసిన ఈ ఫ్లై ఓవర్ నిర్మాణం వలన ప్రయాణికులకు ప్రయాణం సులభతరం అవుతుంది ,ప్రజలకు సాంత్వన చేకూరుతుంది , ట్రాఫిక్ తగ్గి ,సమయం , వాహనాల ఇంధనం తగ్గునని,ప్రజలకు కొంత సాంత్వన చేకూరునని ఎమ్మెల్యే గాంధీ అన్నారు.శేరిలింగంపల్లి నియోజకవర్గ అభివృద్ధికి ,ప్రజల ట్రాఫిక్ సమస్యల ఇబ్బందులను గట్టెకించే విధంగా కృషి చేస్తామని శేరిలింగంపల్లి నియోకజకర్గంను అన్ని రంగాలలో అభివృద్ధి చేసి ఆదర్శవంతమైన ,అగ్రగామి నియోజకవర్గంగా తీర్చిదిద్దుతాం అని ఎమ్మెల్యే గాంధీ ఈ సందర్భంగా తెలియయచేసారు.ఈ కార్యక్రమంలో ఆర్ అండ్ బి అధికారులు సి ఇ మోహన్ నాయక్, ఎస్.ఇ వెంకటేశ్వరరావు, ఇ. ఇ మధుసూదన్, డి ఇ సీతారామయ్య, ఎ ఇ అజయ్ కుమార్ జి హెచ్ ఎం సి అధికారులు ఎస్. ఇ శంకర్ నాయక్ , ఇ. ఇ శ్రీనివాస్ , డి ఇ రమేష్ మరియు మాజీ కౌన్సిలర్లు, మాజీ కార్పొరేటర్లు, కాంగ్రెస్ పార్టీ సీనియర్ నాయకులు, కార్యకర్తలు,కాంగ్రెస్ పార్టీ ఆ అనుబంధ సంఘాల ప్రతినిధులు, అభిమానులు, శ్రేయబిలాషులు, కాలనీ వాసులు తదితరులు పెద్ద సంఖ్యలో పాల్గొన్నారు.

# గుంతల మాయంగా రోడ్ల ప్రజలకు తప్పని తిప్పలు..

## బౌరంపేట్ లో బిజెపి ఆధ్వర్యంలో వర్షంలో మహిళలు వినూత్న నిరసన...

## దుండిగల్ మున్సిపల్ కమిషనర్ కు పాలన పై అవగాహన లేదంటూ గ్రామస్తులు ఆగ్రహం..

## డ్రైనేజి మరమత్తుల కోసం తవ్వి వదిలేయడంతోనే ఈ దుస్థితి అంటూ నిరసన...

**మేడ్చల్, అక్షిత బ్యూరో :**

దుండిగల్ పురపాలక పరిధి బౌరంపేట గ్రామంలో గుంతల మాయంగా రోడ్ల ప్రజలకు తప్పని తిప్పలు సమస్యలతో అవస్థలు పడుతూ శనివారం బిజెపిఆధ్వర్యంలో మహిళలు నేను సైతం అంటూ వర్షంలో గుంతల మయంగా ఉన్న రోడ్లలో వరి నాట్లు వేసినిరసన వ్యక్తం.తెలిపారు.మూడు నెలల క్రితం గ్రామంలో ప్రధాన రహదారి తోపాటు వీధుల్లో డ్రైనేజీ ఏర్పాటుకోసం తవ్విన రోడ్డుని తిరిగి నిర్మించకపోవడంతో ఎడతెరిపి లేకుండా కురుస్తున్న భారీ వర్షాలకు రహదారులన్నీ బురదతో నిండి అద్వాన్నంగా మారాయి,గుంతల మయంగా ఉన్న రోడ్డు వలన ఇబ్బంది పడుతున్న ప్రజలు గ్రామంలోని గుంతల్లో శనివారం భారీ వర్షాన్ని సైతం లెక్కచేయకుండా గ్రామ మహిళలు వరినాట్లునాటి దుండిగల్ మున్సిపల్ కమీషనర్,కల్వకుంట్ల కె.సత్యనారాయణ రావు పాలకుల పనితీరు పై నిరసన తెలిపారు.ఇందుకేనా మేము మీకు ఓట్లు వేసి గెలిపించుకుంది, ఇందుకేనా మేము టాక్స్ లు చెల్లిస్తూ మీకు నెలనెల వేతనాలు అందిస్తుంది అంటూ అధికారులు,పాలకులపై తీరుపై మండిపడ్డారు, గ్రామంలో రోడ్లు బురదమయంగా మారి అద్వాన్నంగా తయారు కావడంతో వృద్ధులు, పిల్లలు,మహిళలు బయటకు రాలేక ఇబ్బందులు పడుతున్నామన్నారు.డ్రైనేజీ కోసం తవ్విన రోడ్లను తిరిగి నిర్మించకపోవడంతో వాహనాలు మట్టిలో కూరుకుపోతుండడం ఆందోళన కలిగించే విషయం,మున్సిపల్ కమీషనర్ కు పలుమార్లు ఫిర్యాదు చేసినా దున్నపోతు మీద వాన కురిసినట్టుగానే ఉంది సామెతగా అన్నట్టు.. పట్టించుకోవడంలేదంటూ ఆవేదన వ్యక్తం చేశారు ప్రజలు..

**అద్వానంగా మారిన ప్రధాన రహదారి..**

మూడు నెలల క్రితం డ్రైనేజీ కోసం తవ్వి వదిలేయడంతో గ్రామంలోని ప్రదా రహదారి బురదతో నిండి అద్వాన్నంగా మారిందని,మున్సిపల్ కమీషనర్ కె.సత్యనారాయణ రావు కు ఫిర్యాదు చేశామని ఆర్ అండ్ బి రోడ్డు అంటూ పట్టించుకోవడం లేదు

**గ్రామంలో మంచినీటి ఎద్దడి తో ఇబ్బందులు పడుతున్న ప్రజలు.**





గ్రామంలో డ్రైనేజీ సమస్యలతో మరమ్మతులు చేపడుతుంటే ఒక పక్కన మంచినీటి సరఫరాయకు అంతరంగ కలిగి నీళ్ళు రాక ఇబ్బంది పడుతుంటే రెండు సంవత్సరాలు నుండి రోడ్లు తవ్వి సరైన పద్ధతులు కాంట్రాక్టర్లు పని పూర్తి చెయ్యక మంచినీళ్లు నల్లల ద్వారా రాక ప్రజలు ఇబ్బందులు పడుతున్నారు.. ఈ కార్యక్రమంలో కౌన్సిలర్,పీసరి బాలమణి కృష్ణారెడ్డి బిజెపి జిల్లా కన్వీనర్ డా,ఎస్ మల్లారెడ్డి మాజీ సర్పంచ్ కొమ్ము మంగమ్మ మున్సిపల్ ప్రధాన కార్యదర్శి ఆర్ నరసింహ చారి నాయకులు గోని మల్లారెడ్డి డి ప్రభాకర్ రెడ్డి ఎం రామచంద్ర రెడ్డి సరి గారి సత్తిరెడ్డి సీతారాంరెడ్డి శ్రీనివాస్ రెడ్డి యువ నాయకులు కొమ్ము ప్రశాంత్ వీరేష్ కుమార్ మహేష్ ప్రవీణ్ రెడ్డి గ్రామ ప్రజలు మహిళలు అధిక సంఖ్యలో పాల్గొన్నారు...

# మృతుని కుటుంబానికి పరిపాటి శ్రీనివాస్ రెడ్డి సహాయం

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

మండలంలోని మైలారం గ్రామానికి చెందిన ఓరుగంటి సారయ్య గత కొద్ది రోజుల కింద గుండెపోటుతోమరణించగా అతని కుటుంబ పరిస్థితులు గూర్చి తెలుసుకున్న ఎస్ఆర్ఆర్ ఫౌండేషన్ అధినేత పరిపాటి శ్రీనివాస్ రెడ్డి ఆ కుటుంబానికి నిత్యవసర వస్తువులను అందజేశారు. శనివారం రోజు సురేందర్ రాథోడ్ నాయక్ టీం ఆధ్వర్యంలో నిత్యావసర వస్తువులు బాధిత కుటుంబానికి అందజేశారు. ఈ కార్యక్రమంలో సుధాకర్, జిల్లా ఎస్సీ సెల్ ఉపాధ్యక్షుడు గబ్బెట బాబు, చిర్ర దర్గయ్య, గాడి పెల్లి వెంకటయ్య తదితరులు పాల్గొన్నారు.



# బోనమెత్తిన చిన్నారులు

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

సంస్కృతి సంప్రదాయాలను భావితరాలకు అందించడానికి పాఠశాలలో పండుగలను నిర్వహిస్తున్నామని మండల కేంద్రంలోని లహరి పాఠశాల కరస్పాండెంట్ రవీందర్రావు అన్నారు.శనివారం రోజు పాఠశాలలో తెలంగాణ సాంస్కృతి సాంప్రదాయాలకు ప్రతీక అయినటువంటి బోనాల పండుగను నిర్వహించారు ఈ కార్యక్రమంలో విద్యార్థులు పోతురాజుల వేషధారణలో అందరిని ఆకట్టుకున్నారు. విద్యార్థినిలు బోనాలు చేసి ఉత్సవంలో పాల్గొన్నారు. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రధానోపాధ్యాయురాలు ఉమారాణి ఉపాధ్యాయులు సబిత అన్నపూర్ణ రవళి అనురాధ స్వర్ణ స్రవంతి జ్యోతి భాగ్యలక్ష్మి స్వాతి జరీనా సమీనా పూజ తదితరులు పాల్గొన్నారు.



# ఆల్ ఫోర్స్ పాఠశాలలో బోనాల జాతర

- పాల్గొన్న ఆల్ ఫోర్స్ సుప్రీం నరేందర్ రెడ్డి




**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**

ఆర్మూర్, బ్రాహ్మణపల్లి ఏంది 44 జాతీయ రహదారి క్రాసింగ్ వద్ద ఉన్న ఆల్ ఫోర్స్ పాఠశాల యందు తెలంగాణ సాంస్కృతిక పండుగలలో భాగంగా తొలి ఏకాదశి తర్వాత బోనాల జాతర తెలంగాణ ప్రజలు ఎంతో ప్రాముఖ్యతతో జరుపుకునే బోనాల పండుగ అని ముఖ్యఅతిథిగా పాల్గొన్న ఆల్ ఫోర్స్ విద్యా సంస్థల చైర్మన్ నరేందర్ రెడ్డి, ముందుగా మహంకాళి అమ్మవారికి పూజ కార్యక్రమం చేశారు. అనంతరం దుర్గాదేవి చిత్రపటానికి అలాగే బంగారు బోనానికి పూజ నిర్వహించి బోనాల జాతర ప్రారంభించారు. బోనాలు దేవత మూరు?ల ప్రతిరూపాలని అన్నారు. తెలంగాణ రాష్ట్రంలోనే కాకుండా వివిధ రాష్ట్రాలలో కూడా బోనాల పండగ జాతర నిర్వహించుకుంటారని అన్నారు. విద్యార్థులు వివిధ కళారూపాలు వేషధారణలో అలరించారు. వారి నృత్యాలు ఆకర్షించాయి. ఈ కార్యక్రమంలో పాఠశాల ప్రిన్సిపల్ ఉపాధ్యాయులు విద్యార్థులు పాల్గొన్నారు.

# సీజనల్ జ్వరాలు అంటువ్యాధులపై అవగాహన




**నాంపల్లి, అక్షిత న్యూస్:**

మండలంలోని చెల్లెవానికుంట గ్రామపంచాయతీ కార్యాలయంలో ప్రజలు సీజనల్గా వచ్చే జ్వరాల బారిన పడకుండా తీసుకోవాల్సిన జాగ్రత్తల గురించి అవగాహన కార్యక్రమాన్ని నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం ఆధ్వర్యంలో నిర్వహించడం జరిగింది. అందులో భాగంగా ఉచిత వైద్య శిబిరం కూడా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమానికి నాంపల్లి ప్రాథమిక ఆరోగ్య కేంద్రం వైద్యాధికారి డాక్టర్ ఇజరాత్ ఉన్నిసా ముఖ్యఅతిథిగా పాల్గొని ప్రజలకు సీజనల్ జ్వరాల గురించి అవగాహన కల్పించారు. ఇందులో భాగంగా 80 మంది రోగులకి పరీక్షలు చేసి ఉచితంగా మందులు పంపిణీ చేశారు. ఈ కార్యక్రమంలో పసునూరు ఎం ఎల్ హెచ్ పి డాక్టర్ దువ్వా నవీన్,శ్రీధర్,ఏఎన్ఎం పార్వతి,ఆశా వర్కర్లు, పాల్గొన్నారు.

# కుల గణన చేస్తే ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి రావాలి

- బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్



**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

దేశంలో బీసీ కుల గణన జరిగితే ఆశించే స్థాయి నుంచి శాసించే స్థాయికి బీసీలు వస్తారని అందుకే ప్రభుత్వాలు బీసీ కుల గణన చేయడం లేదని బీసీ సంక్షేమ సంఘం జాతీయ అధ్యక్షులు జాజుల శ్రీనివాస్ గౌడ్ అన్నారు. బీసీ సంక్షేమ సంఘం ఆధ్వర్యంలో ఈ నెల 14న చేపట్టిన బీసీ కుల గణన సాధన యాత్ర ముగింపు సభను శనివారం జిల్లా కేంద్రంలోని ఓ ఫంక్షన్ హాల్లోనిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ మన దేశంలో కుక్కలకు నక్కలకు లెక్కలున్నాయి కానీ జనాభాలో సగభాగం ఉన్న బీసీలకు లెక్కలు లేవన్నారు. బీసీలకు జనాభా ప్రాతిపదికన మన వాటా రిజర్వేషన్లు మనకు దక్కాలంటే బీసీలంతా ఐక్యంగా ఒకటవ్వాలని పిలుపునిచ్చారు. దేశంలో కుల గణన చేపడితే 60శాతం పైగా ఉన్న బీసీలే ముఖ్యమంత్రిగా, ప్రధానమంత్రిగా ఉండాలన్నారు. రాజకీయ పార్టీలు బీసీల లెక్కలు తేలిస్తే జనాభా దమాషా ప్రకారం మనకు రావాల్సిన 50శాతం.రిజర్వేషన్లు ఇవ్వాల్సి వస్తుందని బీసీల లెక్కలు తీయకుండా తొక్కి పడుతున్నారని అన్నారు. ప్రతిపక్షంలో ఉన్నప్పుడు బీసీ గణన చేస్తామని ప్రకటించిన బీజేపీ అధికారంలోకి రాగానే మాట' మార్చి బిసి కులాల లెక్కలు తీస్తే దేశ సమగ్రత దెబ్బ తింటుంది కొత్త రాగం అందుకుందన్నారు. బీసీల ఓట్లతో అధికారంలోకి వచ్చిన బీసీ ప్రధాని బిసి కులగణన చేసి బీసీలకు రిజర్వేషన్లు కల్పించకుండా అగ్ర వర్ణాలకు రిజర్వేషన్లు పెట్టిన ఘనత నరేంద్రమోదీకే దక్కుతుందన్నారు. ఇప్పటికైనా కేంద్ర ప్రభుత్వం బీసీ కులగణన చేసి బీసీలకు సామాజిక న్యాయం జరగేలా ఎ చూడాలని లేదంటూ బిజెపి బీసీ వ్యతిరేక పార్టీగా నాటి మండల్ కమీషన్ నుంచి నేటి మోదీ ప్రభుత్వం వరకు చరిత్రలో మిగిలిపోతుందన్నారు. మన లెక్కలు తీయాలంటే మనం ఒక్కటి కావాలని మన వాట మనకు ఒక హక్కుగా దక్కాలంటే జెండాలను, పార్టీలను పక్కన పెట్టి పోరుబాట పట్టాలని పిలుపునిచ్చారు. ఈ కార్యక్రమంలో బీసీ సంక్షేమ సంఘం జిల్లా అధ్యక్షులు చలమల్ల నర్సింహ్మా, జిల్లా గౌరవ అధ్యక్షుడు బైరు వెంకన్న గౌడ్,విద్యార్థి సంఘం జిల్లా అధ్యక్షులు నిద్ర సంపత్ నాయుడు, బీసీ సంక్షేమ సంఘం రాష్ట్ర ఉపాధ్యక్షులు బూర మల్సూర్గాగౌడ్, విక్రమ్, శ్యాం, గణేష్చారి, బాలరాజు, తన్నీరు రాంప్రభు. ఉప్పల మదు. జానయ్య. శేఖర్. విజయకృష, దేవిడ్గా గౌడ్. నాగమణి, చనగాని అంజమ్మ. నరేష్ తదితరులు పాల్గొన్నారు.

# గ్రామపంచాయతీ కార్యాలయాన్ని తనిఖీ చేసిన జడ్పీ సీఈవో రామ్ రెడ్డి

**రాయపర్తి అక్షిత ప్రతినిధి**

రాయపర్తి గ్రామపంచాయతీ కార్యాలయాన్ని వరంగల్ జెడ్పి సీఈవో రామ్ రెడ్డి శనివారం రోజు తనిఖీ చేసి రికార్డులను పరిశీలించారు.



భారీ వర్షాలు పడుతున్న నేపథ్యంలో సిబ్బంది అందరూ అందుబాటులో ఉంటూ అత్యవసర సేవలకు అంతరాయం లేకుండా పనిచేయాలని సూచించారు. అనంతరం మండల కేంద్రంలొ గల ప్రజా పాలన సేవా కేంద్రాన్ని సందర్శించారు. ఈ కార్యక్రమంలో రాయార్తి ఎంపీడీవో కిషన్ మరియు ఎంపీవో రామ్మోహన్ పంచాయతీ కార్యదర్శి అశోక్ పాల్గొన్నారు.

# గురు నానక్ ఇన్స్టిట్యూషన్ లో 20వ గ్రాడ్యుయేషన్ డే, ప్లేస్మెంట్స్ డే




**ఇబ్రహీంపట్నం, అక్షిత ప్రతినిధి:**

రంగారెడ్డి జిల్లా ఇబ్రహీంపట్నం సమీపం లోని గురు నానక్ ఇన్స్టిట్యూషన్స్ వారు 20 వ గ్రాడ్యుయేషన్ ,ప్లేసెమెంట్ డే , పూర్వ విద్యార్థుల సమ్మేళనాన్ని జూలై, 19 మరియు 20 తేదిలలో ఘనంగా నిర్వహించారు. గురు నానక్ ఇనిస్టిట్యూషన్స్ టెక్నికల్ క్యాంపస్ (జి.ఎన్.ఐ.టి.సి) మరియు గురు నానక్ ఇన్స్టిట్యూట్ ఆఫ్ టెక్నాలజీ (జి.ఎన్.ఐ.టి) నుండి సుమారు 1457 మంది పట్టభద్రులైన మెరిట్ సర్టిఫికెట్స్ ను, డిగ్రీ పట్టాలను బహుకరించారు. బాచిలర్ డిగ్రీ మరియు మాస్టర్స్ డిగ్రీ కోర్స్ లకు గాను ప్రథమ మరియు ద్వితీయ స్థానాలు పొందిన గ్రాడ్యుయేట్లకు 50 గోల్డ్ మరియు సిల్వర్ మెడల్స్ ను బహుకరించారు. సుమారు 200 కు పైగా బహుళ జాతి కంపెనీలలో ఆన్ అండ్ ఆఫ్ క్యాంపస్ సెలెక్షన్స్ ద్వారా ఉద్యోగాలు పొందిన జి.ఎన్.ఐ.టి.సి. నుండి 935, జి.ఎన్.ఐ.టి నుండి 480 , జి.ఎన్.ఐ.పి నుండి 55 కలిపి మొత్తం 1470 మంది విద్యార్థులకు గురు నానక్ విద్యాసంస్థల యాజమాన్యం వారు ఉద్యోగ నియామక పత్రాలను, ప్రశంసా పత్రాలను అందచేశారు. వివిధ సంస్థలలో ఉద్యోగాలు పొందిన విద్యార్థుల జాబితా ఈ విధంగా ఉంది. ఎలక్ట్రికల్, ఎలక్ట్రానిక్స్ ,మెకానికల్ ఇంజనీరింగ్ నుండి 140 మంది విద్యార్థులను దూత్ ట్రాన్స్మిషన్ సంస్థ వారు, కె ఐ ఎం ఎల్ ( మదర్ సన్ గ్రూప్) 72, శక్తి ఆటో కంపోనెంట్స్ 70, రియల్ పేజ్ 31, ము-సిగ్మా 31, యూ ఎస్ టి గ్లోబల్ 51, యాక్సెంచూర్ 43, హెచ్ సి ఎల్ 18, సి టి ఎస్ 13, మొదలైనవి ఉన్నాయి. ము-సిగ్మా ద్వారా అత్యధిక ప్యాకేజీ 30 లక్షలు, ప్రోలిఫిక్స్ ద్వారా 21.5 లక్షలు, రియల్‌పేజ్ ద్వారా 10 లక్షల ప్యాకేజీలు ఇంజనీరింగ్ విద్యార్థులకు, ఎం బి ఏ లో రియల్‌పేజ్ ద్వారా 10 లక్షల ప్యాకేజీ, ఫార్మసీ లో హెచ్ డి ఎఫ్ సి లైఫ్ ద్వారా 4.06 లక్షల ప్యాకేజీ వచ్చినట్లు తెలిపారు. గురునానక్ సంస్థల వైస్-ఛైర్మెన్, సర్దార్ గగన్‌దీప్ సింగ్ కోహ్లీ ముఖ్య అతిథిగా ఈ కార్యక్రమానికి విచ్చేసి స్వర్గస్తులైన గురు నానక్ విద్యా సంస్థల వ్యవస్థాపక చైర్మన్ సర్దార్ తవిన్ దర్ సింగ్ కోహ్లీ జ్ఞాపకార్థం ప్రతి డిపార్ట్మెంట్ నుండి మెరిట్ సాధించిన మొదటి ఇద్దరు విద్యార్థులకు గోల్డ్ , సిల్వర్ మెడల్స్ ను బహుకరించారు. ఆర్.ఎన్. జయరాజ్, ప్రముఖ శాస్త్రవేత్త , మాజీ ఛైర్మన్ ,చీఫ్ ఎగ్జిక్యూటివ్, న్యూక్లియర్ ఫ్యూయల్ కాంప్లెక్స్, హైదరాబాద్, అణుశక్తి విభాగం ముఖ్య అతిథిగా అమర్‌నాథ్ జులూరి, వైస్-ప్రెసిడెంట్ , గ్లోబల్ హెడ్, ఎంటర్‌ప్రైజ్ క్లౌడ్ అప్లికేషన్స్ - ఎల్ టి ఐ-మైండ్‌ట్రీ వారు జూలై 19న జరిగిన జి.ఎన్.ఐ.టి గ్రాడ్యుయేషన్ , ప్లేస్‌మెంట్ డే వేడుకలకు అతిథిగా హాజరై మెరిట్ విద్యార్థులకు గోల్డ్ ,సిల్వర్ మెడల్స్ ను బహుకరించారు.

# దళితుడిపై దాడి వెనుక ఉన్న సూత్రధారులను అరెస్టు చేయాలి

**- పోలీసులు న్యాయపరమైన విచారణ చేయాలి**

**- న్యాయం జరగకపోతే 25,న చలో నందిపేట్,**

**ఆర్మూర్, అక్షిత ప్రతినిధి:**



ఆర్మూర్, నందిపేట్ మండలం లోని తల్వేద గ్రామంలో ఎస్సీ కులానికి చెందిన పెద్ద పెద్దన్న, వ్యవసాయ పంట పొలంలో కొందరు అగ్రకులానికి చెందిన వారు దౌర్జన్యంగా రోడ్డును కబ్జా చేస్తుండగా అడ్డుకున్న పెద్ద పెద్దన్న పై దాడి చేయించిన సూత్రధారి అవుల్దాపురం సాయిరెడ్డి, పై కేసు నమోదు చేసి కఠినంగా శిక్షించాలని దళిత రాజకీయ పార్టీ 9 ప్రజాసంఘాల జేఏసీ జిల్లా కన్వీనర్ సావెల్ గంగాధర్, సభ్యులు వి ప్రభాకర్, ఎమ్మార్పీఎస్ జిల్లా అధ్యక్షుడు కనకం ప్రమోద్.సిపిఎం ఆర్మూర్ డివిజన్ కార్యదర్శి పల్లెపు వెంకటేష్, ఎమ్మార్పీఎస్ రాష్ట్ర మహిళా అధ్యక్షురాలు పోసాని అన్నారు. తల్వేద గ్రామంలో శనివారం హైదరాబాదులోని చికిత్స పొందుతూ డిశ్చార్జ్ అయిన పెద్ద పెద్దన్నను ప్రజాసంఘాల నాయకులు ఎంఆర్పిఎస్ సిపిఎం నాయకులు పరామర్శించి. వారు మాట్లాడుతూ తల్వేద లో పెద్ద పెద్దన్న వ్యవసాయ భూమి నుంచి దౌర్జన్యంగా రోడ్డు వేయాలని,ప్రయత్నించారన్నారు. హైకోర్టు ఉత్తర్వులు ఉన్న రక్షించవలసిన పోలీసులు పట్టించుకోవడంలేదని విమర్శించారు. పొలంలో రోడ్డు వేయడాన్ని అడ్డుకున్న పెద్ద పెద్దన్న పై దాడికి ప్రణాళిక రచించిన వ్యక్తిని, ఇప్పటివరకు అరెస్టు చేయడం లేదన్నారు.అరెస్టు చేసేంతవరకు ఉద్యమం ఉధృతం చేస్తామని. త్వరలోనే క్యారచరణ ప్రకటిస్తామని ప్రజా సంఘాలు హెచ్చరించాయి.. ఈ కేసులో పక్షపాతంగా వ్యవహరిస్తున్న నందిపేట ఎస్సై రాహుల్ ను. దాడి జరిగిన రోజు అంబులెన్స్ తో పాటు ఇద్దరు కానిస్టేబుల్ లు వచ్చి. దాడికి గురైన పెద్దపెద్దన్నతో ఒరేయ్. నీకు ఏమీ కాలేదు నువ్వు యాక్షన్ చేస్తున్నావురా అంబులెన్స్ దాకా నడుచుకుంటూ రా అని ఇద్దరు కానిస్టేబుల్ అనడం వారిని కూడా వెంటనే సస్పెండ్ చేయాలని వారు డిమాండ్ చేశారు. ఈ కేసులో ఆర్మూర్ ఎసిపి బస్వారెడ్డి విచారణ అధికారిగా ఉంటూ బాధితులు సాయి రెడ్డి, పేరు చెబితేనే ఆగ్రహం వ్యక్తం చేస్తున్నారన్నారని వారు వాపోయారు. అందుకు ఏసిపి బసవ రెడ్డిని ఈ కేసు విచారణ అధికారిగా తొలగించి నిష్పక్షపాతంగా వివరించే మరో ఏసిపిని విచారణ అధికారిగా నియమించాలని వారు డిమాండ్ చేశారు. పెద్ద పెద్దన్న పై దాడి చేయించిన నిందితుడిని కఠినంగా శిక్షించాలని కోరుతూ దళిత సంఘాలు ప్రజా సంఘాల ఆధ్వర్యంలో ఈనెల 25న చలో నందిపేట్ కార్యక్రమాన్ని చేపడుతున్నామని చెప్పారు. నందిపేట్ లో అంబేద్కర్ విగ్రహం నుంచి తహసిల్దార్ కార్యాలయం వరకు వెయ్యి మంది భారీ ర్యాలీ నిర్వహిస్తామన్నారు. ఈ ర్యాలీలో దళిత సంఘాలు, ప్రజా సంఘాలు, బీసీ, మైనార్టీలు పెద్ద సంఖ్యలో పాల్గొనాలని వారు పిలుపునిచ్చారు. అనంతరం తల్వేద గ్రామంలో ప్రజాసంఘాల ఆధ్వర్యంలో బాధితుడు పెద్ద పెద్దన్న ఇంటి నుంచి ర్యాలీగా వెళ్లి అంబేద్కర్ విగ్రహానికి పూలమాలలు వేశారు.ఈ కార్యక్రమంలో జేఏసీ కమిటీ సభ్యులు బి దేవారం, కోటేశ్వరరావు, గంగాధర్, సిపిఎం ఆర్మూర్ పట్టణ అధ్యక్షుడు కుతాడి ఎల్లయ్య, ఎమ్మార్పీఎస్ నిజామాబాద్ నగర అధ్యక్షుడు సుధాకర్, బీసీ సంఘాల నాయకుడు దమ్మన్న స్వామి, నాయకులు నర్సింలు, ప్రవీణ్, పరశు రాం, శ్రీకాంత్, బాధిత కుటుంబ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# మా రోడ్లు పట్టించుకోండి మహాప్రభువు




**మాడుగుల పల్లి అక్షిత ప్రతినిధి :**

నల్గొండ జిల్లా మాడుగుల పల్లి మండలం రోడ్ల పరిస్థితి అధ్వానంగా ఉందని ఈక్కడ ప్రజలు చెబుతున్నారు మండలంలోని పలు గ్రామాలలో వెళ్లాలంటే దారుణమైన పరిస్థితి ఏర్పడింది మాడుగుల పల్లి నుంచి చెరువుపల్లి కీ వెళ్లాలంటే ఇక్కడ రోడ్ల పరిస్థితి మరి దయనీయంగా ఉంది పూర్తిస్థాయిలో ఇంటి నిర్మాణాలు జరిగి అక్కడ నివాసం ఉంటున్న ప్రజలకు రోడ్లు చిన్నపాటి వర్షానికే బురదగా మారి ఆటోలు బైకులు వెళ్లాలంటే ఇబ్బందికరంగా మారిందని కొందరు ఆ రోడ్డు గుండా నడుచుకుంటూ వెళుతున్న వ్యక్తులు కాలుజారి కిందపడి హాస్పటల్ పాలైన రోజులు కూడా ఉన్నాయి అక్కడ ప్రజలు చెబుతున్నారు.ఇకనైనా అధికారులు ఇలాంటి విషయాల పైన దృష్టి పెట్టాలి అంటూ అక్కడ ప్రజలు కోరుకుంటున్నారు. అంతేకాకుండా రోడ్డుకు ఇరుపక్కల చెత్తను వేయటం ఆ చెత్తను తొలగించకుండా అలాగే ఉండటం వలన, ఆ చెత్త నీరు ఎక్కువ రోజులు నిలువ ఉండటం వలన దోమలు అక్కడే ఎక్కువ శాతం నివసించి రాత్రి సమయంలో విపరీతమైన దోమలు వస్తున్నాయని. కనీసం దోమల ముందు కొట్టని పరిస్థితులు ఎదుర్కొంటున్నామంటూ అక్కడ ప్రజలు చెబుతున్నారు. అక్కడ నివసించే ప్రజలను దోమలు కొట్టడం వలన డెంగ్యూ మలేరియావచ్చే అవకాశాలు కూడా ఉంటాయని వెంటనే అధికారులు నాయకులుఈ బురద రోడ్లలో కనీసం నీరు నిలవ లేకుండా వాటిని పూడ్చే విధంగా అయినా చేయాలని కోరుకుంటున్నారు వర్షాకాలం కావడం వలన చిన్నపాటి వర్షానికి రోడ్లు మరి ఇబ్బందికరంగా మారాయని ఇకనైనా అధికారులు ఇలాంటి విషయాల పైన అధికారులు మరియు నాయకులు చర్యలు తీసుకోవాలని ప్రజలు కోరుకుంటున్నారు.



# ఖమ్మం జిల్లాకు పరిమితమైన ఎడమ కాలువ నీరు

**సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకుబ్**

**గరిడేపల్లి అక్షిత న్యూస్.**



ఎడమ కాలువ నీరు ఖమ్మం జిల్లాకు మాత్రమే పరిమితమయ్యాయని సిపిఎం మండల కార్యదర్శి ఎస్ కే యాకుబ్ అన్నారు. శనివారం రోజు గరిడేపల్లి మండల విలేకరుల సమావేశంలో మాట్లాడుతూ తాగునీటి అవసరాల కోసం ఎన్ఎస్పీ అధికారులు శుక్రవారం ఉదయం 8 గంటలకు నాగార్జునసాగర్ ఎడమ కాలువకు 1000 క్యూసెక్కుల నీటిని విడుదల చేశారు. ఈ నీళ్ళని ఖమ్మం జిల్లాలోని పాలేరు రిజర్వాయర్ కు మాత్రమే పంపడం సబబు కాదు. నల్గొండ జిల్లాలో బోర్లు, బావులు, చెరువులు, కుంటలు ఉన్న చుక్కనీరు రానివ్వకుండా గత ప్రభుత్వం చేసినట్లుగా పోలీస్ బందోబస్తు మధ్య ఖమ్మం జిల్లాకు తరలించడం అన్యాయం అన్నారు. గత బిఆర్ఎస్ ప్రభుత్వం చేసిన తప్పిదమే కాంగ్రెస్ ప్రభుత్వం చేయడం దురదృష్టకరమన్నారు. తుమ్మల నాగేశ్వరావు చొరవతో ఏ విధంగా ఖమ్మం జిల్లాకి నీరు వెళ్తుందో అదే విధంగా స్థానిక మంత్రి ఉత్తమ్ కుమార్ రెడ్డి చొరవతో నల్గొండ జిల్లా రైతాంగానికి కూడా నీరు అందించి ఇక్కడున్న బావులు, చెరువులు, కుంటలు నింపాలని డిమాండ్ చేశారు. పాలేరు మాదిరిగా ఇక్కడ రైతాంగానికి కూడా నీరు వదలడం వల్ల అడుగంటిపోయిన బోర్లు, బావులలో నీరు చేరి వ్యవసాయానికి ఎంతో కొంత ఆసరా అవుతుంది అన్నారు. ఎడమ కాలువ కింద ఉన్న చెరువులు, కుంటలు అన్ని నింపకపోతే సిపిఎం పార్టీ ఆధ్వర్యంలో ధర్నాలు, రాస్తారోకోలు చేస్తామన్నారు.

## పెండింగ్ కేసులు త్వరగా విచారణ చేయాలి : డిసిపి రాజేష్ చంద్ర

**యాదాద్రి భువనగిరి అక్షిత ప్రతినిధి :**

యాదాద్రి భువనగిరి జోన్ లోని పోలీస్ స్టేషన్ లలో పెండింగ్ లో వున్న కేసులు త్వరగా పూర్తి విచారణ చేయాలని యదాద్రి-భువనగిరి జోన్ డిప్యూటీ కమిషనర్ ఆఫ్ పోలీస్ ఎం.రాజేశ్ చంద్ర పోలీసులను ఆదేశించారు. శనివారం భువనగిరి హెడ్ క్వార్టర్ లో యాదాద్రి భువనగిరి జోన్ లోని పోలీస్ స్టేషన్ల అడిషనల్ డీసీపీ, ఎసిపి, సీఐలు, ఎస్ఐలతో క్రైమ్ రివ్యూ సమావేశం నిర్వహించారు. ఈ సందర్భంగా డిసిపి మాట్లాడుతూ దొంగతనాలకు సంబంధించిన కేసులలో వాటిని ఛేదించడం గురించి తెలుపుతూ దొంగతనాలు జరగకుండా తీసుకోవల్సిన జాగ్రత్తలు సూచించారు. జోన్ పరిధిలో పలు కేసులలో సంబంధిత వ్యక్తులపై కేసు నమోదై కోర్టుకు హాజరు కావలసినవారు తప్పకుండా కోర్టు నిర్దేశించిన సమయం ప్రకారం హాజరు కావాలని చెప్పారు. గత చివరి మూడు నెలలలో కోర్టుకు సమయం ప్రకారం హాజరు కానీ 61మందిని కోర్టువారి ఆదేశాల మేరకు జైలు కు పంపించడం జరిగిందన్నారు. స్టేషన్ కు వచ్చిన, పై అధికారుల నుండి వచ్చిన పిర్యాదులను తక్షణమే స్పందించి పరిష్కరించాలని ఆదేశించారు.



# భారీ వర్షాల నేపథ్యంలో ఆస్తి, ప్రాణ నష్టం జరగకుండా ముందస్తు చర్యలు చేపట్టాలి

## -జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్



**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

భారీ వర్షాల నేపథ్యంలో ఆస్తి ప్రాణ నష్టం జరగకుండా అన్ని ముందస్తు చర్యలు చేపట్టాలని జిల్లా కలెక్టర్ ముజమ్మిల్ ఖాన్ అన్నారు. శనివారం టెలీ కాన్ఫరెన్స్ ద్వారా రెవిన్యూ మునిసిపల్ పంచాయతీ రాజ్ ఇర్రిగేషన్ అధికారులకు చేపట్టాల్సిన చర్యలపై కలెక్టర్ దిశానిర్దేశం చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ జిల్లాలో ఎడతెరిపి లేకుండా వర్షాలు కురుస్తున్నందున అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. డ్రెయిన్స్ లలో నీటి ప్రవాహానికి అడ్డంకులు కలగకుండా ప్రతి డ్రెయిన్ నుండి వర్షపు నీరు ఆటంకం లేకుండా ప్రవహించేలా చూడాలన్నారు. జిల్లాలోని నీటి వనరుల నిరంతర పర్యవేక్షణ చేయాలన్నారు. రిజర్వాయర్ చెరువుల నీటి నిల్వలు ఎప్పటికప్పుడు పరిశీలించాలని ఆయన తెలిపారు. పొంగుతున్న వాగులు నిండివున్న చెరువుల వల్ల ఎలాంటి ప్రమాదాలు జరగకుండా జాగ్రత్తలు తీసుకువాలన్నారు. నీటి ప్రవాహం ఉన్న వంతెనలు కల్వర్టుల వద్ద రాకపోకలు నిలిపి బారికేడ్లు సైన్ బోర్డులు ఏర్పాటుచేయాలని బాధ్యత గల అధికారులు పర్యవేక్షణ చేయాలన్నారు. కూలిపోయే ఇళ్లలో నివసిస్తున్న వారిని సురక్షిత ప్రాంతాలకు తరలించాలన్నారు. లోతట్టు ప్రాంతాల ప్రజలకు పాఠశాల గ్రామ పంచాయతీ ప్రభుత్వ భవనాలను గుర్తించి పునరావాస కేంద్రాల ఏర్పాటు చేయాలన్నారు. పునరావాస కేంద్రాల వద్ద వైద్య శిబిరాల ఏర్పాటు చేయాలన్నారు. విద్యుత్ వైర్లు తెగిపోతే వెంటనే మరమ్మత్తులు చేయాలని వ్రేలాడే విద్యుత్ తీగలు ఇండ్ల పై నుండి వెళ్లే తీగలు రక్షణ లేని ట్రాన్స్ఫార్మర్ల పట్ల అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని విద్యుత్ షాక్ లతో ఎలాంటి ప్రాణనష్టం వాటిల్లకుండా అన్ని ముందస్తు చర్యలు తీసుకోవాలని అన్నారు. పారిశుద్ధ్యం పై ప్రత్యేక చర్యలు తీసుకోవాలని నీరు నిల్వలు ఉండకుండా చెత్త నిల్వలు లేకుండా చూడాలన్నారు. రెవిన్యూ పోలీస్ పంచాయతీ రాజ్ విద్యుత్ మునిసిపల్ ఇర్రిగేషన్ తదితర శాఖల అధికారులు క్షేత్ర స్థాయిలో అందుబాటులో ఉండాలని సమన్వయంతో పనిచేయాలని కలెక్టర్ ఆదేశించారు. ఈ టెలీ కాన్ఫరెన్స్ లో అదనపు కలెక్టర్ డి. మధుసూదన్ నాయక్ ఖమ్మం నగరపాలక సంస్థ కమీషనర్ అభిషేక్ అగస్త్య ఇర్రిగేషన్ సిఇ విద్యాసాగర్ విద్యుత్ ఎస్ఇ సురేందర్ ఆర్డీవోలు ఎంపిడిఓ లు తహశీల్దార్లు మునిసిపల్ కమిషనర్లు అధికారులు పాల్గొన్నారు.

# సిద్దిపేట మెడికల్ కాలేజ్ ను తనిఖీ చేసిన సిద్దిపేట నియోజకవర్గ ఇంచార్జ్ పూజల హరికృష్ణ.



**అక్షిత న్యూస్ సిద్దిపేట జిల్లా:**

సిద్దిపేట జిల్లా కేంద్రంలో గల స్థానిక సిద్దిపేట మెడికల్ కాలేజీలో సరియైన ఆహారం అందించడం లేదని, విద్యార్థులు పూజల హరికృష్ణ దృష్టికి తీసుకురాగా సిద్దిపేట నియోజకవర్గ కాంగ్రెస్ పార్టీ ఇంచార్జ్ పూజల హరికృష్ణ అకస్మాత్తుగా మెడికల్ కాలేజ్ ను సందర్శించడం జరిగింది. క్యాటీన్ లో విద్యార్థులకు నాణ్యత లేని ఆహారాన్ని , కూర్చోవడానికి సరిఅయిన టేబుల్స్ కూడా లేకపోవడాన్ని గమనించారు, అనంతరం విద్యార్థులను కలిసి వారి సమస్యలను అడిగి తెలుసుకోగా అన్నం సరిగా ఉండడం లేదని, నూకల ఉన్న అన్నం పెడుతున్నారు అని, నీళ్ళలాంటి కూరలు పెడతారు అని వాపోయారు, విద్యార్థులు క్యాటీన్ వాళ్ళను ప్రశ్నిస్తే ఎలనగా మాట్లాడడం ఎవరికి చెప్తారో చెప్పుకోండి అనే సమాధానాలు వస్తున్నాయి అని విద్యార్థులు హరికృష్ణ కి చెప్పడం జరిగింది, దీని పైన వెంటనే ఉన్నత అధికారుల దృష్టికి కలెక్టర్ దృష్టికి తీసుకెళ్ళి ఈ సమస్యలను వెంటనే పరిష్కరిస్తా అని పూజల హరికృష్ణ గారు విద్యార్థులకు మనో ధైర్యన్నీ ఇచ్చారు.

# అంగన్వాడీ కేంద్రాల్లో ప్రీ ప్రైమరీ విద్య...

**జనగామ/ బచ్చన్నపేట, అక్షిత ప్రతినిధి:**

ప్రతి అంగన్వాడీ కేంద్రంలో ప్రీ ప్రైమరీ విద్యను అందించనున్నట్లు జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ అన్నారు. శనివారం నాడు, జిల్లాలోని బచ్చన్నపేట మండలంలోని కొన్నె గ్రామంలోని అంగన్వాడీ కేంద్రాన్ని జిల్లా కలెక్టర్ రిజ్వాన్ బాషా షేక్ సందర్శించి, చిన్నారుల అక్షరాభ్యాసంలో ముఖ్య అతిథిగా పాల్గొన్న కలెక్టర్ కు కేంద్రంలోని చిన్నారులు పుష్పగుచ్ఛాలతో స్వాగతం పలికారు. ఈ సందర్భంగా అంగన్వాడీ కేంద్రంలో పూలమొక్కను నాటి, జ్యోతి ప్రజ్వలన గావించి అక్షరాభ్యాస కార్యక్రమాన్ని ప్రారంభించారు. ఈ నేపథ్యంలో అంగన్వాడీలోని 3 ఏళ్ల చిన్నారులకు అక్షరాభ్యాసం చేశారు. అనంతరం జిల్లా కలెక్టర్ మాట్లాడుతూ.. అంగన్వాడీ కేంద్రంలోని ప్రీ ప్రైమరీ విద్యకు సంబంధించిన మెటీరియల్ ను పరిశీలించి, సంబంధిత టీచర్లను అభినందించారు. ఈ క్రమంలో బొమ్మరిల్లు, కార్నర్స్, ప్రొఫైల్ బ్యాగ్స్, జూ పార్క్ వంటి ప్రీ ప్రైమరీ విద్యా మెటీరియల్ ను తనిఖీ చేశారు. అలాగే పిల్లలు చెప్పే కథలను, అంగన్వాడీలో చిన్నారులకు నిర్వహించే తదితర కార్యక్రమాలను పర్యవేక్షించారు. అదే విధంగా చిన్నారుల తల్లులతో సమావేశం నిర్వహించి, 3-5 ఏళ్ల వయసు గల పిల్లలు అంగన్వాడీల్లో ఉండాలన్నారు. వారికి ప్రీ ప్రైమరీ విద్యను అందించేందుకు శిక్షణ పూర్తైన అంగన్వాడీ టీచర్లు అందుబాటులో ఉన్నారని పేర్కొన్నారు. అలాగే పిల్లల ఎదుగుదలపై అవగాహన కల్పించారు. వారవారం కేంద్రానికి వచ్చి తమతమరి పిల్లల వయసుకు తగ్గ ఎత్తు, బరువు కొలతలను పర్యవేక్షించాలని సూచించారు. ఆరోగ్యలక్ష్మి పథకం కింద అందించే పౌష్టికాహారం గురించి, కేంద్రాలకు వచ్చే భోజనం తింటున్నారా? లేదా? అని గర్భిణీలు, బాలింతలను అడిగి తెలుసుకున్నారు. ఈ క్రమంలో ప్రతి రోజూ ఐదు సార్లు శు చిరుచికరమైన ఆహారాన్ని తీసుకోవాలని, గుడ్లు, పాలు, పప్పు వంటి బలమైన భోజనాన్ని తినాలని, తల్లీబిడ్డలు ఆరోగ్యవంతంగా ఉండాలని సూచించారు. అనంతరం స్థానిక (బచ్చన్నపేట) మండలంలోని టీజీ మోడల్ పాఠశాలను సందర్శించి, తల్లిదండ్రులు-ఉపాధ్యాయుల సమావేశంలో ముఖ్య అతిథిగా పాల్గొన్నారు. ఈ నేపథ్యంలో మధ్యాహ్న భోజన పథకం కింద విద్యార్థులకు అందించే ఆహారాన్ని పర్యవేక్షించి, నాణ్యమైన సరకులతో నిత్యం పరిశుభ్రతా చర్యలు పాటిస్తూ, విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి భోజనాన్ని



అందించాలని సూచించారు. ఈ సందర్భంగా కలెక్టర్ మాట్లాడుతూ.. అమ్మ ఆదర్శ పాఠశాలల కమిటీల కింద ఉన్న తల్లిదండ్రులు పాఠశాలలను సందర్శించి, విద్యార్థుల అకాడమిక్ కు సంబంధించిన మార్కులను, మధ్యాహ్న భోజన తయారీని పరిశీలించాలని సూచించారు. ప్రతి నెలలో మూడవ శనివారం నిర్వహించే పేరెంట్-టీచర్ సమావేశంలో పాఠశాలకు సంబంధించి ఏమైనా సమస్యలు ఉంటే చర్చించాలని, వాటిపై చర్యలు తీసుకొని పరిష్కరించాలని వివరించారు. అలాగే పేరెంట్ - టీచర్ సమావేశంలో చర్చించే సమస్యలను, పరిష్కరించిన వాటికి సంబంధించి రిజిస్టర్లను నిర్వహించి, వాటిలో నమోదు చేయాలని తెలిపారు. ఒక పీటీఎంలో గుర్తించిన సమస్య లను ఎంత వరకు పరిష్కరించగలిగామో తరువాత జరిగే పీటీఎంలో పరిశీలించుకోవాలని తెలిపారు. అదే విధంగా కలెక్టర్ విద్యార్థులతో మాట్లాడారు. మధ్యాహ్న భోజనం ఎలా ఉంది? ఉపాధ్యాయులు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటున్నారా? ప్రతి రోజూ బడికి హాజరవుతున్నారా? అని విద్యార్థులను అడుగగా, మధ్యాహ్న భోజనం బాగుందని, టీచర్లు చెప్పే పాఠాలను శ్రద్ధగా వింటున్నామని, ప్రతి రోజూ బడికి వస్తున్నామని విద్యార్థులు కలెక్టర్ కు వివరించారు. ఈ కార్యక్రమంలో డీడబ్ల్యూఓ జయంతి, డీఈఓ రాము, జీసీడీఓ గౌసియా బేగం, సీడీపీఓ రమాదేవి, తహసిల్దార్ విశాలాక్షి, ఎంపీడీవో రఘురామకృష్ణ, బచ్చన్నపేట మోడల్ స్కూల్ ప్రిన్సిపాల్ కృష్ణవేణి, పంచాయతీ కార్యదర్శి అనిల్ రాజ్, అంగన్వాడి సూపర్వైజర్ కవిత, సంబంధిత అధికారులు, అంగన్వాడీ టీచర్స్, ఉపాధ్యాయులు, విద్యార్థిని, విద్యార్థులు, పాల్గొన్నారు.

# ఘనంగా కాంగ్రెస్ నేత గుడిపూడి జగదీష్ జన్మదిన వేడుకలు

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**

ఖమ్మం నగరం కాంగ్రెస్ పార్టీ నాయకులు గుడిపూడి జగదీష్ పుట్టినరోజు సందర్భంగా గుడిపూడి జగదీష్ అభిమానుల ఆధ్వర్యంలో పుట్టినరోజు వేడుకలు నిర్వహించారు. మజీద్ దగ్గర కాంగ్రెస్ దిమ్మ సెంటర్ దగ్గర యాపచెట్టు సెంటర్ దగ్గర ఏర్పాటు చేసిన ప్రజలతో కలిసి కేక్ కట్ చేయించి శాలువాలతో సన్మానాలు చేసి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమంలో ప్రజలు ముఖ్య నాయకులు కార్యకర్తలు ముఖ్యంగా జగదీష్ అనుచరులు భారీ ఎత్తున పాల్గొని జగదీష్ జన్మదిన శుభాకాంక్షలు తెలియజేయడం జరిగింది. తదనంతరం స్టేషన్ రోడ్ లోని అనాధలకు అభాగ్యులకు నిరాశ్రయులకు యాచకులకు అన్నదాన కార్యక్రమం నిర్వహించారు. ఈ అన్నదాన కార్యక్రమం జగదీష్ వారి ముఖ్య అనుచరులు దగ్గరుండి అందరికీ అన్నం పెట్టడం జరిగింది. ఈ కార్యక్రమాలను చూసి జగదీష్ భావోద్వేగంకు గురై మీ ప్రేమ అనురాగాలు ఎల్లప్పుడూ ఇలాగే కొనసాగాలని ఆ భగవంతుడు దయతో డివిజన్ ప్రజల అండతో మీకు ఎల్లప్పుడూ అందుబాటులో ఉంటూ నాకు అవకాశం వచ్చినప్పుడల్ల డివిజన్ ప్రజలందరికీ సేవ చేస్తానని తెలిపారు.



# ఆలీస్ ఇంటర్ నేషనల్ మినిస్ట్రీస్ తెలంగాణ అధ్యక్షులుగా బిషప్పు దుర్గం ప్రభాకర్

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

శనివారంసూర్యాపేట పట్టణ కేంద్రం ఖాసీంపేట నందు బేతెస్థ మినిస్ట్రీస్ 17 వ వార్షికోత్సవం సందర్భంగా ఏర్పాటు చేసిన సమావేశంలో ముఖ్య అతిధి గా ఆలీస్ ఇంటర్ నేషనల్ మినిస్ట్రీస్ మెల్ బోర్న్ - ఆస్ట్రేలియా,సంస్థ ఫౌండర్ మరియు చైర్మన్ సిస్టర్ ఆలీస్ మద్దినేని పాల్గొని ఆ యొక్క సంస్థను ఇండియా లో ప్రారంభోత్సవం చేసి, బిషప్ దుర్గం ప్రభాకర్ ను తెలంగాణ రాష్ట్ర అధ్యక్షులు గా ప్రకటించారు.ఈ సందర్భంగా బిషప్ దుర్గం ప్రభాకర్ మాట్లాడుతూ నాపై నమ్మకం ఉంచి బాధ్యతలు అప్పచెప్పిన అంతర్జాతీయ చైర్మన్ కు కృతజ్ఞతలు తెలుపుతూ, సామాజిక అభివృద్ధి కొరకు నా వంతు కృషి చేస్తానని అన్నారు.ఈ కార్యక్రమం నకు ప్రసంగికులుగా పాస్టర్ సి. హెచ్. డేవిడ్ న్యూ కవనేంట్ చర్చ్ బాపట్ల, పాస్టర్ సి. హెచ్. శ్యామ్ ప్రసాద్ ఆంధ్ర -తెలంగాణ రాష్ట్రాల కో -ఆర్డినేటర్, బ్రదర్ ఇమ్మానియెల్,బిషప్




జాన్ కాంతారావు,సూర్యాపేట పట్టణ అధ్యక్షులు రెవ. ఇంజమూరి గాబ్రియేల్, సూర్యాపేట నియోజకవర్గ పాస్టర్స్ అధ్యక్షులు రెవ. డా. జలగం జేమ్స్, రెవ. డా. పంది మార్క్,పాస్టర్ ఉటుకూరి రాజు,రెవ. నంగునూరి జాన్సన్, పరంజ్యోతి, తుంగతుర్తి నియోజకవర్గం అధ్యక్షులు బ్రదర్ మందుల బాబు రావు, పాల్వాయి అజయ్, వల్లెపు సురేష్, కొమ్ము హొసనా పాల్గొన్నారు.

# అధికారులు అప్రమత్తంగా ఉండాలి

## అనుమతి లేకుండా కార్యస్థానం విడిచి వెళ్ళకూడదు.

## కంట్రోల్ రూమ్ నెంబరు 6281492368.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**సూర్యాపేట, అక్షిత ప్రతినిధి:**

భారీ వర్షాలకుఅధికారులుఅప్రమత్తంగా ఉండాలని జిల్లా కలెక్టర్ తెజస్ నందలాల్ పవార్ తెలిపారు. శుక్రవారం వెబెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా సంబంధిత అధికారులకు కలెక్టర్ ఆదేశించారు. ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ తేజస్ నందు లాల్ పవర్ మాట్లాడుతూ మన జిల్లాలో వర్షపాతం ఉన్నందువల్ల అధికారులు అప్రమత్తంగా ఉండాలని తెలిపారు. ప్రతి అధికారి తమ విధులు నిర్వహించే కార్య స్థానాల్లో అందుబాటులో ఉండాలని ఆదేశించారు. గ్రామాలలో, మున్సిపాలిటీలలో పురాతన ఇళ్లను గుర్తించి ఇల్లలో ఉండే ప్రజలను సురక్షిత ప్రాంతాలకు వెళ్లే విధంగా చర్యలు తీసుకోవాలన్నారు. వర్షాల కారణంగా కాజ్వేలపై, రోడ్లపై ప్రవాహాలు ప్రవహిస్తున్నప్పుడు ప్రజలను అప్రమత్తం చేయాలని అధికారులకు ఆదేశించారు. గ్రామపంచాయతీ అధికారులు, రెవెన్యూ, పోలీసు అధికారులు ప్రవాహాలు జరిగే చోట సిబ్బందిని పెట్టాలన్నారు. అలాగే ప్రజలు గుర్తించేలా ఎర్రజెండాలు, డేంజర్ బోర్డు, ఫ్లెక్సీలను వాగులు కల్వర్టుల వద్ద ప్రమాద సూచిక బోర్డులను పెట్టాలని సూచించారు. చేపల వేటకు వెళ్ళరాదని, అత్యవసర పరిస్థితులలో అందుబాటులో గజ ఈతగాళ్లను అందుబాటులో ఉంచాలని మత్యశాఖ ఏడికి ఆదేశించారు. ప్రధానోపాధ్యాయులు, ఉపాధ్యాయులు పాత పాఠశాలలు, శిధిలమైన భవనాలు గుర్తించి తాళం వేయాలని డీఈవో అశోక్ ఆదేశించారు. రోడ్లకు ఇరువైపుల ఉన్న చెట్లు వర్షాల వల్ల పడిపోయినట్ల అయితే వెంటనే తొలగించే విధంగా ఆర్ అండ్ బి అధికారులు చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. వైద్యశాఖ అధికారులు గ్రామాలలో వేలాడుతున్న కరెంటు వైర్లను సరి చేయాలని అలాగే విద్యుత్ సరఫరా అంతరాయం కలగకుండా చూడాలని కలెక్టర్ విద్యుత్ శాఖ అధికారులకు ఆదేశించారు. లోతట్టు ప్రాంతాలను గుర్తించి ప్రజలను సురక్షిత ప్రాంతాలకు తరలించే చర్యలు తీసుకోవాలని కలెక్టర్ తెలిపారు. మున్సిపల్ కమిషనర్లు,గ్రామపంచాయతీ కార్యదర్శులు పరిశుద్యం పనులను నిరంతరం పరివేక్షిస్తూ పట్టణాలను గ్రామాలను పరిశుభ్రంగా ఉంచాలని అధికారులు ఎప్పుడు గ్రామంలో అందుబాటులో ఉండలాని కమిషనర్లకు పంచాయతీ సెక్రెటరీ ఆదేశించారు. ఏ యన్ యమ్ స్థాయి నుండి మెడికల్ ఆఫీసర్ వరకు సీజన్.వ్యాధులుప్రబలకుండాఉండేందుకుతగుచర్యలుతీసుకోవాలనికలెక్టర్ఆదేశించారు.వర్షాలుకురుస్తున్ననేపథ్యంలో అత్యవసర సేవలకు ప్రజలు జిల్లా కలెక్టర్ కార్యాలయంలో ఏర్పాటు చేసిన కంట్రోల్ రూమ్ నెంబరు 6281492368 కు కాల్ చేయాలని కలక్టర్ తేలిపారు. వర్షాల కారణంగా జిల్లా అధికారులందరూ అప్రమత్తంగా అందుబాటులో ఉండాలని కలెక్టర్ వే బెక్స్ వీడియో కాన్ఫరెన్స్ ద్వారా తెలిపారు.




# నేడు మేఘ ఉచిత వైద్య శిబిరం

**నకిరేకల్ అక్షిత ప్రతినిధి**



రామన్నపేట మండల కేంద్రంలోని రోహిత్ చెవి, ముక్కు, గొంతు, కంటి హాస్పిటల్ నల్లగొండ వారి ఆధ్వర్యంలో ఉచిత వైద్య శిబిరాన్ని మథర్ థెరిస్సా ఇంగ్లీష్ మీడియం హైస్కూల్ లో నేడు నిర్వహిస్తున్నామని ఈఎన్ టి వైద్య నిపుణులు డాక్టర్ ఇమ్మానుయేల్ తెలిపారు.శనివారం మండల కేంద్రంలోని విలేకరులతో మాట్లాడుతూ ఆదివారం ఉదయం 9 గంటల నుంచి మధ్యాహ్నం రెండు గంటల వరకు ఉచిత కంటి, చెవి, ముక్కు, గొంతు వినికిడి పరీక్షలు, ఎండోస్కోపిక్ పరీక్షలు, వైద్య పరీక్షలు నిర్వహిస్తామని పరిసర గ్రామాల ప్రజలు వైద్య శిబిరాన్ని వినియోగించుకోవాలని ఆయన కోరారు.కోబ్లేషన్ ద్వారా అమెరికా టెక్నాలజీతో నొప్పి లేకుండా, రక్తం పోకుండా ఆపరేషన్, టాన్సిలెక్టమీ, ఎడినాయిడెక్టమీ, గురక శాశ్వత నివారణ ఆపరేషన్, స్వరపేటిక కణతుల ఆపరేషన్, చెవిలో వినికిడి పరీక్ష,ముక్కులో కండరాలు తగ్గింపు, కొండనాలుక తగ్గింపు, జర్మని మైక్రోస్కోప్ ద్వారా చెవి ఆపరేషన్, రోహిత్ చెవి, ముక్కు, గొంతు, కంటి హాస్పిటల్ లేజర్ సెంటర్ అత్యాధునిక పరికరాల ద్వారా అనుభవజ్ఞులైన డాక్టర్ల ద్వారా వైద్య సేవలు నిర్వహిస్తామన్నారు.రోహిత్ చెవి, ముక్కు, గొంతు, కంటి హాస్పిటల్ నందు కన్ను, చెవి, ముక్కు, గొంతు ఆపరేషన్లు చేస్తామన్నారు. అన్ని రకముల కంటి పరీక్షలు పిల్లలకు, పెద్దలకు చేస్తామన్నారు. ఈ వైద్య శిబిరంలో ఈ ఎన్ టి వైద్య నిపుణులు డాక్టర్ నీతిషా, డాక్టర్ రోహిత్ పరీక్షిస్తారని అయన తెలిపారు. ఈ శిబిరాన్ని అందరూ సద్వినియోగం చేసుకోవాలని కోరారు.

# మెరుగైన విద్య కోసం తల్లిదండ్రులు భాగస్వాములు కావాలి.

**కోదాడ అక్షిత ప్రతినిది**

పాఠశాల సర్వతోముఖా భివృద్ధికి, విద్యార్థులకు మెరుగైన విద్యను అందించడానికి బాధ్యులతో ఉపాధ్యాయులు పనిచేయడంతో పాటు తల్లిదండ్రులు భాగస్వాములు కావాలని శనివారం కోదాడ పట్టణంలో జిల్లా పరిషత్ ఉన్నత పాఠశాల లో నిర్వహించ ంచిన తల్లిదండ్రులు ఉపాధ్యాయుల సమావేశంలో పాల్గొని మాట్లాడినారు. పాఠశాలలో మంచినీటి వసతి సదుపాయం, మధ్యాహ్న భోజనం రుచి శుచి గా ఉండాలని విద్యార్థులు తమ ఫలితాలు సాధించడానికి ఉపాధ్యాయులు కృషి చేయాలని తల్లిదండ్రులు తమ అభిప్రాయాన్ని తెలియజేశారు. విద్యార్థుల హాజ రు, ప్రవర్తన, పాఠశాల లో వసతుల కల్పన, అభివృద్ధి గురించి చర్చించడం జరిగింది. ప్రతినెల మూడవ శనివారం తల్లిదండ్రులు సమావేశానికి హాజరు కావాలని, ఇంటిదగ్గర విద్యార్థులను తల్లిదండ్రులు చదివించడానికి శ్రద్ధ వహించాలని పాఠశాల ఇన్చార్జి ప్రధానోపాధ్యాయులు మార్కండేయులు కోరారు. పాఠశాల ఉపాధ్యాయులు లింగయ్య, రామకృష్ణ, పూర్ణచంద్రరావు, బడుగుల సైదులు, జానకి రామ్, పాండు రంగయ్య, వీర బ్రహ్మాచారి, వేణు, నరసయ్య, ముక్తర్, హేమలత, తల్లిదండ్రులు ఉపాధ్యాయులు పాల్గొన్నారు.



# అక్రమ నిర్మాణాల తొలగింపు....

## హై కోర్టు ఆదేశాలతో భద్రకాళి చెరువు

## ఎఫ్ టి ఎల్ పరిధిలోని నిర్మాణాల తొలగింపు....

**వరంగల్, అక్షిత బ్యూరో:**

హై కోర్ట్ ఆదేశాల మేరకు జిల్లా స్థాయి టాస్క్ ఫోర్స్ ఆధ్వర్యంలో టౌన్ ప్లానింగ్, రెవెన్యూ, ఇరిగేషన్ అధికారులు, పోలీసుల వారి సహకారంతో శనివారం ఉదయం వరంగల్ నగరంలోని భద్రకాళి చెరువు ఎఫ్ టి ఎల్ పరిధిలో అక్రమ నిర్మాణాలైన 28 ఏసీ షేడ్స్, 78 కాంపౌండ్ వాల్స్ ను తొలగించడం జరిగింది. సిటీ ప్లానర్ వెంకన్న సారధ్యంలో భద్రకాళి బండ్ సమీపం లోని ఎఫ్ టి ఎల్ పరిధి లోగల నిర్మాణాలైన జయ నర్సింగ్ కాలేజ్ నుండి భద్రకాళి బండ్ వరకు, సంతోషిమాత కాలనీ నుండి బొంది వాగు నాలా వరకు ఎఫ్ టి ఎల్ పరిధి లో ఉన్న ఏసీ షేడ్స్, కాంపౌండ్ వాల్స్ తొలగించారు.

# నెక్కొండ ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించిన డిప్యూటీ డిఎంహెచ్వో డాక్టర్ గోపాలరావు

**వరంగల్, అక్షిత బ్యూరో:**

నెక్కొండ మండలం ఏనుగల్లు తిరుపతండ గవి చర్ల తీగరాజుపల్లె సబ్ సెంటర్లను శనివారం సందర్శించారు ఈ సందర్భంగా డాక్టర్ గోపాలరావు మాట్లాడుతూ వర్షాకాలంలో వివిధ రకాల అంటువ్యాధులు సోకే అవకాశం ఎక్కువగా ఉందని ఆరోగ్య విషయాలపై ప్రజలకు అవగాహన కల్పించాలని ఆరోగ్య సిబ్బందికి తెలిపారు ఈ కార్యక్రమంలో ఏఎన్ఎంలు ఆశ కార్యకర్తలు ఆరోగ్య సిబ్బంది తదితరులు పాల్గొన్నారు అనంతరం సంగం ప్రాథమిక ఆరోగ్య కేంద్రాన్ని సందర్శించి ఆరోగ్య సిబ్బందికి పలు సూచనలు చేశారు సిబ్బంది పాల్గొన్నారు.

# అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమం

**మాడుగుల పల్లి అక్షిత ప్రతినిధి:**

మండలం గుర్రప్పగూడెం,కోయలపాడు గ్రామాలలోని అంగన్వాడి కేంద్రాలలో 15నుంచి20వ తేదీ వరకు నిర్వహించుచున్న అమ్మ మాట అంగన్వాడి బాట కార్యక్రమంలో భాగంగా ఈసిసిఈ డే సందర్భంగా పిల్లల తల్లిదండ్రులను పిలిచి వారికి టి ఎల్ ఎంమ్ మెటీరియల్ తో అవగాహన కల్పించడం జరిగింది.ఈ కార్యక్రమంలో ఏ డబ్ల్యూ టి లు రాములమ్మ, పార్వతమ్మ,ఏ డబ్ల్యు హెచ్ లు నర్సమ్మ,జ్యోతి, అంగన్వాడి పిల్లలు, తల్లిదండ్రులు తదితరులు పాల్గొన్నారు.

# ఖమ్మం జిల్లా ప్రభుత్వ ఆసుపత్రిలో నిర్లక్ష్యం

## -ఖమ్మం జిల్లాల ముగ్గురు మంత్రులున్న పట్టించుకోని వైనం

**ఖమ్మం /అక్షిత బ్యూరో :**



ఖమ్మం జిల్లా పాలేరు నియోజకవర్గంలోని వెంకటగిరి గ్రామానికి చెందిన బి వెంకటమ్మ (70) కూలి పనికి వెళ్లగా పాము కాటు వేయడంతో ఆందోళన చెందిన తోటి కూలీలు హుటా హుటిన ఖమ్మం జిల్లా కేంద్రం లోని ప్రభుత్వ ఆసుపత్రికీ తరలించారు. పాము కాటుకు గురైన మహిళను అక్కడ డాక్టర్లు పట్టించుకోకపోగా అడిగిన వారిపై ఏమి కాదులే అంటూ దురుసుగా సమాధానం ఇస్తున్నారని కుటుంబ సభ్యులు వాపోయారు.ఖమ్మం జిల్లా కేంద్రంలోని ప్రభుత్వ ఆసుపత్రి లో ముగ్గురు మహిళ డాక్టర్లు ఉన్న వెంకటమ్మ విషయం లో ఎందుకు నిర్లక్ష్యం వహిస్తున్నారని వారి బంధువులు ప్రశ్నిస్తున్నారు.పాము కాటుకు గురైన మహిళను ప్రభుత్వ ఆసుపత్రికి తీసుకువస్తే పట్టించుకునే వారే లేరని ముగ్గురు మహిళల డాక్టర్లు గదిలో కూర్చొని ముచ్చట్ల తో కాలయాపన చేస్తున్నారని అక్కడి పేషంట్ల బంధువులు ఆరోపిస్తున్నారు.దవాఖానకు వచ్చే రోగులతో కూడ సిబ్బంది దురుసుగా మాట్లాడుతున్నారని స్థానికులు ఆరోపిస్తున్నారు. ఖమ్మం జిల్లాలో ముగ్గురు మంత్రులు ఉన్న ప్రభుత్వ హాస్పిటల్ పనితీరును పట్టించుకోవడంలేదని వారు ఆవేదన వ్యక్తం చేశారు.విధుల పట్ల నిర్లక్ష్యం వహిస్తున్న డాక్టర్లపై అధికారులు చర్యలు తీసుకోవాలని అక్కడ ఉన్న పేషంట్ల బంధువులు డిమాండ్ చేస్తున్నారు.

# అభివృద్ధి నిర్మాణ పనులను పరిశీలించిన కలెక్టర్

## నారాయణపేట జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్

**కొడంగల్, అక్షిత ప్రతినిధి:**



కోడంగల్ నియోజకవర్గంలోని కోస్గి పట్టణంలో కొనసాగుతున్న పలు అభివృద్ధి నిర్మాణ పనులను శనివారం జిల్లా కలెక్టర్ సిక్తా పట్నాయక్ పరిశీలించారు. కోస్గి మున్సిపాలిటీ పరిధిలోని వార్డులలో టీయుఎఫ్ఐడిసి నిధులతో పలు నిర్మాణ పనులను చేపడుతున్నారు. రూ. 50 లక్షలతో బ్యాడ్మింటన్ కోర్టును నిర్మిస్తున్నారు. శనివారం కలెక్టర్ బ్యాడ్మింటన్ కోర్టు నిర్మాణ స్థలాన్ని పరిశీలించారు. అలాగే రూ. 180 లక్షలతో కోస్గి మున్సిపాలిటిలోని పలు వార్డుల్లో సీసీ రోడ్లు, డ్రైనేజీల నిర్మాణాలను చేపట్టే స్థలాలను కూడా కలెక్టర్ పరిశీలించారు. ఇక గుండ్లపల్లి చౌరస్తా నుంచి జిన్నారం గ్రామం వరకు రూ. 2 కోట్లతో నిర్మించాల్సిన బీటీ రోడ్ పనులను రద్దు చేసి, ఆ నిధులతో ఇతర అభివృద్ధి నిర్మాణ పనులకు ప్రతిపాదనలు తయారు చేయాలని కలెక్టర్ మున్సిపల్ కమిషనర్ కు సూచించారు. ఈ కార్యక్రమంలో కడ ప్రత్యేక అధికారి వెంకట్ రెడ్డి, స్థానిక సంస్థల జిల్లా అదనపు కలెక్టర్ మయాంక్ మిత్తల్, కోస్గి మున్సిపల్ కమిషనర్ శశిధర్, మున్సిపల్ ఇంజనీర్ తదితరులు పాల్గొన్నారు.

# నాణ్యమైన విద్యాబోధన అందించాలి.

## పరిసరాలను పరిశుభ్రంగా ఉంచండి.

## మూసి ప్రాజెక్టు నీటి నిల్వాలు పరిశీలన.

## జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్.

**సూర్యాపేట,అక్షిత ప్రతినిధి:**



విద్యార్థులకు మంచి ఆహారంతో పాటు నాణ్యమైన విద్యను అందించాలని జిల్లా కలెక్టర్ తేజస్ నంద్ లాల్ పవార్ సంబంధిత అధికారులను ఆదేశించారు. శనివారం సూర్యాపేట మండలం లోని మూసి ప్రాజెక్టు ను కలెక్టర్ సందర్శించి నీటి నిల్వాలు, సామర్థతలను పరిశీలించారు. అదేవిదంగా గేట్ల పనితీరు తదితర అంశాలపై వివరాలు తెలుసుకున్నారు. పై ప్రాంతాలలో వరదలు పడుచున్నందున ఇరిగేషన్, రెవెన్యూ, పి.ఆర్. అలాగే పోలీస్ శాఖల అధికారులు, సిబ్బంది అప్రమత్తంగా ఉండాలని అలాగే లోతట్టు ప్రాంతాల ప్రజలను అవగాహన కల్పించి అప్రమత్తం చేయాలని సూచించారు.

తదుపరి టేకుమట్ల గ్రామంలో జిల్లా ప్రజా పరిషత్ ఉన్నత పాఠశాల , ప్రైమరీ పాఠశాల అలాగే అంగన్వాడీ కేంద్రాన్ని ఆకస్మికంగా తనిఖీ చేసి భోజనం, ఆహార పదార్థాలను పరిశీలించారు. విద్యార్థులకు మెనూ ప్రకారం మంచి ఆహారంతో పాటు నాణ్యమైన విద్యాబోధన అందించాలని అలాగే అధ్యాపకులు విదులపట్ల నిబద్ధతతో ఉండాలని సూచించారు. వర్షాలు పడుచున్నందున ఎప్పడికప్పుడు పారిశుధ్య పనులు చేపట్టాలని అలాగే పాఠశాలలు, అంగన్వాడీ కేంద్రాలు పరిశుభ్రంగా ఉంచాలని సూచించారు. విద్యార్థులకు ప్రత్యేక తరగతులు నిర్వహించాలని సూచించారు.ఈ కార్యక్రమంలో తహసీల్దార్ శ్యామ్ సుందర్ రెడ్డి, ఇరిగేషన్ డి.ఈ వేణు గోపాల్, ఏ.ఈ ఉదయ్ కుమార్ తదితరులు పాల్గొన్నారు.

